PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 308 | విజయవాడ, శుక్రవారం 9 జూన్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Friday 9 June 2023 | Rs

సమ్మె హక్కును
కాపాడుకోవాలి

- ప్రమాదకరమైన ఆ బిల్లును తిప్పికొట్టాలి
- బ్రిటన్ కార్మిక లోకానికి కార్మిక సంఘాల పిలుపు

లోపలి పేజీలో..

ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో ముఛోవా
సెమీస్‌లో 2వ సీడ్ సబలెంకాపై సంచలన విజయం

కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు

- రాష్ట్రంలోకి

11, 12 తేదీల్లో ప్రవేశం !

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు కేరళ తీరాన్ని తాకాయి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు వారం ఆలస్యంగా కేరళలోకి ప్రవేశించాయని భారత వాతావరణశాఖ గురువారం వెల్లడించింది. అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం, బిపోర్జాయ్ తుపాను రుతుపవనాలను ప్రభావితం చేశాయని, అందుకే వాటి రాక ఈసారి ఆలస్యమైనట్లు తెలిపింది. సాధారణంగా జూన్ 1న నైరుతి రుతుపవనాలు కేరళకు చేరాలి. ఈ ఏడాది మూడు రోజులు ఆలస్యంగా జూన్ 4న కేరళకు చేరుతాయని ముందుగా వాతావరణ శాఖ అంచనా వేసినప్పటికీ.. మొత్తంగా వారం రోజుల తర్వాత కేరళను నైరుతి తాకింది. రుతుపవనాల ప్రవేశంతో కేరళ తీరంలో విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. అలప్పుజా, ఎర్నాకుళం ప్రాంతాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం లక్షద్వీప్, కేరళ ప్రాంతాలకు విస్తరించిన రుతుపవనాలు 48 గంటల్లో కేరళలోని అన్ని ప్రాంతాలకూ, తమిళనాడు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలకు విస్తరిస్తాయని ఐఎండి పేర్కొంది.

నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ఈ నెల 11, 12 తేదీల్లో ప్రవేశించే అవకాశం వుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నైరుతి రుతుపవనాల ప్రవేశం నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో ఈ నెల 10నే వర్షాలు కురిసే అవకాశం వుందని పేర్కొంది. ఈ నెల 10న ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, శ్రీసత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు, మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం వుందని తెలిపింది. రాష్ట్రంలో గురువారం కాకినాడ జిల్లా చామవరంలో అత్యధికంగా 44.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 43.8, తిరుపతి జిల్లా సత్యవేడులో 43.7, ఎన్‌టిఆర్ జిల్లా చిలకల్లులో 43.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 8 మండలాల్లో తీవ్ర వడగాడ్పులు మరో 77 మండలాల్లో సాధారణ వడగాడ్పులు వీచాయి.

మహిళలకు ఇ-ఆటోలు

- ప్రారంభోత్సవంలో సిఎం జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పర్యావరణ హితమైన ఎలక్ట్రిక్ ఆటోలను (ఇ-ఆటోలు) మహిళలకు కేటాయించనున్నట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ సాకారం దిశగా నగర పాలక సంస్థల్లో చెత్త సేకరణ కోసం వినియోగించనున్న 516 ఇ-ఆటోలను తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం వద్ద జగన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇ-ఆటోల వినియోగం వల్ల మున్సిపాలిటీలకు భారం తగ్గుతుందన్నారు. 500 కిలోల చెత్తను మోసుకెళ్లగల వీటి ధర ఒక్కొక్కటి రూ.4.10 లక్షలు ఉంటుందన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ఇ-ఆటోలను వారికే కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. వీటిని చిన్న మున్సిపాలిటీలకు ఇస్తామన్నారు. ఇప్పటికే చెత్తసేకరణకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.70 కోట్ల విలువైన వాహనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఇప్పటికే రూ.72 కోట్లతో 123 మున్సిపాలిటీల్లో 40 లక్షల కుటుంబాలకు తడిపొడి చెత్త సేకరణకు గాను వేర్వేరు రంగుల డబ్బాలను అందజేశామన్నారు.

గిరిజన చట్టాలకు తూట్లు

- ఆదివాసీల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు
- ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్ మిడియం బాబూరావు
- అరకులోయలో ఘనంగా ప్రారంభమైన గిరిజన సంఘం 8వ రాష్ట్ర మహాసభ

గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలో ప్రారంభోపన్యాసం చేస్తున్న మిడియం బాబూరావు

ప్రజాశక్తి- అరకులోయ/ రూరల్ విలేకరులు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

గిరిజనులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు, చట్టాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్ మిడియం బాబూరావు అన్నారు. గిరిజన సబ్‌ప్లాన్ నిధులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎత్తివేసి తీవ్ర అన్యాయం చేసిందని తెలిపారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణకు భవిష్యత్తులో ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎపి గిరిజన సంఘం ఎనిమిదో రాష్ట్ర మహాసభ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో గురువారం ఘనంగా ప్రారంభమైంది. తొలుత గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం గిరిజన సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య, గిరిజనోద్యమ నేతలు కుంజా బొజ్జి, రెడ్డి శ్రీరామ్మూర్తి చిత్రపటాలకు బాబూరావు తదితరులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తర్వాత సున్నం రాజయ్య నగర్ వేదికపై మహాసభ ప్రారంభమైంది. లోతా రామారావు, తెల్లం రామకృష్ణ, కౌసల్య అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. మహాసభలో బాబూరావు ప్రారంభోపన్యాసం చేశారు. గిరిజన సబ్ ప్లాన్ నిధుల్లేకపోవడంతో ఏజెన్సీలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. మిగతా 2లో

ఎ8గా అవినాష్‌రెడ్డి

- భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై కౌంటర్‌లో పేర్కొన్న సిబిఐ

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కడప ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డిని ఎనిమిదో నిందితునిగా సిబిఐ పేర్కొంది. ఈ కేసులో ఇప్పటివరకు సిబిఐ కోర్టుకు సమర్పించిన కౌంటర్లలో అవినాష్‌రెడ్డిని సహ నిందితుడుగానే ప్రస్తావించింది. వైఎస్ భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై దాఖలు చేసిన కౌంటర్లో మాత్రం ఆయనను ఎ8గా సిబిఐ అధికారులు చేర్చారు. వివేకానందరెడ్డి హత్యకు కుట్ర, సాక్ష్యాలు తారుమారు చేయడంలో వైఎస్ భాస్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి ప్రమేయం ఉందని, అందుకు తగిన సాక్ష్యాలు ఉన్నాయని, భాస్కర్‌రెడ్డికి గతంలో నేర చరిత్ర ఉందని, సాక్షులను ప్రభావితం చేసేందుకు వారిద్దరూ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని సిబిఐ పేర్కొంది. భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దని కోరింది. సిబిఐ కోర్టుకు సమర్పించిన కౌంటర్లో పలు కీలక అంశాలను ప్రస్తావించింది. 'వివేకా హత్య అనంతరం ఎన్.శివశంకర్‌రెడ్డి ఫోన్ చేసిన నిమిషంలోనే అవినాష్‌రెడ్డి హత్యాస్థలికి వచ్చారు.

ఉదయం 5.20 గంటలకు ముందే అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డితో గంగిరెడ్డి మాట్లాడినట్టు దస్తగిరి వాంగ్మూలం ఇచ్చారు. కేసు పెట్టొద్దని, పోస్టుమార్టం వద్దని అప్పటి సిఐ శంకరయ్యకు అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి చెప్పారు. సిబిఐకి, కోర్టుకు ఏమీ చెప్పొద్దని దస్తగిరిని ప్రలోభ పెట్టేందుకు అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి అనేక విధాలుగా ప్రయత్నించారు. వివేకా హత్య విషయం బయట ప్రపంచానికి తెలియకముందే అంటే, ఉదయం 6.15 గంటలకు ముందే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి తెలుసు. ఇదే విషయం దర్యాప్తులో కూడా తేలింది. కడప, పులివెందుల ప్రాంతాల్లో భాస్కర్‌రెడ్డి చాలా ప్రభావితం చేయగల వ్యక్తి. ఆయన బయట ఉంటే ఏదో విధంగా సాక్షులను ప్రభావితం చేస్తారు. ఆయనకు షరతులతో బెయిల్ మిగతా 2లో

అమూల్‌కు భూములు కట్టబెట్టొద్దు

- సిపిఎం రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చిత్తూరు సహకార డెయిరీ భూములను అమూల్‌కు కట్టబెట్టవద్దని ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. చిత్తూరు డెయిరీకి చెందిన 28.35 ఎకరాలను అమూల్‌కు 99 ఏళ్ల లీజు ద్వారా కట్టబెట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం తగదని పేర్కొంది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో సహకార డెయిరీలను బలోపేతం చేసి అటు పాడి రైతులకు, ఇటు వినియోగదార్లకు మేలు చేయవలసిన ప్రభుత్వం ఏకంగా వాటి స్థిరాస్తులను అమూల్‌కు అప్పగించడం దారుణమని పేర్కొన్నారు. పొరుగున ఉన్న కర్ణాటకలో నందిని డెయిరీకి నష్టం కలిగించేలా వ్యవహరించిన అమూల్‌ను ఆ రాష్ట్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు. తమిళనాడులో అమూల్ పాల సేకరణ ప్రక్రియను నిలిపేయాల్సిందిగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ కేంద్ర సహకార మంత్రి అమిత్‌షాకు ఇటీవల లేఖ రాశారని పేర్కొన్నారు. ఇరుగు పొరుగు రాష్ట్రాల్లో ప్రజలు, ప్రభుత్వాలు అమూల్‌ను వ్యతిరేకిస్తుంటే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇలా వ్యవహరించడం రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తోందని విమర్శించారు. అమూల్‌కు భూములు లీజుకివ్వాలన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, రాష్ట్రంలో సహకార డెయిరీ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ముంబయిలో
మరో శ్రద్ధావాకర్ కేసు



12 నుంచి పాఠశాలలు
పున:ప్రారంభం

లోపలి పేజీలో..

ఫెయిలైనవారికి రెగ్యులర్ ఛాన్స్

- 12న విద్యాకానుక
- 28న అమ్మఒడి
- విద్యాశాఖ మంత్రి బొత్స

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి, ఇంటర్మీడియట్లలో ఫెయిలైన విద్యార్థులు మరలా అదే తరగతిలో రెగ్యులర్‌గా చదువుకునే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సమగ్ర శిక్షా కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో కలిసి గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫెయిలైన విద్యార్థులు మరలా అవే తరగతులు పాఠశాల, కళాశాలకు వచ్చి రెగ్యులర్ విద్యార్థులుగా చదువుకోవచ్చునని చెప్పారు. వీరికి ప్రభుత్వ పథకాలు కూడా అందుతాయని తెలిపారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలను త్వరలోనే విడుదల చేస్తామన్నారు. ఈ నెల 12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానున్నాయని తెలిపారు. అదేరోజు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పల్నాడు జిల్లా క్రోసూరులోని ఆదర్శ పాఠశాలలో జగనన్న విద్యాకానుక (జెవికె) కిట్లను ప్రారంభిస్తారని చెప్పారు. ఇప్పటికే 90 శాతం కిట్లు పాఠశాలలకు చేరుకున్నాయని వివరించారు. అమ్మఒడి పథకాన్ని ఈ నెల 28న అందిస్తామన్నారు.

పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం అమలు చేస్తామన్నారు. మూడో తరగతి నుంచే ఇంగ్లీష్‌కు ప్రత్యేక టీచర్‌ను నియమిస్తామని తెలిపారు. ఎడ్యుకేషన్ టెస్టింగ్ సర్వీసెస్ సంస్థ ద్వారా టోఫెల్, సాట్, జిఆర్‌ఇ పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులకు పుస్తకాలను మాతృభాషతోపాటు ఇంగ్లీష్‌లో కూడా కలిసి ఉండే (బై లింగువల్)లా అందిస్తున్నామని చెప్పారు.

12న అమ్మఒడి జాబితా

అమ్మఒడి అర్హుల జాబితా ఈ నెల 12న గ్రామ, వార్డు, సచివాలయాల వద్ద ఉంటుందని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ వెల్లడించారు. ఈ జాబితాపై అభ్యంతరాలుంటే ఈ నెల 22 వరకు తెలపవచ్చని పేర్కొన్నారు. హాజరు 75 శాతం ఉన్న విద్యార్థులే అర్హులని చెప్పారు. అభ్యంతరాలు పరిశీలించిన తరువాతే తుది జాబితా ప్రకటిస్తామన్నారు. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం కింద పదో తరగతిలో పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది పెరిగిందని వివరించారు. ఆణిముత్యాలు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 15న, జిల్లా స్థాయిలో 17న, రాష్ట్ర స్థాయిలో 20న నిర్వహించి, విద్యార్థులకు అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 30,213 తరగతి గదుల్లో ఇంటరేక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్‌పి), 10,038 స్మార్ట్ టివిలను ఏర్పాటు చేస్తున్నామని పాఠశాల విద్య మౌలిక సదుపాయాల కమిషనర్ కాటమనేని భాస్కర్ చెప్పారు. మన బడి నాడు-నేడు పూర్తయిన పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని కూడా సిఎం క్రోసూరులో ప్రారంభిస్తారని చెప్పారు. సెప్టెంబరు నాటికి అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్‌నెట్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ ఏడాది కూడా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందిస్తామన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవి శేషగిరి బాబు మిగతా 2లో

వడ్డీ రేట్లు యథాతథం

ముంబయి : వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తూ రిజర్వ్ బ్యాంకు నిర్ణయం తీసుకుంది. ఆర్‌బిఐ గవర్నరు శక్తికాంత దాస్ అధ్యక్షతన మూడు రోజులపాటు జరిగిన ద్రవ్య పరపతి విధాన సమీక్షలో రెపో రేటును 6.50 శాతం వద్దే కొనసాగించాలని నిర్ణయించారు. దీంతో మరోసారి రుణ గ్రహీతలకు స్వల్ప ఉపశమనం లభించింది. స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ (ఎస్‌డిఎఫ్) రేటును 6.25 శాతం, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటును 6.75 శాతం వద్దే కొనసాగించాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. గత ఏప్రిల్ సమీక్షలోనూ వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. అంతక్రితం మాత్రం 2022 మే నుంచి వరుసగా ఆరు దఫాల్లో కీలక వడ్డీ రేట్లను 250 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో ప్రస్తుతం వడ్డీ రేట్లు అధిక స్థాయిలోనే ఉన్నాయనే విమర్శలు ఉన్నాయి. ఇటీవల రిటైల్ ద్రవ్యోల్బణం కొంత తగ్గినట్లు గణంకాలు రావడంతో ఆర్‌బిఐ వడ్డీ రేట్ల పెంపును నిలిపేసింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత వృద్ధి రేటు 6.5 శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసింది. ఇంతక్రితం ఏడాది 7.2 శాతంగా నమోదైన విషయం తెలిసిందే.

వేర్వేరు ప్రమాదాల్లో
ఆరుగురు మృతి

ప్రజాశక్తి - తొండంగి, టంగుటూరు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో గురువారం ఆరుగురు మరణించారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం శ్రీరాంపురం గ్రామానికి చెందిన పోలవరపు కిరణ్ (23), పసుపులేటి దుర్గాప్రసాద్ (23), కాకర వీరబాబు (21) అన్నవరంలో జరుగుతున్న స్నేహితుని పెళ్లికి బుధవారం రాత్రి బైక్‌పై వెళ్తుండగా కాకినాడ జిల్లా తొండంగి మండలం జి ముసలిపేట వద్ద ట్రాక్టర్‌ను ఢీకొట్టారు. కిరణ్, వీరబాబు అక్కడికక్కడే మరణించగా, దుర్గా ప్రసాద్ ఆసుపత్రిలో చనిపోయారు.

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలోని ఎం నిడమలూరు శివారులో జరిగిన మరో ప్రమాదంతో మోటార్ సైకిల్‌ను టిప్పర్ ఢీకొనడంతో ముగ్గురు చనిపోయారు. వీరంతా ఎంపిటిసి సభ్యులు మేళం చిన్నమ్మాయి సమీప బంధువు మేళం ఫణీంద్ర వివాహానికి హాజరై వెళుండగా ఈ ఘోరం జరిగింది. మృతుల్లో చిన్నమ్మాయి కుమార్తె బందెల మేరీ అలియాస్ మేళం కోటిరత్నం (29), మనవడు బందెల ప్రవీణ్ (9), వారి సమీప బంధువు మేళం దిలీప్(19) ఉన్నారు. ఈ రెండు కేసులు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల
బదిలీల ప్రక్రియ 15లోపు పూర్తి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ఈ నెల 15లోపు పూర్తి చేయాలని ఆ శాఖ సంచాలకులు లక్ష్మీశ తెలిపారు. ఈ మేరకు జిల్లా, అంతర జిల్లా స్థాయిల్లో బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలను, బదిలీల ప్రక్రియ షెడ్యూల్ ఉత్తర్వులను గురువారం విడుదల చేశారు. వికలాంగులకు, మానసిక, బుద్ధిమాంద్య సమస్యలతో వున్న పిల్లలను కలిగి వున్న ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యతను ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ సమస్యలకు సంబందించిన సర్టిఫికెట్‌లను ఎంపిడిఓ గానీ, మునిసిపల్ కమిషనర్ గాని స్వయంగా పరిశీలించి కౌంటర్ సిగ్నేచర్‌తో కలెక్టర్‌కు నివేదించాలని పేర్కొన్నారు. సర్టిఫికేషన్ ప్రక్రియను ఈ నెల 10లోపు పూర్తి చేయాలని తెలిపారు. మే నెల 28 నాటికి ఉన్న ఖాళీల ఆధారంగా బదిలీల ప్రక్రియ చేపట్టాలని నిర్దేశించారు. ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఇదే నెల 15న కలెకర్టకు ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు.

జిల్లా స్థాయి బదిలీల ప్రక్రియ

జిల్లా స్థాయిలో జరిగే బదిలీలకు ఈ నెల 10లోపు దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలి. ఏదైనా



కారణాలతో దరఖాస్తులు తిరస్కరణకు గురయితే ఈ నెల 12న మండల కార్యాలయాల వద్ద జాబితాను ప్రదర్శించాలి. 14, 15 తేదీల్లో కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి.

అంతర్ జిల్లాల బదిలీల ప్రక్రియ

అంతరజిల్లాల బదిలీల ప్రక్రియకు దరఖాస్తులను ఈ నెల 9లోపు పంపుకోవాలి. ఈ మేరకు వచ్చిన ప్రతిపాదనలను ఇదే నెల 10న రాష్ట్ర ప్రధానకార్యాలయానికి పంపాలి. 13న పరిశీలన జరిపి ఆయా జిల్లాలకు సర్క్యులర్‌లను పంపుతుంది. ఈ నెల 14, 15 తేదీలలో బదిలీలకు సంబంధించి ప్రొసీడింగ్స్‌ను జారీ చేస్తారు.

ఆహార భద్రతలో కేరళ అగ్రగామి

రెండు, మూడు స్థానాల్లో పంజాబ్, తమిళనాడు

న్యూఢిల్లీ : ఆహార భద్రత సూచీ 2022-23లో కేరళ చక్కని ప్రదర్శనను కనబర్చింది. దేశంలోని మిగతా రాష్ట్రాల కంటే అగ్రస్థానంలో నిలిచింది. పంజాబ్ రెండో స్థానంలో ఉన్నది. కేంద్ర ఆరోగ్య మంత్రి మన్సుఖ్ మాండవియా బుధవారం విడుదల చేసిన ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఐదో ఆహార భద్రత సూచిక (ఎస్ఎఫ్ఎస్ఐ)లో ఆయా రాష్ట్రాల ర్యాంకులు వెలువడ్డాయి. ఆహార భద్రత సూచిక సమాచారం ప్రకారం.. దేశంలోని 20 పెద్ద రాష్ట్రాల్లో తమిళనాడు అగ్రస్థానంలో ఉన్నది. గుజరాత్, మహారాష్ట్రలు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ఈ విషయంలో 2020-21లో గుజరాత్ అగ్రస్థానంలో ఉండగా ఈ సారి దాని ర్యాంకు పడిపోవటం గమనార్హం. ఇక చిన్న రాష్ట్రాల విషయానికి వస్తే గోవా వరుసగా నాలుగో స్థానంలో నిలిచింది. ఆ తర్వాతి స్థానాల్లో మణిపూర్, సిక్కిం రాష్ట్రాలు ఉన్నాయి. గతేడాది కూడా ఈ మూడు రాష్ట్రాలు అవే స్థానాల్లో ఉన్నాయి. కేంద్రపాలిత ప్రాంతాల్లో జమ్మూకాశ్మీర్, ఢిల్లీ, చండీగఢ్‌లు వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. గతేడాది కూడా ఈ మూడు కేంద్రపాలిత ప్రాంతాలు ఇవే స్థానాలలో ఉండటం గమనార్హం. జిల్లాల కోసం ఉద్దేశించిన ఈట్ రైట్ ఛాలెంజ్-ఫేజ్ 2 విజేతలను కూడా కేంద్ర మంత్రి సత్కరించారు.

కేరళలో వీధిబండ్లపై విక్రయిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేస్తున్న అధికారులు

ఇందులో అనేక జిల్లాలు తమిళనాడు, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, యూపీ, మహారాష్ట్రల నుంచి ఉన్నాయి. ఇవి అసాధారణ ఫలితాలను సాధించాయి. పాల్గొన్న 260 జిల్లాలలో 31 విజయవంతంగా 75 శాతం లేదా అంతకంటే ఎక్కువ స్కోర్‌ను సాధించాయి. ఆహార భద్రత సూచిక ఆహార భద్రతకు సంబంధించిన వివిధ అంశాలలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పనితీరును అంచనా వేస్తుంది. ఇందులో మానవ వనరులు, సంస్థాగత సమాచారం, సమ్మతి, ఆహార పరీక్ష సౌకర్యం, శిక్షణ, సామర్థ్యం పెంపుదల, వినియోగదారుల సాధికారత వంటివి ఉన్నాయి.

ఉమ్మడి పశ్చిమగోదావరి జడ్‌పి చైర్‌పర్సన్‌గా పద్మశ్రీ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ నూతన చైర్‌పర్సన్‌గా గంటా పద్మశ్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 23 ఏళ్ల తర్వాత రెండో మహిళా చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఏలూరులోని జడ్‌పి సమావేశ మందిరంలో గురువారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ జడ్‌పి చైర్మన్ ఎన్నిక నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మొత్తం 47 మంది సభ్యులుండగా ప్రత్యేక సమావేశానికి 35 మంది సభ్యులే హాజరయ్యారు. కోరం ఉండడంతో ఎన్నిక నిర్వహణ సాగింది. జెడ్‌పి చైర్‌పర్సన్‌గా పద్మశ్రీ పేరును ద్వారకాతిరుమల జడ్‌పిటిసి సభ్యులు చిగురుపల్లి శామ్యూల్ ప్రతిపాదించగా దెందులూరు జెడ్‌పిటిసి సభ్యులు నిట్టా లీలా నవకాంతం బలపరిచారు. ముందుగానే వైసిపి అధిష్టానం పద్మశ్రీని జడ్‌పి చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఎంపిక చేస్తూ బి.ఫారం ఇవ్వడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. ఆమెతో కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

వ్యవసాయ భూములకు నకిలీ పత్రాలు

- తహశీల్దార్ సహా పదిమంది అరెస్టు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

గ్రామ మ్యాప్‌లో లేని వ్యవసాయ భూములకు నకిలీ పత్రాలు, పాస్ పుస్తకాలు, ఎలక్ట్రానిక్ పత్రాలు సృష్టించిన వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పి కె.రఘువీర్‌రెడ్డి విలేకరుల సమావే శంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.... చాగలమర్రి తహశీల్దార్ కార్యాలయ అధికారులతో అరుణ్ కుమార్ అనే వ్యక్తి కుమ్మక్కై శెట్టివీడు గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 3-1ఏ పేరుతో కొత్త భూమి పత్రాలు సృష్టించారు. వాటితో బ్యాంకులోన్లు, ప్రభుత్వ పథకాలు పొందిన అనంతరం అమాయకులైన ఏడుగురికి రిజిస్ట్రేషన్ చేయించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శెట్టివీడు గ్రామ వీఆర్ఓ కలమల్ల హుస్సేన్ సాబ్, కంప్యూటర్ ఆపరేటరులు మధు, రాము, వీఆర్ఎ హరి హరనాథ్‌రావుతో పాటు మొత్తం పదిమందిని అరెస్టు చేశారు. అప్పటి తహశీల్దార్ మాలకొండయ్యను గురువారం ఆళ్లగడ్డలో అరెస్టు చేశారు.

ఎ8గా అవినాష్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చినా ప్రమాదమే. భాస్కర్‌రెడ్డిపై గతంలో మూడు కేసులు ఉన్నట్లు కడప పోలీసులు సమాచారం ఇచ్చారు. ఈ కేసుల ప్రకారం భాస్కర్‌రెడ్డి నేపథ్యం ప్రశ్నార్థకంగా కనిపిస్తోంది. రక్తం మరకలు తుడవక ముందే ఫొటోలు, వీడియో తీశారు కాబట్టి సాక్ష్యాలకు ఆటంకం లేదన్న వాదన సరికాదు. బెయిల్ సమయంలోనే సాక్ష్యాలను లోతుగా పరిశీలించడం ప్రాసిక్యూషన్‌కు నష్టం అని సిబిఐ పేర్కొంది. కాగా, వైఎస్ భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దని వివేకా కుమార్తె సునీత సిబిఐ కోర్టును కోరారు. ఈ మేరకు కోర్టులో ఆమె లిఖితపూర్వక వాదనలు సమర్పించారు. భాస్కర్‌రెడ్డి బెయిల్ పిటిషన్‌పై అన్ని పక్షాల వాదోపవాదనలూ పరిశీలించిన సిబిఐ కోర్టు శుక్రవారం తీర్పు ప్రకటించనుంది.

ఫెయిలైనవారికి రెగ్యులర్ ఛాన్స్

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గతేడాది కంటే ఈ ఏడాది ఫలితాలు మెరుగుపడ్డాయని తెలిపారు. సమగ్ర శిక్షా ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతేడాది కంటే ఈ సారి జెవికె కిట్ల నాణ్యత మరింత పెరిగిందన్నారు. యూనిఫాం క్లాత్ గతంలో కంటే ఈ సారి 23 శాతం అదనంగా ఇస్తున్నామని, మొత్తం మూడు జతలకు సరిపడా అందిస్తామన్నారు. కుట్టుకూలి ఛార్జీలను జతకు రూ.35 నుంచి రూ.45కు పెంచామన్నారు. మధ్యాహ్న భోజన పథకం డైరెక్టరు నిధి మీనా మాట్లాడుతూ.. గోరుముద్ద కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టరు డి దేవానందరెడ్డి, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టరు ప్రతాప్ రెడ్డి, ఎపి గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఆర్ నరసింహారావు పాల్గొన్నారు.

డ్రాపవుట్లు నివారించాలి

- ఇంటర్‌లోనూ బైజూస్ కంటెంట్
- విద్యాశాఖ సమీక్షలో సిఎం జగన్
- పాఠశాల విద్య అకడమిక్ క్యాలెండరు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల విద్యలో డ్రాపవుట్లు లేకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. పాఠశాల విద్యపై తన క్యాంపు కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించిన పాఠశాల విద్య అకడమిక్ క్యాలెండరును సిఎం విడుదల చేశారు. గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ 100 శాతం సాధించే దిశగా ముందుకు సాగాలని సిఎం చెప్పారు. ప్రతి బాలుడు, బాలిక తప్పనిసరిగా పాఠశాలలో చేరాలని ఆదేశించారు. ప్రతి మండలంలో రెండు జూనియర్ కళాశాలలు ఉండేలా చూడాలని, ఒకటి బాలికలకు, మరోకటి కో ఎడ్యూకేషన్ ఉండాలని చెప్పారు. జనాభా అధికంగా ఉన్న మండంలోని రెండు గ్రామాలు లేదా పట్టణాల్లో రెండు హైస్కూళ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. వీటిని జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని చెప్పారు. వచ్చే జూన్ నాటికి ఈ కళాశాలలు ఏర్పాటయ్యేలా చూడాలని ఆదేశించారు. మనబడి నాడు-నేడు ద్వారా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టి, సరిపడా సిబ్బందిని అక్కడ నియమించాలన్నారు. ఐఎఫ్‌పి ప్యానెళ్ల వినియోగంపై టీచర్లకు వీడియో కంటెంట్ పంపించాలని చెప్పారు. గోరుముద్ద, ఎస్‌ఎంఎఫ్, టిఎంఎఫ్‌లపై నిరంతరం ఫీడ్‌బ్యాక్ తెప్పించుకోవాలని, దీని ఆధారంగా చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. థర్డ్ పార్టీ వెరిఫికేషన్ ఉండాలన్నారు. ఇంటర్మీడియట్‌లో కూడా బైజూస్ కంటెంట్ పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్యాబులు పంపిణీకి సన్నద్ధంగా ఉండాలని, దీనికోసం ఇప్పటి నుంచే సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని తెలిపారు. కెజిబివిల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని ఆదేశించారు. ఆణిముత్యాలు కింద ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అందజేయనున్న మెడల్స్‌ను సిఎం పరిశీలించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి, విద్యాశాఖ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, కమిషనర్లు ఎస్ సురేష్ కుమార్, కాటమనేని భాస్కర్ (స్కూల్ ఇన్‌ఫ్రాస్టక్చర్), ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఎంవి శేషగిరి బాబు, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ నిధి మీనా, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె హేమచంద్రారెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాలశాఖ డైరెక్టర్ లక్ష్మీశా, సమగ్ర శిక్షా డైరెక్టర్ బి శ్రీనివాసరావు, ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డి దేవానందరెడ్డి, ఎస్‌సిఇఆర్‌టి డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

కోర్టు ఆదేశాలు పట్టవా?

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

- చించినాడలో మట్టి తవ్వకాలకు నిరసనగా దీక్ష
- ఆపకుంటే చీఫ్ విప్ అరాచకాలపై ప్రచారం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - యలమంచిలి (పశ్చిమగోదావరి)

పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం చించినాడ గ్రామంలో దళితులకు చెందిన పెరుగులంక భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మట్టి తవ్వకాల ప్రధాన పాత్రధారుడు నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు.. దళితులకు చేస్తున్న ద్రోహాన్ని నరసాపురం, పాలకొల్లు నియోజకవర్గాల్లో కరపత్రం వేసి ప్రజలందరికీ తెలియజేస్తామని హెచ్చరించారు. లంకభూముల్లో మట్టితవ్వకాలకు నిరసనగా గురువారం చించినాడ గ్రామంలో మాజీ సర్పంచ్ రుద్రరాజు సూర్యనారాయణరాజు విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చించినాడ దళితుల భూముల్లో ఎటువంటి కార్యక్రమాలూ చేపట్టకూడదని హైకోర్టు స్టే ఇచ్చినప్పటికీ కోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా దళితుల భూముల్లోంచి రోడ్డు మార్గం ఏర్పాటు చేసి అక్రమ మట్టి తవ్వకాలను సాగిస్తున్నారని తెలిపారు. కోర్టు తీర్పు ప్రకారం అసైన్‌మెంట్ భూముల్లో మట్టిని తవ్వకూడదని ప్రభుత్వ విప్, జిల్లా అధికారులకు తెలియదా? అని ప్రశ్నించా రు. తమ అక్రమ దందాకు దళితులు అడ్డొస్తున్నారని పోలీసుల తో వారిపై లాఠీఛార్జి చేయించారన్నారు. ఇటువంటి దుర్మార్గుల పై పోరాటం చేయడం తమకు కొత్త కాదని, ప్రభుత్వానికి రెండు, మూడు రోజులు గడువిస్తున్నామని, అక్రమ మట్టి తర లింపు ఆపకపోతే ఈ నెల 14 లేదా 15న చించినాడ గ్రామంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి తమ తడాఖా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. సిపిఎం జిల్లా నాయకులు చింతకాయల బాబూరావు, జెఎన్‌వి.గోపాలన్, జక్కంశెట్టి సత్యనారాయణ, బాతిరెడ్డి జార్జి, ముచ్చర్ల త్రిమూర్తులు, సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లంకల పోరాట సంఘం నాయకులు గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, చెల్లుబోయిన వడ్డీకాసులు, కేతా రాము తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ పునరుద్ధరించాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీల డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాత పెన్షన్ స్కీం(ఓపిఎస్)ను పునరుద్ధరించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సిపిఎస్ స్థానంలో జిపిఎస్ ప్రవేశపెడ తామని రాష్ట్రమంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని తాము వ్యతిరేకమని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఎం వైఎస్ జగన్ తన పాదయాత్రలో హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, చత్తీస్‌గర్ వంటి అనేక రాష్ట్రాలు సిపిఎస్‌ను రద్దు చేస్తున్నాయని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం చేసిన నిర్ణయం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సమ్మతం కాదని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు సిపిఎస్ రద్దు సంఘాలు జెఎసిగా ఏర్పడి ఉద్యమించాలని కోరారు. ఓపిఎస్ పునర్దరణ ఉద్యమానికి తాము మద్దతుగా ఉంటామని పేర్కొన్నారు.

గురుకుల విద్యాసంస్థల ప్రవేశ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాసంస్థల్లోని ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం వీటిని విడుదల చేశారు. గురుకుల పాఠశాలల్లోని 5వ తరగతిలో 3195 సీట్లు ఉండగా ప్రవేశ పరీక్షకు 24,049 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 19,840 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. 6వ తరగతిలోని 151 సీట్ల కోసం 8073 మంది దరఖాస్తు చేసుకోగా 5940 మంది పరీక్ష రాశారు. 7వ తరగతి పరీక్షకు 3335 మందికి 2438 హాజరయ్యారు. 8వ తరగతి పరీక్షకు 3084 దరఖాస్తు చేసుకోగా 2334 మంది రాశారు. జూనియర్ కళాశాలల్లో 1149 సీట్లు అందుబాటులో ఉంటే 66064 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 55,063 మంది పరీక్షకు హాజరయ్యారు. డిగ్రీ కళాశాలల్లో 4,852 సీట్లు అందుబాటులో 1,06,682 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 87,252 మంది పరీక్ష రాశారు. విద్యార్థులకు వారు సాధించిన మార్కుల ఆధారంగా ర్యాంకులు ఇచ్చామని గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి ఆర్ నరసింహారావు తెలిపారు. ర్యాంకులను aprs.apcfss.in వెబ్‌సైట్‌లో ఉంచిన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థి ఐడి నెంబర్, హాల్ టికెట్ నెంబర్ ద్వారా ఫలితాలు తెలుసుకోవచ్చునని వివరించారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 12 నుంచి ప్రవేశాలు ఉంటాయని పేర్కొన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశం కోసం అర్హత సాధించిన వారికి ఈ నెల 12 నుంచి 15వ తేది వరకు ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కౌన్సిలింగ్ నిర్వహించి సీట్ల కేటాయింపు ఉంటుందని చెప్పారు.

'శ్రీశైలం'ను పరిశీలించిన ఇంజనీర్ల బృందం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం జలాశయాన్ని కృష్ణ, గోదావరి బేసిన్ ఆర్గనైజేషన్‌కు చెందిన ఇంజనీర్ల బృందం గురువారం సందర్శించింది. ముఖ్య ఇంజ నీరు వీరేంద్రశర్మ నేతృత్వంలో డిప్యూటీ డైరెక్టర్‌తో పాటు ముగ్గురు ఇంజనీర్ల బృందం జలాశయాన్ని పరిశీలించింది. రానున్న వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆనకట్ట నిర్వాహణ, ప్లంజ్‌పుల్ మరమ్మతులు వంటి పలు అంశాలను ఆనకట్ట అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్తి స్థాయిలో ఆనకట్ట నాణ్యతను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికలు అందజేయనున్నారు.

ముస్లిం మత పెద్దలతో నమాజు చేస్తున్న ముఖ్యమంత్రి

నంబూరులో హజ్ క్యాంప్‌ను సందర్శిస్తున్న చంద్రబాబు

రాష్ట్రం కోసం దువా

- హజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపిన జగన్

ప్రజాశక్తి - ఎఎన్‌యు (గుంటూరు)

హజ్ యాత్రకు వెళ్లే ముస్లిములు రాష్ట్రం కోసం దువా చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కోరారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం నంబూరులో ఏర్పాటు చేసిన హజ్ క్యాంప్ నుంచి హజ్‌యాత్ర బృందం బయల్దేరనుంది. ఈ నేపథ్యంలో నంబూరుకు వెళ్లిన సిఎం జగన్.. యాత్రికులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రాష్ట్రం తరుపున హజ్ యాత్రికులకు సిఎం శుభాకాంక్షలు తెలిపారు. నమాజ్ చేసే సమయంలో రాష్ట్ర గురించి గుర్తుపెట్టుకోవాలని, రాష్ట్రం కోసం దువా చేయాలని ముస్లిం పెద్దలను కోరారు. హజ్ యాత్రలో ఇబ్బంది తలెత్తకుండా కమిటీని పంపిస్తున్నామని, డిప్యూటీ ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్ బాషాతో పాటు ఇతర అధికారులు అందుబాటులో ఉంటారని హజ్ యాత్రికులకు సిఎం భరోసానిచ్చారు. అంజాద్ బాష మాట్లాడుతూ..యాత్ర కోసం ప్రత్యేకంగా 13 విమానాలను ఏర్పాటు చేశామని, వైద్య బృందాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

హజ్ హౌస్ నిర్మాణం : చంద్రబాబు

అధికారంలోకి రాగానే హజ్ హౌస్ నిర్మాణం చేపడతానని, ముస్లిముల రుణం తీర్చుకుంటామని టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నంబూరు మదరసాలో ఏర్పాటు చేసిన హజ్ క్యాంప్‌ను ఆయన సందర్శించారు. యాత్రికులకు హజ్ కిట్‌లు పంపిణీ చేసి,శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్‌టిసి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- ఫెడరేషన్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్ ఆర్‌టిసిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని ఎపిఎస్‌ఆర్‌టిసి అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం ఎపిఎస్‌ఆర్‌టిసి అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు నూర్‌మహ్మద్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2014 జూన్ 2 నాటికి ఐదేళ్ల సర్వీసు వున్న కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేస్తామని చేసిన ప్రకటనతో రాష్ట్రంలో కేవలం 10వేల మంది మాత్రమే రెగ్యులర్ అయ్యే అవకాశం వుందని తెలిపారు. ఎన్నికలకు ముందు జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తానని హామి ఇచ్చి ఇపుడు మాట తప్పి ఇపుడు పాక్షికంగా అమలు చేయడం తగదని అన్నారు. ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసినపుడు కూడా ఆర్‌టిసిలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర అన్యాయానికి గురయ్యారని తెలిపారు. కనీసం ఆప్కాస్‌లో కూడా కలపలేదని తెలిపారు. తక్షణం ఆర్‌టిసిలో వున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ సాయం అందక అప్పులపాలు

- భూయజమాని సంతకం లేకుండా గుర్తింపుకార్డులివ్వాలి
- ఎపి కౌలు రైతు సంఘం నేతల ఎదుట కౌలు రైతుల ఆవేదన
- కొనసాగిన కౌలు రైతు రక్షణ యాత్ర

గుంటూరు జిల్లా పెదనందిపాడులో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాధాకృష్ణ

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రభుత్వ పథకాలన్నీ భూ యజమానులకే దక్కుతున్నాయని, గుర్తింపు కార్డుల కోసం భూ యజమానులు సంతకం పెట్టడంలేదని కౌలు రైతులు వాపోయారు. ప్రభుత్వం నుంచి తమకు ఎలాంటి సాయమూ అందకపోవడంతో అప్పులపాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతుల చట్టాన్ని మార్పు చేయాలని, భూ యజమాని సంతకం నిబంధన తొలగించి.. కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కౌలు రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.25 వేలు ఇవ్వాలని, భూమిలేని కౌలు రైతులకు కౌలు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన కౌలు రైతు రక్షణ యాత్ర రెండో రోజూ కొనసాగింది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నుంచి ప్రారంభమైన కౌలు రైతుల జీపు జాతా ప్రకాశం జిల్లా మీదుగా గుంటూరులోకి, అనకాపల్లి జిల్లాలో ప్రారంభమైన మరో జాతా కాకినాడ జిల్లా మీదుగా బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోకి గురువారం ప్రవేశించాయి. పలుచోట్ల జాతాలోని నాయకులు కౌలు రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కౌలు రైతులు పై విధంగా స్పందించారు. ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాధాకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వ విధానాలతో కౌలు రైతులకు గుర్తింపు దక్కడంలేదని తెలిపారు. ప్రభుత్వం వారికి సాగు రుణాలు ఇవ్వకపోవడంతో అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి వ్యవసాయంలో నష్టాలు రావడంతో చేసిన అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతుల ఆత్మహత్యలలో రాష్ట్రం రెండవ స్థానంలో ఉందని తెలిపారు. కౌలు రైతుల కష్టాలు తీరాలంటే కౌలు చట్టాన్ని పూర్తిగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూ యజమాని సంతకం నిబంధన తొలగించి కౌలు రైతులందరికీ న్యాయం చేయాలని కోరారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కౌలు రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ బాలకృష్ణ మాట్లాడుతూ.. 2019 సిసిఆర్‌సి చట్టం వల్ల కౌలు రైతులు నష్టపోతున్నారన్నారు. వెంటనే ఈ చట్టానికి సవరణలు చేయాలని, భూ యజమానుల సంతకం లేకుండా సిసిఆర్‌సి కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల సమస్యలపై ఈ నెల 12న విజయవాడలో జరిగే మహా పాదయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జాతాలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం నాయకులు వల్లు రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి పాఠశాలలు పున:ప్రారంభం

- 229 రోజుల పనిదినాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు ఈ నెల 12 నుంచి పున:ప్రారంభం కానున్నాయి. 2023-24 విద్యా సంవత్సరానికి పాఠశాల విద్యా శాఖ రూపొందించిన ప్రాథమిక, ప్రాథమికోన్నత తరగతుల అకడమిక్ క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ క్యారెండర్ ప్రకారం మొత్తం 229 రోజులు పాఠశాలలు పనిచేయాల్సివుంటుంది. దసరా సెలవులు అక్టోబర్ 14 నుంచి 24వ తేది వరకు, సంక్రాంతి సెలవులు జనవరి 9 నుంచి 18వ తేది వరకు ఉంటాయి. క్రిస్టియన్ పాఠశాలలకు క్రిస్టమస్ సెలవులు డిసెంబర్ 17 నుంచి 26వ తేది వరకు ఉంటాయి. ప్రాథమిక తరగతుల విద్యార్థులకు ఉదయం 9 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు, 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పాఠశాలలు జరుగుతాయి. ఆగస్టు 1 నుంచి 4వ తేది వరకు ఫార్మెటీవ్ అసెస్‌మెంట్(ఎఫ్ఎ)-1 పరీక్షలు, అక్టోబర్ 3 నుంచి 6వ తేది వరకు ఎఫ్ఎ-2 పరీక్షలు, సమ్మెటీవ్ అసెస్‌మెంట్(ఎస్ఎ-1) నవంబర్ 4 నుంచి 10వ తేది వరకు, ఎఫ్ఎ-3 జనవరి 3 నుంచి 6వ తేది వరకు, ఎఫ్ఎ-4 ఫిబ్రవరి 23 నుంచి 27వ తేది వరకు జరుగనున్నాయి. పదో తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 23 నుంచి 29వ తేది వరకు ప్రీఫైనల్ ఉంటాయి. 1 నుంచి 8వ తరగతులకు ఎస్ఎ-2 పరీక్షలు ఏప్రిల్ 11 నుంచి 20వ తేది వరకు జరగనున్నాయి. 1 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఎఫ్ఎ-1, ఎఫ్ఎ-3, ఎస్ఎ-2 తరగతి ఆధారిత అంచనా(సిబిఎ) విధానంలో పరీక్షలు జరుగనున్నాయి.

సిఎంతో అంబటి రాయుడు భేటీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు కలిశారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాల యంలో గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అంబటి రాయుడు ఇటీవల తమ జట్టు చెన్నై సూపర్ కింగ్స్ గెలిచిన ఐపిఎల్-2023 ట్రోఫీని ముఖ్యమంత్రికి చూపించారు. అంబటి రాయుడును, ఆయన ప్రాతినిధ్యం వహించిన చెన్నై సూపర్‌కింగ్స్ జట్టును సిఎం జగన్ అభినందించారు. ఫైనల్ మ్యాచ్ ఆడి రాయుడు ఐపిఎల్ కెరీర్‌కు ముగింపు పలికాడు. ఇటీవల కాలంలో జగన్‌ను అంబటి రాయుడు కలవడం ఇది రెండోసారి. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి, క్రీడారంగంలో యువతకు అవకాశాలు, శిక్షణ తదితర అంశాలపై సిఎంతో అంబటి రాయుడు చర్చించినట్లు సమాచారం. అంతేకాకుండా అంబటి రాయుడు రాజకీయ ప్రవేశం చేసి, గుంటూరు జిల్లా నుంచి పార్లమెంటుకు పోటీ చేయాలనే ఆలోచనతో వున్నట్లు తెలిసింది. హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయించేలా ఆ పార్టీ నేతలు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో సిఎం జగన్‌ను అంబటి రాయుడు కలవడం చర్చనీయాంశమైంది.

రైలు ప్రమాదాలకు కారణమవుతున్న ప్రైవేటీకరణను విరమించాలి

- రైల్వే ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైలు ప్రమాదాలకు కారణమవుతున్న ప్రైవేటీకరణ విధానాలను విరమించుకోవాలని రైల్వే ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ కోరింది. ఈ మేరకు కమిటీ కన్వీనరు వి ఉమామహేశ్వరరావు, కో కన్వీనర్ వివిఎల్ నరసింహులు గురువారం ప్రకటన విడుదల చేశారు. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాద మృతులకు కమిటీ సంతాపం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. మృతుల కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం, క్షతగాత్రులకు నష్టపరిహారం ఇవ్వాలని కోరింది. రైల్వేలను అత్యంత వేగంగా ప్రైవేటీకరించాలని కేంద్ర నిర్ణయం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తెలిపింది. కేంద్రం నిర్ణయం వల్ల ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఉమామహేశ్వరరావు, నరసింహులు పేర్కొన్నారు. రైల్వే సేఫ్టీ విభాగంతో పాటు అన్ని విభాగాల్లోనూ సుమారు 3.15 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. వీటిల్లోనూ రక్షణ విభాగాలైన సిగ్నలింగ్, టెలికమ్యూనికేషన్, లోకో, ఆపరేటింగ్, ట్రాన్స్‌పోర్ట్, ఇంజినీరింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్ విభాగాల్లో మూడు లక్షల పోస్టులు ఖాళీ అయ్యాయని పేర్కొన్నారు. వీటిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టే ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిపారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత 109 రూట్లలో ప్రైవేటు రైళ్లు నడపడానికి, 151 రైళ్లను ప్రైవేటుకు ఇవ్వడానికి నిర్ణయించారన్నారు. ఖాళీలు నింపకపోవడంతో ఉన్న సిబ్బందిపై పనిభారం పెరుగుతోందని పేర్కొన్నారు. రైలు పట్టాలు తప్పడానికి గల కారణాలపై గతంలో కాగ్ పార్లమెంటులోని నివేదిక ఇచ్చిందని తెలిపారు. అలాగే ఫిబ్రవరి నెలలో సౌత్‌వెస్ట్రన్ రైల్వేజోన్ చీఫ్ ఆపరేటింగ్ మేనేజర్ సిగ్నలింగ్ అండ్ టెలికమ్యూనికేషన్ డిపార్టుమెంటు విభాగంలో లోపాలను సరిదిద్ది తగిన సిబ్బందిని నియమించాలని ప్రభుత్వానికి లేఖ రాసినా బిజెపి ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. వందేభారత్, బుల్లెట్ ట్రైన్ల నిర్వహణకు వేలకోట్లు ఖర్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్న కేంద్రం ప్రయాణికుల భద్రతను పట్టించుకోవడం లేదని వివరించారు. ఇప్పటికైనా ఖాళీగా ఉన్న మూడు లక్షల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కేంద్రాన్ని కమిటీ కోరింది.

గిరిజన చట్టాలకు తూట్లు

(మొదటి పేజీ తరువాయి)

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు తీరని అన్యాయం జరుగుతోందని తెలిపారు. రూ.33 వేల కోట్లను వారి పునరావాసానికి కేటాయించాల్సి ఉండగా, ఇప్పటికి రూ.10 వేల కోట్లకు మించి కేటాయింపు జరగలేదన్నారు. నిర్వాసితుల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే చూసుకోవాలని కేంద్రం చెప్పడం అన్యాయమని తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు తగ్గిపోవడంతో ఐటిడిఎల పరిధిలో ఎటువంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. గిరిజనులకు నేటికీ విద్య, వైద్యం అందని ద్రాక్షగానే ఉన్నాయని తెలిపారు. మన రాష్ట్ర ఏజెన్సీలో దాదాపు నాలుగున్నర లక్షల ఎకరాలకు పట్టాలు ఇవ్వాల్సి ఉండగా, లక్ష ఎకరాలకు మాత్రమే ఇచ్చారన్నారు. అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ణయించి జిసిసి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిఒ నెంబర్ 3ని రద్దు చేయడంతో గిరిజనులు పూర్తిగా ఉద్యోగావకాశాలు కోల్పోయారన్నారు. ఈ తరుణంలో ఐక్య పోరాటాలతో హక్కులను, చట్టాలను పరిరక్షించుకోవాల్సి ఉందని తెలిపారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ, ఏజెన్సీలోని వనరులను స్వాధీనం చేసుకోవడానికి గిరిజనుల ఉనికిపై దాడి ప్రారంభమైందన్నారు. చీమలపై మందు వేసి చెదరగొట్టినట్లు గిరిజనుల మధ్య చిచ్చుపెట్టి ఇక్కడున్న ఖనిజ సంపదను దోచుకోవడానికి కార్పొరేట్ శక్తులు ప్రయత్నిస్తున్నాయని తెలిపారు. జిఒ నెంబర్ 3 రద్దుతో గిరిజనులకు ఎంతటి అన్యాయం జరిగిందో వివరించారు. అరకు, అనంతగిరి ఆర్గానిక్ కాఫీకి డిమాండ్ ఉన్నప్పటికీ గిరిజన రైతుకు మాత్రం ఫలితం దక్కడం లేదన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ ఏజెన్సీలో లక్షా 50 వేల కుటుంబాలు కాఫీపై ఆధారపడి జీవిస్తున్నాయని, వారికి ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. గిరిజనులకు నష్టం చేకూర్చే హైడ్రో పవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా రానున్న కాలంలో బలమైన ఉద్యమాన్ని నిర్వహిస్తామన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు పోరాడాలని పిలుపునిచ్చారు. గత మహాసభ నుంచి ఇప్పటి వరకూ చేసిన పోరాటాలను కార్యదర్శి నివేదికలో పేర్కొన్నారు. మహాసభలో గిరిజన సంఘం నాయకులు పి.అప్పలనర్స, మంతెన సీతారాం, పొద్దు బాలదేవ్, ధర్మన్న పడాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

మహాసభ నేపథ్యంలో మర్రి కామయ్య వేదికగా మూడు రోజులుగా జరుగుతున్న ఆదివాసీ సాంస్కృతిక ప్రదర్శనలు గురువారమూ ఆకట్టుకున్నాయి. అరకులోయ మండలం చొంపి గ్రామానికి చెందిన కళాకారులు కుందా థింసా, మువ్వాల థింసా, పద్మాపురం మోడల్ థింసా నృత్యాలను ప్రదర్శించారు. డుంబ్రిగుడ మండలం గుమ్మగూడ గ్రామానికి చెందిన వారు సంకిడి ప్రదర్శనతో ఆకట్టుకున్నారు.

ఎఐసిఎం ఇసి సభ్యుడిగా బివై.రామయ్య

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ (ఎఐసిఎం) కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా కర్నూలు నగర మేయర్ బివై.రామయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ఎఐసిఎం కార్యదర్శి మనోజ్ గుప్తా గురువారం నియమక పత్రాన్ని రామయ్యకు పంపారు. సంస్థ పట్ల విధేయత, అంకితభావం, నిబద్ధతతోపాటు అద్భుతమైన పనితీరు, నాయకత్వ లక్షణాలను గుర్తించి ఎఐసిఎం చైర్మన్, (మధ్యప్రదేశ్ రాష్ట్రం బుర్హాన్‌పూర్ మేయర్) మాధురీ అతుల్ పటేల్ ఈ నియామకం చేపట్టినట్లు మనోజ్ గుప్తా పేర్కొన్నారు.

బివై.రామయ్య

రామయ్య రెండేళ్ళపాటు సభ్యుడిగా కొనసాగుతారని తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన చైర్మన్, కార్యదర్శి, ఇతర సభ్యులకు బివై.రామయ్య కృతజ్ఞతలు తెలిపారు. 62 ఏళ్ళ చరిత్ర గల ఎఐసిఎంలో తొలిసారి తెలుగు వారికి ప్రాతినిధ్యత కల్పించడం విశేషమని, ఈ అవకాశం తనకు దక్కడం కర్నూలు నగర ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు.

విద్యుత్‌పై మాట తప్పిన సిఎం జగన్

విద్యుత్ సౌధ, సిపిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

విద్యుత్ సర్దుబాటు ఛార్జీల భారాలను నిరసిస్తూ, గృహాలకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయవద్దని డిమాండ్ చేస్తూ విజయవాడలోని వైఎస్ఆర్ విద్యుత్ సౌధ, సిపిడిసిఎల్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ..విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెరిగిన విద్యుత్ బిల్లుల కాపీలను దగ్ధం చేశారు. అనంతరం సిపిడిసిఎల్, సిఎండి, పద్మ జనార్దన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తక్షణమే ట్రూ అప్ సర్దుబాటు ఛార్జీల వసూళ్ల నిలిపివేయాలని, స్మార్ట్ మీటర్ల టెండర్లు రద్దు చేయాలని, మీటర్ల ఏర్పాటు నిలిపి వేయాలని విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ మీటర్లపై అఖిలపక్ష పార్టీలు, వినియోగదారులతో సమావేశం ఏర్పాటు చేసి టెండర్లు, ఇతర వివరాలను అందరి ముందు ఉంచాలని సిఎండిని కోరారు. ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ..గత ప్రభుత్వాలు విద్యుత్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను సమీక్షిస్తామని సిఎం జగన్ చెప్పారని గుర్తుచేశారు. అందుకు విరుద్ధంగా ప్రయివేట్ కంపెనీలు, హిందుజా వంటి బడా కంపెనీలతో కుమ్మక్కయి రూ.1200 కోట్లు కట్టబెట్టారని విమర్శించారు. విద్యుత్ సర్దుబాటు ఛార్జీల పేరుతో రూ.ఆరు వేల కోట్ల భారం మోపారని, మరో 25 నెలలపాటు ఈ భారాలు కొనసాగుతాయని తెలిపారు. 2014 నుండి ఇప్పటి వరకు వినియోగించుకున్న విద్యుత్‌కు ఆనాడే బిల్లులు కట్టినా, మళ్లీ మళ్లీ వాటిపై ట్రూ అప్ ఛార్జీలు వసూలు చేయడం అన్యాయమన్నారు. 2023 ఏప్రిల్ నుండి ప్రతినెలా విద్యుత్ ఛార్జీలు సవరించే కొత్త నిబంధనలను కేంద్రం ప్రవేశపెట్టిందని, రాష్ట్ర ప్రభుత్వం నిసిగ్గుగా వాటిని అమలు చేస్తోందని విమర్శించారు. విద్యుత్ కోతల నివారణ పేరుతో మూడు రూపాయలకు కొనాల్సిన విద్యుత్‌ను రూ.10 నుంచి రూ.20 వరకు కొంటున్నారని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్‌కు ఎసరు పెట్టడానికి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ.. విద్యుత్ భారాలను తిప్పి కొట్టాలని, కార్పొరేట్ అనుకూల సంస్కరణలను ఎదుర్కోవాలని కోరారు. భారాలపైనే కాదు, భారాలకు కారణమైన సంస్కరణలపైనా అన్ని పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.సత్యబాబు, బి.రమణరావు, పి.కృష్ణ, చిన్నారావు, క్రాంతి, కోటి, శేఖర్, గురుమూర్తి, కష్ణమూర్తి, రవీంద్ర, షకీలా, ఆశా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సౌధ వద్ద విద్యుత్ బిల్లులను దగ్ధం చేస్తున్న నాయకులు

ఆగస్టు 9న హర్తాళ్

- జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆగస్టు తొమ్మిదిన జరిగే హర్తాళ్‌ను జయప్రదం చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు కోరాయి. విజయవాడలోని కేంద్ర కార్మిక సంఘాల సమావేశం దాసరిభవన్లో గురువారం జరిగింది. దీనిలో సిఐటియు, ఎఐటియుసి, ఎఐసిటియు, ఎఐఎఫ్‌టియు, ఎఐయుటియుసి, ఎఐఎఫ్‌టియు, ఎఐసిసిటియు సంఘాల నాయకులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టనున్న ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున కార్మికవర్గం పాల్గొనాలని కోరారు. దీనికోసం రాష్ట్రంలో వరుసగా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. జులై రెండో తేదీన విజయవాడలో రాష్ట్ర సదస్సు, జూన్, జులై నెలల్లో అన్ని జిల్లాల్లోనూ సదస్సులు, ప్రచార జాతాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనాలని నిర్ణయించారు. జిపిఎస్ స్కీమ్ దుర్మార్గమైందని వివరించారు. సిపిఎస్‌ను రద్దుచేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 38 వేలమంది కాంట్రాక్టు కార్మికులతోపాటు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ హర్తాళ్‌లో విశాఖ స్టీలు ప్లాంటు కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని కార్మిక సంఘాలు వారికి విజ్ఞప్తి చేశాయి. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు, ఎఐయుటియుసి నాయకులు సుధీర్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలారి, ఎఐఎఫ్‌టియు నాయకులు కిషోర్, లిబరేషన్ ట్రేడ్ యూనియన్ నాయకులు కళ్యాణి కృష్ణారావు, కార్మిక సంఘాల నాయకులు రవీంద్రనాథ్, ధనలక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు ఇద్దరు మృతి

ప్రజాశక్తి-గుడ్లూరు (నెల్లూరు)

నెల్లూరు జిల్లాలో వడదెబ్బకు ఇద్దరు మరణించారు. స్థానికుల సమాచారం మేరకు.. గుడ్లూరుకు చెందిన గోవిందయ్య (70), అదే గ్రామం ఎస్‌సి కాలనీకి చెందిన రాఘవులు (70) వయోభారంతో ఇంటి వద్దనే ఉంటున్నారు. మూడురోజులుగా భానుడి సెగలకు తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వేడిగాలులు, ఉక్కపోత భరించలేక గురువారం మరణించారు. ఎండ వేడిమికి చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు

ఖర్చులకు తగ్గట్టు మద్దతు ధర లేదు

- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు పంటలకు సి2ప్లస్50 శాతం ఫార్ములా ప్రకారం మద్దతు ధర ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన బిజెపి దాన్ని అమలులో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి గురువారం ప్రకటన విడుదల చేశారు. పెరుగుతున్న సాగు ఖర్చులను కేంద్రం వాస్తవికంగా గుర్తించలేదని తెలిపారు. ఉత్పాదక ఖర్చు 30 నుంచి 40 శాతం పెరిగిందని, కేంద్రం ఐదు శాతం నుండి 10 శాతం వరకే మద్దతు ధర ప్రకటించిందన్నారు. దీనివల్ల సాగు ఖర్చులు రైతులకు భారంగా మారాయని తెలిపారు. పెరిగిన కౌలు ధరలు, పెట్టుబడిపై వడ్డీ వంటి ఖర్చులను మద్దతు ధరలు నిర్ణయించడంలో పరిగణనలోకి తీసుకోకపోవడంతో సాగు ఖర్చులు పూర్తిస్థాయిలో లెక్కింపు జరగలేదని పేర్కొన్నారు. సాగు ఖర్చుల్లో భూమికౌలు, పెట్టుబడిపై వడ్డీలు కూడా ఇతర ఖర్చులతో కలిపి లెక్కించాలనే సి2ప్లస్50 ఫార్ములాను అనుసరించలేదని వివరించారు. వరికి క్వింటాకు రూ.2,702 ప్రకటించాలని, కానీ రూ.2,187 ప్రకటించారని తెలిపారు. వేరుశనగకు రూ.7,411 ఇవ్వాల్సి ఉన్నా.. రూ.6,377 ఇచ్చారన్నారు. మొక్కజొన్నకు రూ.2,569లకు గానూ రూ.2,090 మాత్రమే ప్రకటించారన్నారు. దీనివల్ల రైతులు వరికి క్వింటాకు రూ.524, వేరుశనగ క్వింటాకు రూ.1100, మొక్కజొన్నకు రూ.479, పత్తికి రూ.1,475 రైతులు నష్టపోతున్నారని వివరించారు. ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన ఫార్ములాను విస్మరించి రైతులకు ద్రోహం చేసిన కేంద్రం తీరును వారు తీవ్రంగా ఖండించారు.

పులివెందులకు జగన్ ఏం చేశారు?

- న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం
- యువగళం పాదయాత్రలో లోకేష్ హామీ

ప్రజాశక్తి-సిద్ధవటం (కడప)

90 వేల మెజార్టీతో గెలిపించిన పులివెందుల నియోజకవర్గానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఏం చేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ ప్రశ్నించారు. యువగళం పేరుతో ఆయన చేపట్టిన పాదయాత్ర 120వ రోజుకు చేరుకుంది. గురువారం కడప శివారులోని ఓ ప్రయివేటు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన యాత్ర అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం లోని టక్కోలిలోకి ప్రవేశించింది. అంతకు ముందు పులివెందుల టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జయంతి, వర్ధంతికి రావడం తప్ప పులివెందులకు జగన్ చేసింది ఏమీలేదన్నారు. పులివెందుల ప్రజలు కూడా జగన్ బాధితులేనని తెలిపారు. నాడు-నేడు పేరుతో హడావిడి తప్ప పులివెందుల స్కూళ్లలో కనీస మౌలిక వసతులు లేవన్నారు. రూ.వందల కోట్లతో రోడ్ల నిర్మాణాల కోసం శంకుస్థాపన చేసినా ఒక్క రోడ్డు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. పులివెందులలో టిడిపి గెలవకపోయినా ఎప్పుడూ చిన్న చూపు చూడలేదన్నారు. అన్ని నియోజక వర్గాల్లాగే పులివెందులను అభివృద్ధి చేశామని తెలిపారు. మిషన్ రాయలసీమలో భాగంగా పులివెందులకు కూడా పరిశ్రమలు తీసుకొస్తా మన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ ప్రాజెక్టులు, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తామని హామీనిచ్చారు. పాదయాత్రలో న్యాయవాదులు, రైతులు, స్థానికులతో ముఖాముఖి, మాటామంతి, సమావేశాలు నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామని, కర్నూలులో హై కోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని లోకేష్ హామీనిచ్చారు. కోర్టుల్లో ఎంత దుర్భరమైన పరిస్థితులు ఉన్నాయో నేను స్వయంగా చూశానని.. కనీసం కూర్చోవడానికి కుర్చీలు, బాత్ రూమ్‌లు కూడా లేవని విమర్శిం చారు. పాదయాత్రలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, టిడిపి కడప జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, ఎమ్మెల్సీ రామ్‌గోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.టెక్ రవి, నాయకులు అమీర్‌బాబు పాల్గొన్నారు.

న్యాయవాదుల సదస్సులో మాట్లాడుతున్న లోకేష్

ఎపిలో ప్రచారం చేసేందుకు బిజెపికి సిగ్గుండాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రధాని మోడీ తొమ్మిదేళ్ల పాలనపై ప్రచారం చేసేందుకు బిజెపి జాతీయ నాయకులు రాష్ట్రానికి రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. విజయవాడ దాసరి భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎపిలో బిజెపి కేంద్ర నాయకుల పర్యటనను వ్యతిరేకిస్తూ ఈ నెల 11న విశాఖపట్నంలో 10 వామపక్ష పార్టీలు నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అడుగడుగునా రాష్ట్రానికి ద్రోహం చేసిన నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలన గురించి రాష్ట్రంలో డబ్బా కొట్టుకోవడానికి ఏముందని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, రామాయపట్నం పోర్టు, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధికి నిధుల విడుదల, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల వంటివి ఏం చేశారని ప్రశ్నించారు. కేంద్ర నాయకులను అడగటం చేతకాని నాయకులు రాష్ట్ర బిజెపిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు. అందుకు రాష్ట్రంలో కలిసొచ్చే పార్టీలను, ప్రజా సంఘాలతో ఉద్యమించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు, స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా 11న విజయవాడలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి, భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వివరించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, జి ఈశ్వరయ్య, కెవివి ప్రసాద్, జంగాల అజయ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ కోటేశ్వరరావు, దోనేపూడి శంకర్ పాల్గొన్నారు.

ఒపిఎస్‌కు కట్టుబడి ఉన్నాం

- ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-గుంటూరు

ఓల్డ్ పెన్షన్ స్కీమ్ సాధనకు ఎపి జెఎసి అమరావతి కృషి చేస్తుందని, భవిష్యత్‌లోనూ ఒపిఎస్‌కు కట్టుబడి ఉంటామని జెఎసి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఎపి జెఎసి అమరావతి 4వ ప్రాంతీయ సదస్సు గుంటూరులో గురువారం జరిగింది. తొలుత నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో బొప్పరాజు మాట్లాడుతూ.. ఉద్యోగుల డిమాండ్లపై మంత్రుల ఉపసంఘంతో జరిగిన చర్చలు, కేబినెట్‌లో జరిగిన నిర్ణయాల నేపథ్యంలో గత 92 రోజులుగా చేస్తోన్న ఉద్యమాన్ని నిలుపుదల చేస్తున్నామని తెలిపారు. ఉద్యమం ద్వారానే ఫలితాలు వచ్చాయన్నారు. మంత్రివర్గ ఉపసంఘంతో జరిగిన చర్చల్లో జిపిఎస్‌కు అంగీకరించామని తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి ఒపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ముఖ్యంగా వారికి వేతనాలు పెంచాలని కోరారు. వారి సమస్యలపై రానున్న రోజుల్లో ఉద్యమిస్తామని తెలిపారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ ప్రపంచీకరణ సంస్కరణల్లో భాగంగానే ఉద్యోగులు, కార్మికుల హక్కులను ప్రభుత్వాలు కుదిస్తున్నాయని, ఈ నేపథ్యంలో ఐక్య పోరాటాల ద్వారా హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. గత 800 రోజులకుపైగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతూ.. ప్రయివేటీకరణను అడ్డుకుంటున్నామని, రానున్న రోజుల్లో జరిగే ఉద్యమాలకు ఉద్యోగులు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జెఎసి రాష్ట్ర సెక్రెటరీ జనరల్ దామోదరరావు, జిల్లా చైర్మన్ కె.సంగీతరావు, జిల్లా సెక్రెటరీ జనరల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గుంటూరులో జెఎసి ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొన్న బొప్పరాజు తదితరులు

రూ.1,000 నోట్లను ప్రవేశపెట్టం

- సగం వచ్చిన రూ.2వేల నోట్లు
- వృద్ధి రేటు 6.5 శాతం
- ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్

ముంబయి : రూ.1,000 నోట్లను మళ్లీ ప్రవేశపెట్టే యోచన లేదని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. అదే విధంగా రూ.500 నోట్లను ఉపసంహరించుకునే యోచన లేదని స్పష్టం చేశారు. శక్తికాంత దాస్ అధ్యక్షతన మూడు రోజుల పాటు జరిగిన ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన సమీక్షా గురువారంతో ముగిసింది. మానిటరీ పాలసీ కమిటీ (ఎంపిసి) భేటీ వివరాలను శక్తికాంత మీడియాకు వెల్లడించారు. రూ.500 నోట్లను కూడా ఉపసంహరించుకుంటారనే ఊహాగానాలను ఆయన కొట్టిపారేశారు. రెపో రేటును వరుసగా రెండో సారి 6.50శాతం వద్దే కొనసాగించాలని నిర్ణయించామన్నారు. రూ.2000 నోట్లలో రూ.1.80 లక్షల విలువైన నోట్లు వెనక్కి వచ్చేశాయని శక్తికాంత వెల్లడించారు. ఇది ఆ కరెన్సీలో 50 శాతమన్నారు. రూ.2000 నోట్లను మార్కెట్ నుంచి ఉపసంహరించు కుంటున్నట్లు మే 19న ఆర్‌బిఐ ప్రకటించిన విషయం తెలిసిందే. కేవలం 15 రోజుల్లోనే సగం కరెన్సీ బ్యాంకులకు తిరిగి వచ్చిందన్నారు.

2023 మార్చి 31 నాటికి రూ.3.62 లక్షల కోట్ల విలువ చేసే రూ.2,000 నోట్లు చెలామణిలో ఉన్నాయి. రూ.2000 నోట్ల మార్పిడికి ఈ ఏడాది సెప్టెంబర్ 30 వరకు గడువు ఇచ్చిన విషయాన్ని శక్తికాంత గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితి ప్రకారం బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ల రూపంలో 85 శాతం కరెన్సీ వెనక్కి వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. అలాగని చివరి క్షణం వరకూ పెద్ద నోటు మార్పిడి లేదా డిపాజిట్ కోసం వేచి ఉండొద్దని ప్రజలకు ఆయన సూచించారు. నగదు మార్పిడికి సరిపడ కరెన్సీ బ్యాంక్‌ల వద్ద అందుబాటులో ఉందన్నారు. ఎలాంటి పత్రాలు లేకుండా ఒక్క రోజు రూ.20,000 వరకు రూ.2వేల నోట్లను మార్పిడి చేసుకునే వెసులుబాటు కల్పించింది. ప్రస్తుత 2023-24లో వృద్ధి 6.5 శాతంగా ఉండొచ్చని ఆర్‌బిఐ అంచనా వేసిందని శక్తికాంత పేర్కొన్నారు. 2022-23లో 7.2 శాతంగా, ఇంతక్రితం 2021-22లో 9.1 శాతంగా నమోదయ్యింది. దీంతో పోల్చితే ప్రస్తుత ఏడాదిలో వృద్ధి రేటు తగ్గనుందని స్పష్టమవుతోంది.

సమీక్షా ప్రధానాంశాలు..

- రెపో రేటు యథాతథంగా 6.5 శాతంగా కొనసాగింపు.
- 2023-24లో ద్రవ్యోల్బణం సూచీ 5.1 శాతంగా ఉండొచ్చని అంచనా.
- 2023-24లో వృద్ధి 6.5 శాతంగా ఉండొచ్చు.
- తొలి త్రైమాసికం (క్యూ1)లో 8%, క్యూ2లో 6.5%, క్యూ3లో 6%, క్యూ4లో 5.7 శాతంగా అంచనా.
- బ్యాంక్‌లు రూపే ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డ్‌లను జారీ చేయవచ్చు.
- జూన్ 22న ఎంపిసి భేటీ మినెట్స్ వెల్లడి.
- తదుపరి ఆర్‌బిఐ ఎంపిసి భేటీ ఆగస్టు 8-10న నిర్వహణ.

జిపిఎస్‌తో రిటైర్డు ఉద్యోగులకు భద్రత

- ఆర్‌టిసి డైరెక్టరు రాజారెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిపిఎస్ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిపిఎస్ పెన్షన్ విధానం రిటైర్డు ఉద్యోగులకు సామాజిక భద్రత కల్పిస్తుందని ఎపిఎస్‌ఆర్‌టిసి డైరెక్టరు ఎ రాజారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్యోగుల ఫ్రెండ్లీ ముఖ్యమంత్రి అని అన్నారు. ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలోకి విలీనం చేసి వారి హృదయాల్లో నిలిచిపోయారని తెలిపారు. సిపిఎస్‌లో కేవలం 20 శాతం పెన్షన్‌గా వుండేదని, దాన్ని 33 శాతం పెంచాలని అధికారులు సిఫార్సులు చేయగా మంత్రులు 40 శాతం పెంచాలని కోరితే ముఖ్యమంత్రి ఏకంగా 50 శాతం పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించడం ఉద్యోగులకు వరంలాంటిదని అన్నారు. అలాగే 10,117 మంది కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని నిర్ణయం తీసుకున్నారన్నారు.

బ్రహ్మానందరెడ్డిని కలిసిన పిటిడి బిసి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్

ఎపిఎస్‌ఆర్‌టిసి అడ్మిన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా బాధ్యతలు చేపట్టిన కెఎస్ బ్రహ్మానందరెడ్డిని ఎపిపిటిడి బిసి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శేషగిరిరావు, నాయకులు చంద్రయ్య తదితరులు కెఎస్ బ్రహ్మానందరెడ్డిని ఆయన ఛాంబర్‌లో కలిసి అభినందనలు తెలిపారు.

వ్యవసాయానికి మెరుగైన విద్యుత్

- వినియోగదారులకు నిరంతరాయ సరఫరా
- సమీక్షా సమావేశంలో సిఎండి కె సంతోషరావు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఎపిఎస్‌పిడిసిఎల్ పరిధిలో విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన విద్యుత్తును సరఫరా చేయాలని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోషరావు అధికారులను ఆదేశించారు. ఎపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోషరావు మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని వినియోగదారులకు అంతరాయాలులేని విద్యుత్తును సరఫరా చేయాలని ఆదేశించారు. రైతులకు పగటిపూట తొమ్మిది గంటల విద్యుత్తు సరఫరాకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. స్టోర్లలో ట్రాన్స్‌ఫార్మర్లు నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతుకు గురైతే రైతుల పంటలకు నష్టం వాటిల్లకుండా తక్షణమే వేరే నియంత్రికలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌కు దరఖాస్తు చేసిన వెంటనే సర్వీసులను మంజూరు చేయాలని కోరారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వినియోగదారులకు నిరంతరం అందుబాటులో ఉంటూ విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. సంస్థ పరిధిలో జగనన్న కాలనీల విద్యుదీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. దీర్ఘకాలంగా పేరుకు పోయిన విద్యుత్ బకాయిలను వసూలు చేసేందుకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. విద్యుత్ పంపిణీ నష్టాలు ఎక్కువగా ఉన్న ఫీడర్లను గుర్తించి, నష్టాలను తగ్గించాలని ఆదేశించారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయాలు, సమస్యలపై టోల్ ఫ్రీ నంబరు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్కమ్ డైరెక్టర్లు విఎన్ బాబు, కె శివ ప్రసాద రెడ్డి, చీఫ్ జనరల్ మేనేజర్లు ఎస్.హెచ్ రషీద్, డివి చలపతి, కె విజయ కుమార్ రెడ్డి, వి సురేష్, వై లక్ష్మీనరసయ్య, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, ఒఎస్‌టి శ్రీనివాసులు, జనరల్ మేనేజర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విజయనగరం డిప్యూటీ మేయర్-1గా లయాయాదవ్ ఎన్నిక

ప్రజాశక్తి-విజయనగరంటౌన్

విజయనగరం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్-1గా ముచ్చు లయాయాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయనగరం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఎన్నికల అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ నిర్వహణలో గురువారం ఎన్నిక జరిగింది. డిప్యూటీ మేయర్-1గా వ్యవహరించిన ఇసరపు రేవతిదేవి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. ఈ నేపథ్యంలో నిర్వహించిన ఎన్నికలో 1వ డివిజన్ కార్పొరేటర్ ముచ్చు లయాయాదవ్‌ను ఎన్నుకున్నారు. ఆమెకు ఎన్నికల అధికారి మయూర్ అశోక్ ధ్రువీకరణ పత్రం అందజేశారు.

ఎపిలో విండ్‌ఫ్రీ ఎసిలకు డిమాండ్ : సామ్‌సంగ్

హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్‌లో ప్రీమియం ఎసిల అమ్మకాలపై దృష్టి కేంద్రీకరించినట్లు సామ్‌సంగ్ ఇండియా పేర్కొంది. రాష్ట్రంలో అమ్ముడవుతున్న 50 శాతం కంటే ఎక్కువ ఎసిల్లో ప్రీమియం విండ్‌ఫ్రీ విభాగంలోనివేనని పేర్కొంది. వీటికి డిమాండ్ ఎక్కువగా ఉంటుందని.. ప్రస్తుత ఏడాది ద్వితీయార్థంలోనూ ఈ వృద్ధి జోరును కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. 2023లో తమ సంస్థ విక్రయిస్తోన్న ఎసిల్లో 14 మోడళ్లు ఎఐ ఎనర్జీ మోడ్‌తో వస్తున్నాయని పేర్కొంది. వీటి ధరలు రూ.35,599 నుంచి ప్రారంభమవుతాయని తెలిపింది.

మాంద్యంలోకి యూరోజోన్

- వృద్ధి 0.1 శాతానికి పతనం

న్యూఢిల్లీ : యూరోపియన్ దేశాలు మాంద్యంలోకి జారుకున్నాయని రిపోర్టులు వస్తున్నాయి. ఉక్రెయిన్, రష్యా పరిణామాలతో భారీగా పెరిగిన ఇంధన ధరలు యూరో ప్రాంతాన్ని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. హెచ్చు ద్రవ్యోల్బణం ఆ దేశాల వృద్ధి రేటును దెబ్బతీస్తుంది. ప్రస్తుత ఏడాది జనవరి నుంచి మార్చి తొలి త్రైమాసికంలో 20 దేశాల ఆర్థిక వ్యవస్థ వృద్ధి 0.1 శాతానికి పడిపోయింది. ఇంతక్రితం 2022 నాలుగో త్రైమాసికంలోనూ ప్రతికూలతను చవి చూసింది. బ్లూమ్‌బర్గ్ పోల్ రిపోర్ట్ ప్రకారం.. యూరోను ప్రవేశపెట్టినప్పటి నుంచి ద్రవ్యోల్బణం అత్యధిక స్థాయికి చేరినప్పటికీ తిరోగమనాన్ని నివారించవచ్చని రాజకీయ నాయకులు యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధికారులు పదే పదే చెప్పినప్పటికీ.. ఆచరణలో ఆ ఫలితాలు కానరావడం లేదు.

హేవ్ మోర్ మరిన్ని కొత్త రుచుల జోడింపు

హైదరాబాద్ : లోట్టెకు చెందిన ప్రముఖ ఐస్‌క్రీమ్ బ్రాండ్ హేవ్ మోర్ కొత్తగా వినియోగదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా 10 సరికొత్త రుచులతో సమ్మిళితమైన ఐస్‌క్రీమ్‌లను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. వినియోగదారుల మారుతున్న అభిరుచికి అనుగుణంగా వీటిని ఆవిష్కరించామని ఆ సంస్థ తెలిపింది. సంప్రదాయ ఐస్ క్రీం రుచులను అందిస్తూనే.. హేవ్ మోర్ రాజ్‌వాడి కుల్ఫీ ఫలూదాతో ఆకర్షణీయమైన అనుభవాన్ని సృష్టిస్తుందని హవ్‌మోర్ ఐస్ క్రీమ్ వైస్ ప్రెసిడెంట్, మార్కెటింగ్ రిషబ్ వర్మ పేర్కొన్నారు.



ఫారం ఎ

బహిరంగ ప్రకటన

(రెగ్యులేషన్ 6 ఆఫ్ ది దివాలా మరియు దివాలాబోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రీసోల్యుషన్ ప్రాసెస్ ఫర్ కార్పోరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్) రెగ్యులేషన్స్, 2016)

మెస్సర్స్ బయో గ్రీన్ పేపర్స్ లిమిటెడ్ క్రెడిటార్ల దృష్టికి

సంబంధిత వివరాలు

1.	కార్పోరేట్ రుణగ్రహీత పేరు	మెసెర్స్ బయో గ్రీన్ పేపర్స్ లిమిటెడ్.
2.	కార్పోరేట్ రుణగ్రహీత యొక్క విలీనం తేది	17/03/1994
3.	అధికారం కార్పోరేట్ రుణగ్రహీత క్రింద విలీనం/నమోదు చేయబడింది	కంపెనీస్ యాక్ట్, 1956 క్రింద, తో రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్-హైదరాబాద్
4.	కార్పోరేట్ రుణగ్రహీత యొక్క కార్పోరేట్ ఐడెంటిటీ నంబర్/లిమిటెడ్ లయబిలిటీ ఐటెంటీఫికేషన్ నం.	L21012TG1994PLC017207
5.	కార్పోరేట్ రుణగ్రత యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏదైనా) యొక్క చిరునామా	ప్లాట్ నం.409, 1వ అంతస్తు, సాయి కృప మార్కెట్, హైదరాబాద్ టిజి 500036 లో
6.	కార్పోరేట్ రుణగ్రతకి సంబంధించి దివాలా ప్రారంభమైన తేది	ఆర్డర్ తేది: 30.05.2023 08.06.2023న కాపీ తయారు చేయబడింది సిపి (ఐబి) నం.97/7/హెచ్‌డిబి/2022
7.	దివాలా తీర్మానం ప్రక్రియ మూసివేసే అంచనా తేది	05.12.2023 (దివాలా ప్రారంభ తేది నుండి 180 రోజులు)
8.	వృత్తిసంబంధమైన తీర్మానం మధ్యంతరంగా వ్యవహరించే వృత్తిసంబంధమైన దివాలా యొక్క పేరు మరియు నమోదు సంఖ్య	మచర్‌రావు మీనవల్లి రిజిస్టర్డ్ నం.: IBBI/IPA-001/IP-P00891/2017-2018/11488 ఎఎఫ్ఎ : AA1/11488/02/071223/105061
9.	బోర్డ్‌తో నవోదుకాబడిన మధ్యంతర వృత్తిసంబంధమైన తీర్మానం యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఇ-మెయిల్: mmrao.ca@gmail.com చిరునామా : హౌ.నం.7-1-636/24/ఎ, మోడల్ కాలనీ, ఇఎస్ఐ హాస్పిటల్ వద్ద, ఎర్రగడ్డ, హైదరాబాద్, పశ్చిమ మర్రెడుపల్లి, తెలంగాణ-500038.
10.	మధ్యంతర వృత్తిసంబంధమైన తీర్మానంతో ఉత్తర ప్రత్యుత్తరాలకు ఉపయోగించుటకు చిరునామా మరియు ఇ-మెయిల్	ఇ-మెయిల్: rpbiogreen@gmail.com చిరునామా : హౌ.నం.7-1-636/24/ఎ, మోడల్ కాలనీ, ఇఎస్ఐ హాస్పిటల్ వద్ద, ఎర్రగడ్డ, హైరాబాద్, పశ్చిమ మార్రెడుపల్లి, తెలంగాణ-500038. మొబైల్ నం.: 9848811125
11.	దావాలు దాఖలు చేయుటకు చివరి తేది	23.06.2023
12.	రుణదాతల తరగతులు, ఏవైనా, మధ్యంతర తీర్మానం వృత్తిసంబంధమైన వాటి ద్వారా తెలిసినవి, సెక్షన్ 21 యొక్క సబ్-సెక్షన్ (6ఎ) యొక్క క్లాస్ (బి) క్రింద	రుణదాతల క్లాసు(లు) ఏదైనా ఉంటే, ఖాతాల పుస్తకాల ధృవీకరణపై నిర్ధారించబడుతుంది
13.	క్లాస్‌లో రుణదాతల యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించి దివాలా నిపుణులుగా గుర్తించిన పేర్లు (ప్రతి తరగతి కొరకు మూడు పేర్లు)	1. ప్రస్తుతానికి వర్తించదు 2......do..... 3. ......do.....
14.	సంబంధిత ఫారాలు మరియు అధీకృత ప్రతినిధుల వివరాలు ప్రతినిధులు లభ్యమయ్యేది:	https://www.ibbi.gov.in/home/downloads **భౌతిక చిరునామా: వర్తించదు**

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్, హైదరాబాద్ బెంచ్-1, 30.05.2023న మెసెర్స్ బయో గ్రీన్ పేపర్స్ లిమిటెడ్ (08.06.2023న ఆర్డర్ కాపీ తయారు చేయబడి అందుబాటులో ఉంది) కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రెజల్యూషన్ ప్రొసెస్‌ను ప్రారంభించాలని ఆదేశించినట్లు నోటీసు ఇవ్వబడింది. మెసెర్స్. బయో గ్రీన్ పేపర్స్ లిమిటెడ్ రుణదాతలను ఇక్కడ పిలువడమేమనగా ఎంట్రీ నం. 10కి ఎదురుగా ఉండి పేర్కొన్న చిరునామాలో రెజల్యూషన్ ప్రొఫిషనల్‌కు 23.06.2023న లేదా ముందే వారి దావాల రుజువులను దాఖలు చేయుటకు కోరడమైనది. ఆర్థిక రుణదాతలు తమ క్లెయిమ్‌లను ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా మాత్రమే రుజువుతో సమర్పించాలి. ఇతర రుణదాతలు వ్యక్తిగతంగా, పోస్ట్ ద్వారా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా రుజువుతో క్లెయిమ్‌లను సమర్పించవచ్చు. ఎంట్రీ నం. 12కి వ్యతిరేకంగా జాబితా చేయబడిన ఒక తరగతికి చెందిన ఆర్థిక రుణదాత, దాని ఎంపికను సూచిస్తుంది ఎంట్రీ నం.12కి వ్యతిరేకంగా జాబితా చేయబడిన ఒక తరగతికి చెందిన ఆర్థిక రుణదాత, ఎంట్రీ నెం.13కి వ్యతిరేకంగా జాబితా చేయబడిన ముగ్గురు దివాలా నిపుణుల నుండి ఫారమ్ సిఏలో తరగతి (తరగతిని పేర్కొనండి) అధీకృత ప్రతినిధిగా అధీకృత ప్రతినిధి చర్య తీసుకోవాలి. క్లెయిమ్ యొక్క తప్పుడు లేదా తప్పుదారి పట్టించే రుజువులను సమర్పిస్తే జరిమానాలు విధించబడతాయి.

తేది: 08.06.2023
ప్రదేశం : హైదరాబాద్.

మాచర్‌రావు మీనవల్లి
ఇంటెరిమ్ రిజుల్యూషన్ ప్రొఫెషనల్
రిజిస్టర్డ్ నం.: IBBI/IPA-001/IP-P00891/2017-2018/11488
ఎఎఫ్ఎ : AA1/11488/02/071223/105061

సంపాదకీయం

మాట నిలబెట్టుకోవాలి!

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) స్థానంలో గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్) అమలు చేయాలన్న రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులను తీవ్ర నిరాశకు గురిచేసింది. అలాగే 2014 జూన్ 2 నాటికి ఐదేళ్ల సర్వీసు పూర్తయిన కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రమే క్రమబద్ధీకరించాలని నిర్ణయించడంతో ఇప్పుడు పని చేస్తున్న వేలాదిమంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని 2019 ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన వైసిపి ప్రభుత్వం నాలుగేళ్ల గడిచాక ఇలా ప్రకటించడం దాని విశ్వసనీయతను దెబ్బతీసింది. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలోనూ అదే పరిస్థితి. మాట తప్పం.. మడమ తిప్పం.. అన్న ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరించడం తగదు. ఎన్నికల హామీల మేరకు ఒపిఎస్ రద్దు, కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజేషన్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని వర్తింపజేస్తేనే ఈ సర్కారు మాట నిలబెట్టుకున్నట్టు అవుతుంది. కనుక మంత్రివర్గ నిర్ణయాలను పున:సమీక్షించడం అవసరం. 'పెన్షన్ భిక్ష కాదు... అది ఉద్యోగి హక్కు' అన్న విషయం మరువరాదు.

ఉద్యోగ విరమణ చేసేనాటికి పొందే మూలవేతనంలో 50 శాతం మొత్తాన్ని ఉద్యోగికి పెన్షన్‌గా చెల్లించేలా జిపిఎస్‌ను రూపొందించామనీ, ఇది దేశానికే ఆదర్శం అవుతుందని ప్రభుత్వ పెద్దలంటున్నారు. సిపిఎస్ లో మాదిరిగానే జిపిఎస్‌లో కూడా ఉద్యోగి జీతం నుండి పది శాతాన్ని రికవర్ చేస్తామంటూ ఇదే ఆదర్శమంటే ఎలా? కాకపోతే ఉద్యోగి రిటైర్‌మెంట్ నాటికి పొందే మూల వేతనంలో 50 శాతం పెన్షన్, దానిపై డియర్‌నెస్ రిలీఫ్ ఇస్తామన్న ప్రతిపాదన గతం కంటే కొంత మెరుగనిపిస్తుంది. కాని, జిపిఎస్ ఉద్యోగికి పూర్తి స్థాయి భద్రతను ఇవ్వదు. దానికి చట్టబద్ధత ఏమిటి? పిఎఫ్‌ఆర్‌డిఎ చట్ట పరిధిలోనే కొనసాగుతూ ఉద్యోగి ఇలాంటి గ్యారెంటీలను పొందే అవకాశం ఉంటుందా? కేంద్ర చట్టానికి, రాష్ట్ర చట్టానికి మధ్య ఏ అంశంలోనైనా వైరుధ్యం తలెత్తితే అమలయ్యేది కేంద్రం మాటే కదా! బంగారు గుడ్లు పెట్టే బాతు లాంటి సిపిఎస్‌ను కేంద్రం వదులుకుంటుందా? వారిని నడిపిస్తున్న కార్పొరేట్లు తమ షేర్ మార్కెట్‌కు చేరుతున్న లక్షల కోట్ల రూపాయల ఉద్యోగుల సొమ్మును కాదంటాయా? నయా ఉదారవాద ఆర్థిక విధానాల చట్రంలో మోడీ సర్కారు పెట్టే షరతులను తు.చ. తప్పక అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందా? కనుక ఏతావాతా పరిశీలిస్తే జిపిఎస్ అనేది సిపిఎస్‌ను మరో రూపంలో అమలు చేయడమేనన్న పరిశీలకుల మాట సత్య దూరం కాదు.

రాష్ట్రంలో 2014 జూన్ 2 నాటికి ఐదేళ్ల సర్వీసు పూర్తయిన కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడంవల్ల సుమారు 10 వేల మంది లబ్ధి పొందుతారని సర్కారు పెద్దలు చెబుతున్నారు. కానీ ఆ కటాఫ్ తేదీ మూలంగా దాదాపు దాదాపు ఎనిమిది వేల మంది నష్టపోతున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. రెండు వేల మంది కాంట్రాక్టు లెక్చరర్లు, సుమారు 800 మంది సిఆర్‌టిలు రెగ్యులర్ కాని పరిస్థితి ఏర్పడుతోంది. అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వ్యథ వర్ణనాతీతం. వివిధ యూనివర్సిటీలు, ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో 25 ఏళ్లుగా పనిచేస్తున్న టైమ్‌స్కేల్, ఫుల్‌టైమ్, కంటింజెంట్, డైలీ వేజ్, పార్ట్‌టైమ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, ఐదేళ్ల కాంట్రాక్టు సర్వీస్ పూర్తి చేసుకున్న వెంటనే ఉద్యోగి రెగ్యులర్ అయ్యేలా చర్యలు చేపట్టాలని, రెగ్యులరైజేషన్ లోగా రిటైర్ అవుతున్న ఉద్యోగులకు పెన్షన్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్న ఆయా సంఘాల డిమాండ్లు అత్యంత న్యాయ సమ్మతమైనవి. ప్రభుత్వం తక్షణమే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం దాని బాధ్యత. ఏది ఏమైనప్పటికీ ఈ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా పోకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్టు, ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి, అందరి ఏకాభిప్రాయంతో ముందుకు పోవాలే తప్ప గతంలో మాదిరిగా నిర్బంధ మార్గం పట్టరాదు.

మంచి మాట

సామాన్య ప్రజలకు విద్య మాతృభాష ద్వారానే సాధ్యమవుతుంది. ప్రజల భాషకి, సంస్కృతికి అవినాభావ సంబంధం ఉంది.

- ఎన్.ఎఫ్.ఎస్. గ్రుండ్‌విగ్,

ఫోక్ స్కూల్ రూపకర్త, డెన్మార్క్

రాయలసీమకు హామీలు కాదు... అభివృద్ధి కావాలి

విశ్లేషణ

వి. రాంభూపాల్



పొట్ట చేతపట్టుకొని వలసలు పోతున్న దళిత, గిరిజన, బలహీన కుటుంబాలకు కొద్దిమేరకైనా అండగా వున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం బలహీనం చేస్తుంటే ఈ రెండు పార్టీలు కనీసం స్పందించడంలేదు. రాయలసీమ అభివృద్ధికి ఇస్తామన్న బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజి అమలు చేయకపోయినా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు మధ్యస్తంగా నిలిపివేసినా ఒక్క మాట మాట్లాడని ఈ రెండు పార్టీలు రాయలసీమను ఎలా అభివృద్ధి చేస్తాయి? పాలకుల విధానాలు మారకుండా... ఈ పార్టీల హామీలతో రాయలసీమ ప్రజల కడుపు నిండదు.

రాయలసీమ వెనుకబాటుతనం గత అనేక దశాబ్దాలుగా ప్రధాన రాజకీయ పార్టీలకు ఎన్నికల నినాదంగా మారింది. ఈ పార్టీల నేతలు తాము అధికారంలోకి రావడానికి రాయలసీమ జపం ఆపద మొక్కులాగా భావిస్తున్నారు. రాష్ట్రాన్ని పాలించిన మామ, అల్లుడు, తాత, తండ్రి, కొడుకు, మనవడు వరుసబెట్టి రాయలసీమ నీళ్ళ గురించి, పరిశ్రమల గురించి, వలసల గురించి, నిరుద్యోగం గురించి మాట్లాడి వారు అలసిపోతున్నారే తప్ప, ఈ ప్రాంతం మాత్రం అభివృద్ధికి నోచుకోవడంలేదు. తాజాగా తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కడపలో 'మిషన్ రాయలసీమ' ప్రకటించారు. ప్రతిపక్షంలో వున్నప్పుడు కాంగ్రెస్, తెలుగుదేశం, వైసిపి పార్టీలు, ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో వున్న బిజెపి ఈ ప్రాంత ప్రజలకు ఎన్ని హామీలు ఇవ్వలేదు? హామీల మాటలు కోటలు దాటుతున్నాయే తప్ప, చేతలు గడప దాటడంలేదన్నట్లుగా వుంది. ఈ పార్టీలు రాయలసీమకు ఇచ్చిన హామీలలో సగం అమలు చేసి వుంటే కూడా ఈనాడు రాయలసీమ వెనుకబాటు గురించి మాట్లాడాల్సిన అవసరం వుండేది కాదు. రాయలసీమకు కావలసింది హామీలు కాదు, హామీలు అమలుచేసే చిత్తశుద్ధి. సమగ్రాభివృద్ధి. ఇది జరగాలంటే ఒక పార్టీ స్థానంలో మరో పార్టీ అధికారంలోకి రావడం కాదు కావలసింది, ఆయా పార్టీలు ఇప్పటి వరకు అనుసరించిన విధానాలు మారాలి.

రాయలసీమ వెనుకబాటుకు ఎవరు కారణం?

ఒక ప్రాంతం వెనుకబాటుకు, అభివృద్ధికి ప్రధానంగా రెండు కారణాలు వుంటాయి. ఒకటి ప్రకృతి సహజమైన వాతావరణం, నైసర్గిక స్వరూపం. రెండు పాలకులు అనుసరించే విధానాలు. రాయలసీమ జిల్లాలు సముద్ర మట్టానికి ఎత్తులో వుండడం, ఈ ప్రాంతానికి నైరుతి ఋతుపవనాలు రావడానికి పశ్చిమ కనుమలు, ఈశాన్య ఋతుపవనాలు రావడానికి తూర్పు కనుమలు అడ్డంకిగా వున్నాయి. అందుకే సకాలంలో వర్షాలు లేక నిత్య క్షామ పీడిత ప్రాంతంగా రాయలసీమ మారింది. సహజమైన ప్రకృతి ఆటంకాలను, పరిమితులను అధిగమించడానికి శాస్త్రవిజ్ఞానం ఎంతో అభివృద్ధి చెందింది. ఈ విజ్ఞాన యుగంలో ఒక ప్రాంత వెనుకబాటుకు ప్రకృతిని కారణంగా చూపడం అశాస్త్రీయం. రెండు పాలకుల విధానాలు. స్వాతంత్ర్యానికి పూర్వం నైజాం నవాబులు రాయలసీమ జిల్లాలను (నేటి బళ్ళారితో సహా) బ్రిటీష్ వారికి దత్తత ఇవ్వడం, వారు ఈ ప్రాంతంలోని పాలెగాళ్ళను అణచివేయడానికే అధిక ప్రాధాన్యత ఇచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు, పరిశ్రమల పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. దత్త జిల్లాల అభివృద్ధి కోసం బ్రిటీష్ పాలన చివరి రోజుల్లో నిర్మించిన తుంగభద్ర ప్రాజెక్టు మద్రాసు రాష్ట్ర విభజన నేపథ్యంలో బళ్ళారి కర్ణాటకలో భాగం కావడంతో ఆ ప్రాజెక్టు ఇతర రాష్ట్ర ప్రాజెక్టుగా మారింది. కర్నూలు రాజధాని, పెద్దమనుషుల ఒప్పందం ఇలా అనేకం జరిగాయి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి అత్యధిక సంవత్సరాలు రాయలసీమ నాయకులే ముఖ్యమంత్రులుగా రాష్ట్రాన్ని పరిపాలించారు. అయినా రాయలసీమ వెనుకబడే వుంది. ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయకపోవడానికి పాలకుల భూస్వామ్య భావజాలం, నేటి కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాలు ప్రధాన ఆటంకాలుగా వున్నాయి. ఈ విధానాల్లో మార్పు రావాలి.

మిషన్ రాయలసీమ?

గురువారం కడపలో నారా లోకేష్ ప్రకటించిన 'మిషన్ రాయలసీమ' లోని సమస్యలు పాతవే, పరిష్కారాలూ పాతవే. హామీ ఇచ్చిన నేత మాత్రమే కొత్త. లోకేష్ యువగళం పాదయాత్ర రాయలసీమ జిల్లా నుండి ప్రారంభించి 118 రోజులు, 42 అసెంబ్లీ నియోజక వర్గాల్లో 1516 కి.మీ సాగింది. పాదయాత్ర రాయలసీమ జిల్లాల నుండి కోస్తా జిల్లాలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా కడపలో 'మిషన్ రాయలసీమ' ప్రకటించారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం మొదటి ప్రాధాన్యతగా చెప్పుకున్నారు. ఇందుకోసం రైతు పొలంలో విత్తు విత్తిన దగ్గర నుండి పంట అమ్ముకునే వరకూ ప్రభుత్వం అండగా వుంటుందన్నారు. పంటలకు కనీస మద్దతు ధర అమలు చేయడం, వ్యవసాయాభివృద్ధికి శాస్త్రీయ విధానాలను అందుబాటులోకి తేవడం, ప్రతి నలభై కిలోమీటర్లకు ఒకచోట రైతు బజార్‌ను ఏర్పాటు చేయడం, ఉద్యాన పంటల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్లు అందించడం, పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేసి రాయలసీమ లోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందిస్తామన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకటించారు. వలసలను ఆపి ఉపాధి పరిశ్రమలు తెస్తామన్నారు. కర్నూలు జిల్లాలో వ్యవసాయ పరికరాల తయారీ హబ్, పారిశ్రామిక కారిడార్, కడపలో స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తామన్నారు. చిత్తూరును ఎలక్ట్రానిక్ తయారీ హబ్‌గా, అనంతపురాన్ని ఆటోమొబైల్ హబ్‌గా మారుస్తానన్నారు. ఈ హామీలు చూస్తుంటే రాయలసీమ రతనాలసీమ అయిపోతున్నట్లుగా వుంది.

గత పాలనానుభవం ఏమిటి?

లోకేష్ 'మిషన్ రాయలసీమ'లో ఈ ప్రాంత వ్యవసాయానికి కీలకమైన కొన్ని అంశాలను దాటవేశారు. రాయలసీమ జిల్లాలు ప్రధానంగా ఆధారపడిన తుంగభద్ర డ్యాం నీరు కిందికి రాకుండా కర్ణాటక ప్రభుత్వం డ్యాం పైన నిర్మిస్తున్న 'అప్పర్ భద్ర' గురించి మాట్లాడలేదు. రాయలసీమ జిల్లాల్లో అత్యధికంగా మోటార్ల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. ఈ మోటార్లకు మీటర్లు పెట్టాలన్నది కేంద్ర ప్రభుత్వం విధానం. అదే అమలయితే రాయలసీమ జిల్లాల్లోని బోరు బావులన్నీ బీడులుగా మారాల్సి వస్తుంది. వైసిపి ప్రభుత్వం విద్యుత్ పంపుసెట్లకు మీటర్లు బిగించి రైతుల మెడలకు ఉరితాళ్లు బిగిస్తుంది. మీటర్లను రాష్ట్రంలో వ్యతిరేకిస్తున్న టిడిపి కేంద్ర చట్టానికి మద్దతు ఇచ్చిన విషయం గురించి ఆయన మాట్లాడలేదు. రాయలసీమ జిల్లాలోని వేల ఎకరాల భూమిని అదానీ కంపెనీకి ఇవ్వడానికి కేంద్రం సిద్ధమైంది. ఒక్క అనంతపురం జిల్లా లోనే 56 వేల ఎకరాల భూమిని ఇవ్వడానికి విధానపరంగా అంగీకారం తెలిపారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు కేంద్రం మూడు నల్ల చట్టాలను తెచ్చింది. అందులో భాగంగానే అదానీ లాంటి కంపెనీలకు వేల ఎకరాల భూమిని అప్పగిస్తున్నారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఈ నల్ల చట్టాల మాటేమిటి? అదానీ భూముల వ్యవహారం ఏమిటి? లేపాక్షి నాలెడ్జ్ భూముల్లో పరిశ్రమలు తెస్తామన్నారు. గతంలో ప్రతిపక్షంలో వున్నపుడు తెలుగుదేశం రాష్ట్ర, జిల్లా నాయకులు ఈ భూముల్లో ట్రాక్టర్లు వేసుకొని దున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే భూములను రైతులకు పంచడమో, పరిశ్రమలు స్థాపించడమో చేస్తామన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా వుండి కూడా ఏమీ చేయకుండానే దిగిపోయారు కదా! హంద్రీ నీవా ద్వారా సాగుభూములకు నీరు ఇస్తామని గతంలో చెప్పారు. అధికారంలో వున్న ఐదు సంవత్సరాల్లో పంట పొలాలకు నీరందించే ఒక్క కాల్వను కూడా తవ్వలేదు. ఎన్నికలు దగ్గరకు వస్తున్న సమయంలో భైరవాని తిప్ప, పేరూరు ప్రాజెక్టుల గురించి హడావుడి చేశారు.

గత తెలుగుదేశం పాలనలో పరిశ్రమల స్థాపన కోసం వేసిన శంకుస్థాపనలు ఎందుకు పూర్తికాలేదు. 2014 రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా అనంతపురం జిల్లాలో కేంద్రీయ విశ్వవిద్యాలయం, బెల్, నాసెన్ పరిశ్రమలు, టెక్స్‌టైల్ పార్క్, కడపలో ఉక్కు పరిశ్రమ, కర్నూలులో రూ.400 కోట్లతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి), రైల్వే కోచ్ నిర్మాణ పరిశ్రమ, తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు, చిత్తూరులో చెన్నై-విశాఖ పారిశ్రామిక కారిడార్ హామీలలో గత ఎనిమిది సంవత్సరాలుగా ఒక్కటి కూడా పూర్తి కాలేదు. వీటిలో కొన్ని శంకుస్థాపన దశలోనే ఆగిపోయాయి. అనంతపురంలో నిర్మించాల్సిన కేంద్రీయ యూనివర్శిటీ గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రహరీ గోడలు కూడా పూర్తికాని విషయం లోకేష్ దృష్టికి రాలేదా? వచ్చినా కేంద్రంపై విమర్శించకూడదని దాటవేశారా?

రాయలసీమ ప్రజలను నిరాశపరచిన వైసిపి ప్రభుత్వం

గత టిడిపి ప్రభుత్వం హామీలను అమలు చేయలేదనే కోపంతో వైసిపి పార్టీకి ఈ ప్రాంతంలోని 52 అసెంబ్లీ సీట్లల్లో 49 కట్టబెట్టారు. ఈ నాలుగు సంవత్సరాల్లో వారు చేసింది శూన్యం. సంక్షేమ పథకాలే సర్వస్వం అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం అక్రమంగా అప్పర్‌భద్ర నిర్మిస్తుంటే కళ్ళు అప్పగించి చూశారు. డ్రిప్, స్ప్రింక్లర్లకు నాలుగు సంవత్సరాలుగా సబ్సిడీ నిలిపివేశారు. వ్యవసాయ అభివృద్ధి అంటే రైతు భరోసా నిధులు, రైతు భరోసా కేంద్రాల నిర్మాణమే అన్నట్లుగా చేస్తున్నారు. హంద్రీనీవా సాగుకాల్వలు తవ్వకుండా గత ప్రభుత్వం మాదిరే చెరువులు నింపుతూ పూజలు చేస్తున్నారు. లేపాక్షి భూములను తక్కువ ధరకు కొట్టివేసేందుకు చట్టాలను చుట్టాలుగా మార్చుకుంటున్నారు.

పొట్ట చేతపట్టుకొని వలసలు పోతున్న దళిత, గిరిజన, బలహీన కుటుంబాలకు కొద్దిమేరకైనా అండగా వున్న ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం బలహీనం చేస్తుంటే ఈ రెండు పార్టీలు కనీసం స్పందించడంలేదు. రాయలసీమ అభివృద్ధికి ఇస్తామన్న బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజి అమలు చేయకపోయినా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధులు మధ్యస్తంగా నిలిపివేసినా ఒక్క మాట మాట్లాడని ఈ రెండు పార్టీలు రాయలసీమను ఎలా అభివృద్ధి చేస్తాయి? పాలకుల విధానాలు మారకుండా ఈ పార్టీల హామీలతో రాయలసీమ ప్రజల కడుపు నిండదు. అందుకు చైతన్యవంతమైన పోరాటాలే పరిష్కారం.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు /

రాజదండం : రాజ్యాంగం మీద సర్జికల్ స్ట్రైక్

కామెంట్

డా॥ దేవరాజు మహారాజు

అన్ని విషయాలలో వివాదాస్పదం అవుతున్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవ విషయంలోనూ విమర్శలకు గురైంది. ముఖ్యమైన ప్రతిపక్ష పార్టీలన్నీ ఆ కార్యక్రమాన్ని బహిష్కరించాయి. పరువు కాపాడుకునే ప్రయత్నంలో కేంద్ర హోంమంత్రి విలేకరులకు రాజదండం విషయం వెల్లడించారు. ఎవరికీ తెలియని ఒక అప్రధానమైన రాజదండాన్ని ఎందుకు తెరమీదికి తెచ్చారూ? అంటే... నూతన పార్లమెంటు ప్రారంభోత్సవ వివాదాన్ని కప్పిపుచ్చుకోవడానికి! నూతన పార్లమెంటు భవనానికి ప్రధాని శంకుస్థాపన చేసినప్పుడే దేశం భగ్గుమంది. అశోక చక్రంపై నిర్మించిన కొత్త సింహాలు రౌద్రంగా వున్నాయన్న విమర్శలొచ్చాయి. ఇప్పుడు మళ్ళీ ఆ భవన ప్రారంభోత్సవం కూడా ఆయనే చేయడం వల్ల విపక్షాలే కాదు, దేశ ప్రజలు సైతం కినుక వహించారు. ఎందుకంటే పార్లమెంటు వ్యవస్థలో మొదటిస్థానం దేశాధ్యక్షులది. తర్వాత రాజ్యసభది. ఆ తర్వాత లోక్‌సభది. ఆ వరుస క్రమంలో లోక్‌సభ నాయకుడిగా ప్రధానిది మూడో స్థానం. మొదటి వారిని వదిలేసి, మూడో స్థానంలో ఉన్నవారు ప్రారంభించడం ఏమిటని విపక్షాలు నిరసన తెలియజేశాయి. మొత్తానికి మొత్తంగా కార్యక్రమాన్నే బహిష్కరించాయి.

దేశాధ్యక్షులంటే సుప్రీం కమాండర్ ఆఫ్ ద ఆర్మ్‌డ్ ఫోర్సెస్-సైన్యాధినేత ఎవరో వారే దేశాధినేత అవుతారు. పార్లమెంటులో ఉభయ సభల్ని ఉద్దేశించి ప్రసంగించేది కూడా దేశాధ్యక్షులే. ఇక్కడ లింగ బేధం ఉండదు. అధ్యక్ష స్థానంలో ఉన్నది గిరిజన మహిళనా? భర్త లేని మహిళనా? అని చూడగూడదు. మత మౌఢ్య వ్యవస్థలో మాత్రమే అధ్యక్షులవారిది ఏ కులం? ఏ మతం? భర్త లేదా భార్య జీవించి ఉన్నారా లేదా? అనేవి చూసుకుంటారేమోగానీ, ప్రజాస్వామ్య వ్యవస్థలో వాటిని పక్కన పెట్టాల్సిందే! భారత రాజ్యాంగ స్థానంలో మనువాదాన్ని ప్రతిష్ఠించాలని కలలు కంటున్న ఆర్.ఎస్.ఎస్-బిజెపి వారి విధానాలు ఈ విధంగా అస్తవ్యస్తంగానే ఉంటాయి. మనువాదులు ఏర్పరిచిన నిచ్చెనమెట్ల కుల సంస్కృతి ప్రకారం ప్రస్తుత ప్రధాని అగ్రవర్ణంవాడు కాదు. పూజలకు అతను ఎలా పనికొచ్చాడూ? పైగా హిందూ ధర్మం ప్రకారం ఏ పూజలైనా సతీసమేతంగా చేయాలి. మరి ఈ ప్రధాని అలా చేయలేదు కదా? వారి ధర్మం ప్రకారం ఒంటిగా చేసిన పూజలు, సాష్టాంగ ప్రమాణాలు అన్నీ మంచి ఫలితాలనిస్తాయా? ఇవి సామాన్యుల అనుమానాలు.

మనది ప్రజాస్వామ్య దేశం గనుక, అన్ని మతాలకూ సమానమైన విలువ నివ్వాలి. అలాంటప్పుడు ఏ ఒక్క మతానుసారం హోమాలు, పూజలు ఎలా నిర్వహిస్తారూ? ఛార్టెడ్ ఫ్లేన్ పంపి తమిళనాడులోని ఆధీనం మఠానికి చెందిన సాధువులను ఢిల్లీకి పిలిపించుకున్నారు కదా? మరి ఇతర మతాల ప్రతినిధుల్ని నామమాత్రంగానైనా పిలవలేదే? అసలైతే ప్రజాస్వామ్య వ్యవస్థలో మతాల్ని, మత సంబంధమైన పూజా కార్యక్రమాల్ని పక్కనపెట్టి, వాటికి అతీతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఆ విషయాన్ని అతిక్రమించింది. రాజదండం తన చేతికి వచ్చింది గనుక, తనకు పట్టాభిషేకం జరిగిందనీ... ఇక అధికారమంతా తనదే అని ప్రధాని భావిస్తూ ఉండొచ్చు. ఒకప్పుడు నెహ్రూ చేతిలో ఉన్న రాజదండం ఈ రోజు తన చేతిలోకొచ్చిందని సంబరపడుతూ ఉండొచ్చు. అసలు విషయమేమంటే, ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజదండానికి గానీ, రాచరికానికి గాని ఎలాంటి విలువా లేదు, ఉండదు! చాలా శ్రద్ధగా గమనించాల్సిన విషయం ఒకటుంది. అలహాబాదు మ్యూజియంలో అప్పుడు పనిచేసిన క్యురేటర్ ఓంకార్ ఆనందరావు వాంఖడే చెప్పిన దాని ప్రకారం అది "పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు బహుమతిగా వచ్చిన ఒక బంగారు చేతికర్ర" మాత్రమే. నెహ్రూ తన వస్తువుల్ని మ్యూజియంకు బహూకరించినప్పటి నుండి అంటే 1952 నుండి అది అక్కడే అలహాబాదు మ్యూజియంలో ఉంది. ఇప్పుడు అక్కడ ఉన్నది ఆధీనం మఠం వారిచ్చిన రాజదండానికి ప్రతిరూపం. ఒరిజనల్ రాజదండం, ఢిల్లీ నేషనల్ మ్యూజియంలో ఉంది. నెహ్రూజీ దాన్ని తన స్వంత ఆస్తిగా దాచుకున్నాడని అధికార పార్టీవారు చెప్పడం అబద్ధం. ఎందుకంటే ఆ ఒరిజినల్ రాజదండాన్నే ఢిల్లీ మ్యూజియం నుండి తెప్పించి మోడీగారు పూజలు చేసి కొత్త పార్లమెంట్‌లో ప్రతిష్టించారు.

ఏది ఏమైనా ప్రొఫెసర్ మాధవన్ కె. పలట్ చెప్పిన విషయం ఈ దేశ ప్రజలు నమ్మి తీరాలి. ఆయన చరిత్ర పరిశోధకుడు మాత్రమే కాక, ఎంపిక చేసిన నెహ్రూ రచనలకు (సెలెక్టెడ్ వర్క్స్ ఆఫ్ జవహర్‌లాల్ నెహ్రూ) సంపాదకుడు.

అంతే కాదు, నెహ్రూ మెమోరియల్ ఫండ్‌కు ట్రస్టీ కూడా! "రాజదండం మౌంట్‌బాటన్‌కు అందించి, మళ్ళీ తీసుకొచ్చి నెహ్రూకు ఇచ్చారనడం శుద్ధ అబద్ధం! అందుకు ఏ ఆధారమూ లేదు" అని ప్రొఫెసర్ మాధవన్ కె. పలట్ కొట్టిపడేశారు. ఇవన్నీ కేంద్ర హోం మంత్రిత్వశాఖ అల్లిన తప్పుడు కథలని ఆయన కరణ్ థాపర్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో తేల్చిచెప్పారు. అలహాబాదులోని ఆనంద నిలయం నెహ్రూ కుటుంబీకుల స్వంత ఆస్తి. కాలక్రమంలో అది మ్యూజియం అయ్యింది. నెహ్రూ వస్తువులు, వచ్చిన బహుమతులు అన్నీ అందులో భద్రపరిచారు. ఇందిరా గాంధీ వచ్చాక ఆనంద నిలయాన్ని జాతికి అంకితం చేశారు. అప్పటి నుండి అది పబ్లిక్ ప్రాపర్టీ అయ్యింది. నేటి ప్రభుత్వ పెద్దలు నెహ్రూ విలువను తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నట్టే... ఈ విషయంలో కూడా చేశారు. నెహ్రూ కావాలని తన ఆధీనంలో ఉంచుకున్నాడనీ, తన చేతికర్ర అని చెప్పుకున్నాడనీ అభాండాలు వేస్తున్నారు.

అధికార మార్పిడికి చిహ్నంగా రాజదండాన్ని నెహ్రూ స్వీకరించలేదు. అధికార మార్పిడి అంటే బ్రిటిష్ రాజు ఛార్లెస్-6 నుండి నాటి తొలి భారత రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ల మధ్య జరగాలి. కానీ జరగలేదు. ప్రజాస్వామ్యంలో దేశాధ్యక్షుడే దేశానికి అధిపతి. ప్రధాని కాదు. అది నెహ్రూ సమయంలోనైనా లేక ఇప్పుడు మోడీ సమయంలోనైనా పద్ధతి పద్ధతే. అలా జరగనప్పుడు దానికి ఏ విలువా ఉండదు. కాంగ్రెస్ నుండి తాము అధికారం హస్తగతం చేసుకున్నామని ఆర్‌ఎస్‌ఎస్ - బిజెపి లు సంబరాలు చేసుకుంటే చేసుకోవచ్చు. నూతన పార్లమెంట్ భవనంలో హోమాలు, పూజలు, సాష్టాంగ ప్రమాణాలూ చేసి మనువాదం పట్ల తమ భక్తి ప్రపత్తులు చాటుకుంటే చాటుకోవచ్చు. అవన్నీ ఈ దేశ ప్రజల దృష్టిలో అప్రజాస్వామికమైనవి. రాజ్యాంగానికి విరుద్ధంగా ఒక మతానికి సంబంధించిన కార్యక్రమాలు జరిపించడాన్ని అసలు ఎవరూ హర్షించరు.

తిరువదుతిరై ఆధీనం మఠంవారు 14 ఆగస్టు 1947న నెహ్రూజీకి రాజదండం బహూకరించినప్పుడు ఇందిరాగాంధీ, పద్మజా నాయుడు ఇద్దరూ అక్కడే ఉన్నారు. ఒకవేళ అది అధికార మార్పిడికి చిహ్నం - అని అనుకుని ఉంటే, వారు ఎన్నో చోట్ల, ఎన్నోసార్లు దాని గురించి మాట్లాడేవారు, రాసేవారు. వారు ఆ పని చేయలేదు. చరిత్రకారులెవరూ ఆ సంఘటనకు ప్రాధాన్యమివ్వలేదు. అదీగాక సి.రాజగోపాలాచారి (రాజాజీ) మనవడు రాజమోహన్ గాంధీ ఎప్పుడూ ఎక్కడా రాజదండం గురించి రాయలేదు. ఎందుకంటే ఆయన రాజాజీ మనవడు మాత్రమే కాదు. ప్రసిద్ధ చరిత్రకారుడు. అంత ప్రాముఖ్యమున్న విషయమైతే ఆయన ఆ విషయాన్ని ఎందుకు వదిలేస్తారూ? గోపాల్‌కృష్ణ గాంధీ అయితే అసలు ఆ విషయమే తనకు తెలియదన్నారు. ఈ సోదరులు పార్లమెంట్ వ్యవస్థలో ఉన్నవారు. ఇటు రాజాజీ అటు గాంధీజీ కుటుంబాలకు చెందినవారు. వారెందుకు అధికార మార్పిడికి చిహ్నం అయిన రాజదండం ప్రసక్తి ఎక్కడా తీసుకురాలేదూ? అంటే ఇది నేటి కేంద్ర హోం మంత్రి వండి వార్చిన అబద్ధాల వంటకం అని తేలిపోయింది. ఈ వాస్తవాలన్నీ తెలిశాక కేంద్ర హోంమంత్రి మాటల్లో నిజమెంతో తేటతెల్లమయ్యింది.

1. అలహాబాదు మ్యూజియంలో ఉన్నది ఒరిజనల్ రాజదండం కాదు. దాని ప్రతిరూపం మాత్రమే! ఒరిజినల్ రాజదండం ఢిల్లీ నేషనల్ మ్యూజియంలో ఉంది. దాన్ని నెహ్రూ తన స్వంత ఆస్తిగా దాచిపెట్టుకోలేదు. 2. అది తన బంగారు చేతికర్ర అని ఎప్పుడూ ఎక్కడా చెప్పుకోలేదు. 3. అధికార మార్పిడి జరిగినప్పుడు స్వీకరించింది అని చెప్పడానికి వీలే లేదు. నెహ్రూజీకి అందిన ఎన్నో బహుమతులలో ఇది ఒకటి! 4. ఇప్పుడు అధికారం ఎవరి నుండి ఎవరికి మారిందనీ? బిజెపి-మోడీ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా అధికారంలోనే ఉంది. ఇదంతా వృధా ప్రయాస. 5. పెరిగిన ధరలు, నిరుద్యోగం, బ్యాంకు దోపిడీగాళ్ళు, ప్రైవేటుకు పెద్దపీట, మహిళా రెజ్లర్లపై లైంగిక దాడి, పతనమైన రూపాయి విలువ, ఆకలి సూచీలో అట్టడుగు స్థానం, కనీవినీ ఎరుగని రైలు ప్రమాదాలు వంటి ఎన్నెన్నో అంశాల నుండి దేశ ప్రజల దృష్టి మరల్చడానికి - మ్యూజియంలో ఓ మూలపడి ఉన్న వస్తువును తెచ్చి ఈ ప్రభుత్వ పెద్దలు సంచలన వ్యాఖ్యలు చేశారన్నమాట. 6. గత ప్రభుత్వం ఏం చేసిందని మాటి మాటికి ప్రశ్నించే ఈ దేశ ప్రధాని ఇదిగో ఇలాంటి గొప్ప గొప్ప కార్యక్రమాలు చేసి చూపుతున్నారు.

అసలైతే ప్రజాస్వామ్య వ్యవస్థలో మతాల్ని, మత సంబంధమైన పూజా కార్యక్రమాల్ని పక్కనపెట్టి, వాటికి అతీతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం ఆ విషయాన్ని అతిక్రమించింది. రాజదండం తన చేతికి వచ్చింది గనుక, తనకు పట్టాభిషేకం జరిగిందనీ... ఇక అధికారమంతా తనదే అని ప్రధాని భావిస్తూ ఉండొచ్చు. ఒకప్పుడు నెహ్రూ చేతిలో ఉన్న రాజదండం ఈ రోజు తన చేతిలోకొచ్చిందని సంబరపడుతూ ఉండొచ్చు. అసలు విషయమేమంటే, ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజదండానికి గానీ, రాచరికానికి గాని ఎలాంటి విలువా లేదు, ఉండదు!

ఆగస్టు 14, 1947 సాయంత్రం, గవర్నర్ జనరల్, చివరి వైస్రాయ్ అయిన మౌంట్‌బాటన్ - కరాచి నుండి ఢిల్లీ పాలం విమానాశ్రయంలో దిగాడు. ఆయన అప్పుడే పాకిస్తాన్ నుండి తిరిగివచ్చాడు. ఎందుకంటే, ఆ దేశానికి కూడా స్వాతంత్ర్యం వచ్చింది ఆ రోజే. మళ్ళీ ఆ రోజు రాత్రి ఢిల్లీ పార్లమెంటులో ఉండాలి. అక్కడ రాత్రి 11.30కు నెహ్రూజీ తొలిసారి ప్రసంగించబోతున్నారు. అంతటి ముఖ్యమైన కార్యక్రమాల మధ్య ఆధీనం మఠంవారు మౌంట్ బాటన్‌ను కలిసి రాజదండం ఇచ్చారనడం వంద శాతం అబద్ధం. వైస్రాయ్ అంటే మామూలు విషయం కాదు. ఏ నిముషానికి ఎవరు వచ్చి వెళ్ళారన్నది అంతా రికార్డు ఉంటుంది. ఆ సాయంత్రం తమిళనాడు మఠాధిపతులు మౌంట్ బాటన్ దగ్గరికి వచ్చిన రికార్డేది లేదు. అదంతా ఇప్పటి ఈ హోంమంత్రి సృష్టించిన రికార్డు! అంతా గమనిస్తే, మరొక విషయం తోస్తుంది. అబద్ధాలతోనైనా...ఏదో విధంగా తమిళనాడులో నేటి స్టాలిన్ ప్రభుత్వాన్ని కదిలించాలన్న పథకాలు సిద్ధమవుతున్నాయేమో!

చివరగా ఇంకా ఒక ఆధారం ఉంది. డొమినిక్యు లిపిర్; లారి కొల్లిన్స్ కలిసి ఇండియన్ ఇండిపెండెన్స్ మీద 'ఫ్రీడమ్ ఎట్ మిడ్‌నైట్' అనే ఒక పెద్ద గ్రంథం రచించారు. అందులో అసలు రాజదండం ప్రసక్తే లేదు. అధికార మార్పిడికి రాజదండం చిహ్నమైతే, ఆ రచయితలు దాని గురించి తప్పక రాసి ఉండేవారు కదా? 10-12 శతాబ్దాల నాటి చోళ రాజుల రాజదండాన్ని తవ్వి తీసి ఈ 21వ శతాబ్దానికి తీసుకొచ్చారంటే ఏమనుకోవాలి? ఈ రాజదండం-నేటి ప్రజాస్వామ్య వ్యవస్థ మీద ఒక 'సర్జికల్ స్ట్రైక్' అనుకోవాల్సి ఉంటుంది.

/ వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, జీవశాస్త్రవేత్త /

'అమూల్' చేతుల్లోకి 'విజయ'

- అప్పనంగా 99 ఏళ్ల లీజుకు
- చేతులు దులుపుకున్న జగన్ సర్కార్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'మేం అధికారంలోకి రాగానే చిత్తూరు, రేణిగుంట సుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తాం.. విజయ సహకార డెయిరీని విజయం వైపు నడిపిస్తాం' అని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్‌రెడ్డి, తీరా అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లకు 'అమూల్' చేతిలో 'విజయ'ను పెట్టేసి చేతులు దులుపుకున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 28 ఎకరాల భూములను 99 ఏళ్ల కాలం లీజుకు ఇచ్చేస్తూ బుధవారం జరిగిన క్యాబినెట్‌లో ఆమోదముద్ర వేశారు. లీజు ప్రాతిపదికన ఏడాదికి ప్రభుత్వానికి ఎంత చెల్లిస్తారన్నది గోప్యంగానే ఉంది.

గుజరాత్ రాష్ట్రానికి చెందిన అమూల్ కంపెనీ దేశవ్యాప్తంగా కోరలు చాస్తోంది. అయితే 'అమూల్ వస్తే తమిళనాడు డెయిరీలు మూతబడే అవకాశం ఉందని, నష్టాల్లో కూరుకుపోతాయి' అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తిప్పి కొట్టారు. అయితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రం అందరికంటే ముందుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే 'అమూల్'కు స్వాగతం పలికారు. చిత్తూరు, మదనపల్లెల్లో సహకార పాల డెయిరీలను పునఃప్రారంభిస్తారన్న ఆశతో ఉన్న పాడిరైతులను, కార్మికుల కళ్లల్లో కారం కొట్టారు. వాటి ఆస్తులన్నీ 'అమూల్'కు అప్పగించేశారు.

చిత్తూరులో 28 ఎకరాల స్థలాన్ని అప్పనంగా అమూల్ చేతిలో పెట్టారు. క్యాబినెట్‌లో తీర్మానించకముందే చిత్తూరు జిల్లా సహకార కేంద్రం కార్యదర్శి వనజ నేతృత్వంలో యుద్ధప్రాతిపదికన జేసీబీలతో శుభ్రం చేశారు. క్యాబినెట్ ఆమోదం పొందిందని తెలియగానే అమూల్ డెయిరీ అధికారికంగా అప్పగించనున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో పాడి పరిశ్రమను నమ్ముకుని 32 ప్రైవేట్ డెయిరీలు ఉన్నాయి. వందలాదిమంది ఈ డెయిరీల్లో ఉపాధి పొంది ఉన్నారు. అదే అమూల్ పూర్తిస్థాయిలో పాలసేకరణ ప్రారంభిస్తే చిన్న చిన్న డెయిరీలన్నీ నష్టాల బాట పట్టే అవకాశం ఉందన్న దిగులు చిన్న, మధ్యతరగతి డెయిరీల యాజమాన్యాల్లో ఉంది.

మునిగిన విజయ డెయిరీ కథ

1945లో చిత్తూరు - వేలూరు జాతీయ రహదారిలో 28 ఎకరాల్లో పాడి రైతుల సహకారంతో మూడువేల లీటర్ల పాల సేకరణతో చిత్తూరు విజయ సహకార డెయిరీ ప్రారంభం య్యింది. అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లాలోని పాడి రైతులకు అండగా నిలుస్తూ 1980-90 మధ్య మూడు లక్షల లీటర్ల పాలను సేకరించి దేశంలో అతి పెద్ద రెండో సహకార డెయిరీగా అభివృద్ధి చెందింది. నెయ్యి అమ్మకం ద్వారానే టిటిడి నుంచి కోటి రూపాయల పైగా అమ్మకం జరిగేది. కోట్లాది రూపాయల టర్నోవర్‌తో లాభాల బాటలో పయనిస్తున్న విజయ సహకార డెయిరీ పాడి రైతులకు ఎంతో అండగా ఉండేది. దాదాపు 400 మంది కార్మికులు డెయిరీలో వివిధ కేటగిరీల్లో పనిచేసేవారు. 2002, ఆగస్టులో విజయ డెయిరీ మూతబడింది. బుధవారం జరిగిన క్యాబినెట్ అమూల్‌కు అప్పగించడంతో విజయ డెయిరీ కథ ముగిసిపోయినట్లే.

వరికపుడిశెల రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు

ఐక్య పోరాటాలతోనే వరికెపూడిశెల సాధ్యం

నీరున్న చోటే అభివృద్ధి : ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - మాచర్ల (పల్నాడు జిల్లా)

పల్నాడు జిల్లాలోని తీవ్ర కరువు పీడిత ప్రాంతాలైన నాలుగు మండలాలకు ఎంతో అవసరమైన వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం ఆరు దశాబ్దాలుగా రాజకీయ పార్టీల ఎన్నికల వాగ్దానంగానే మిగిలిందని, దీన్ని సాధించుకోవాంటే ప్రజలందరిని ఐక్యం చేసి రాజకీయాలక తీతంగా పోరాడాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. వరికపూడిశెల సాధన కోసం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా మాచర్లలో రౌండ్‌టేబుల్ సమావేశం గురువారం జరిగింది. సిఐటియు నాయకులు బి.మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు పాల్గొని మాట్లాడారు. నీటి వనరులు ఉన్న ప్రాంతంలోనే అభివృద్ధి జరిగిందనే విషయం చరిత్ర ద్వారా తెలుస్తోందని తెలిపారు. కృష్ణానది పక్కనే ప్రవహిస్తున్నా సాగు, తాగునీటి అవసరాలకు ఉపయోగించుకోలేని దుస్థితిలో ఈ ప్రాంత ప్రజలు నెట్టివేయబడడం విచారమని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం ఈ ప్రాంత ప్రజలు చేసిన త్యాగం మరువలేనిదని, భూములు కోల్పోయి నిర్వాసితు లైన ఎందరో ఈ మండలాల్లో ఉన్నారని గుర్తు చేశారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలోనే కరువు పీడిత ప్రాంతాలైన వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, ప్రకాశం జిల్లాలోని పుల్లలచెరువు మండలాలకు వరికెపూడిశెల ఎత్తిపోతల పథకం ఒకటే మార్గమని, దాని ద్వారానే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే విషయాన్ని అనే కమిటీలు నివేదికలిచ్చాయని తెలిపారు. గుంటూరు జిల్లాలో గుంటూరు ఛానల్ కోసం అక్కడి ప్రజలు ఉద్యమిస్తే భూసేకరణ కోసం అధికార యంత్రాంగం కదిలిందని, ఈ నేపథ్యంలో భవిష్యత్తు తరాలకోసం రాజకీయాల కు అతీతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రాజెక్టు సాధన కోసం ఈ నెల 15న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కలిసి వినతి పత్రం ఇవ్వాలని, తర్వాత తహశీల్దార్ కార్యాల యాల వద్ద నిరసనలు తెలపాలని రౌండ్‌టేబుల్ నిర్ణయించింది. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గద్దె చలమయ్య, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ వై.రామచంద్రరెడ్డి, వివిధ సంఘాల నాయకులు ఆంజనేయులు నాయక్, ఏపూరి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

కంపుకొడుతున్న 'హిందూపురం'

ప్రజాశక్తి-హిందూపురం

ఎన్నో సంవత్సరాలుగా హిందూపురం పురపాలక సంఘం ఆధీనంలో ప్రవేటు బస్టాండ్ ఉంది. ఈ బస్టాండ్ నుంచి వేలాది మంది రాక పోకలు చేస్తున్నారు. పాలకులు ఈ బస్టాండ్‌కు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టడంతో పాటు అక్కడ ఆయన విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. అధికార పార్టీ వేడుకలతో పాటు ప్రతి సంవత్సరం రాజశేఖర్ రెడ్డి జయంతి, వర్ధంతి ఇతర కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తారు. అయితే కనీస సౌకర్యాలు కల్పించడంలో పాలకులు, అధికారులు విఫలయ్యారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో మరుగుదొడ్ల నిర్వహణ కోసం ఓ గుత్తేదారుడికి స్థలాన్ని కేటాయించారు. ఆ సమయంలో ఆ వ్యక్తి స్వయంగా మరుగుదొడ్లు నిర్మాణం చేసుకోవడంతో నిర్వహణ బాధ్యతను అతనికి అప్పగించారు. అయితే అక్కడ ఉన్న కూరగాయ మార్కెట్ శిథిలావస్థకు చేరుకోవటంతో మార్కెట్‌ను కూల్చారు. మార్కెట్ పక్కన ఉన్నా మరుగుదొడ్లను సైతం కూడా కూల్చి మరో స్థలం కేటాయిస్తామని గుత్తేదారులకు చెప్పి నష్ట పరిహారంగా విధించిన గడువును పెంచుతామని ఆసందర్భంగా హామీ ఇచ్చారు. ఆ సమయంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఉన్న శిథిలావస్థకు చేరిన మరో మరుగుదొడ్ల భవనాన్ని వారికి కేటాయించారు. అయితే దానిని సైతం ఇటీవల పురపాలక సంఘం వారు కూల్చివేశారు. ఆ సమయంలో సైతం ఇంక గడువు ఉందని, ఇదే ప్రాంతంలోనే మరో స్థలాన్ని కేటాయిస్తామని ఆ గుత్తేదారుడుకి భరోసా ఇవ్వడంతో పాటు నిర్మాణం చేసుకోవడానికి అధికారులు స్థలాన్ని కేటాయించారు. అయితే ఆ గుత్తేదారుడు ఇంత వరకు కేటాయించిన స్థలంలో మరుగుదొడ్ల కోసం భవన నిర్మాణం చేపట్టలేదు. దీనికి ప్రధాన కారణం ఆ ప్రాంత కౌన్సిలర్ అడ్డుకొన్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. అయితే గుత్తేదారుడు కోర్టును ఆశ్రయించగా కోర్టు గుత్తేదారుడుకి స్థలాన్ని చూపించి, నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని సూచించినప్పటికి మున్సిపల్ అధికారులు కోర్టు సూచనలను సైతం పక్కన పెట్టి పాలకులే తమకు ప్రభువులు అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. ఇంత వరకు గుత్తేదారుడికి స్థలాన్ని చూపించలేదు. ఈ విషయంపై పలు మార్లు మున్సిపల్ చైర్‌పర్సన్ చాంబర్‌లో చర్చలు జరిపారు. నిర్మాణానికి అడ్డుపడుతున్న కౌన్సిలర్ భర్త, ఆ గుత్తేదారుడితో జరిపిన చర్చలు ఫలించలేదు. దీంతో ఆ గుత్తేదారుడు మరుగుదొడ్ల నిర్మాణానికి ముందుకు రావడం లేదని తెలుస్తోంది. దీంతో ఖాళీ స్థలంలో మూత్ర విసర్జన చేయడం వల్ల ఆ ప్రాంతంలో దుర్గంధం వెదజల్లుతోంది.

అర్జున్‌దాస్ మఠాధిపతిగా అనర్హుడు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుమల హథీరాంజీ మఠానికి అర్జున్ దాస్ మఠాధిపతిగా అనర్హుడని ధార్మిక పరిషత్ తేల్చేసింది. అర్జున్ దాస్ మఠాధిపతిగా ఉంటూ మఠానికి చెందిన భూములను, ఆస్తులను దుర్వినియోగం చేశారని, సన్యాసిగా ఉండాల్సిన అర్జున్ దాస్ వివాహం చేసుకున్నారని నిరూపితమైందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం జరిగిన ధార్మిక పరిషత్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గతంలో దేవాదాయ శాఖ ఆధీనంలో ఉన్న మఠం ఆస్తులను అక్రమంగా అమ్ముకుంటున్నారని దాదాపుగా 10 ఏళ్ళ కాలం పాటు కోర్టులు చుట్టూ తిరిగిన అర్జున్ దాస్ కోర్టు ఆదేశాలతో హథీరాంజీ మఠానికి కస్టోడియన్‌గా మఠానికి సంబంధించిన లావాదేవీలకు అధికారాన్ని సంపాందించాడు. ఆ మధ్య కాలంలో అర్జున్ దాస్‌పై లైగింక ఆరోపణలు రావడంతో మఠాధాపతిగా అర్జున్ దాస్‌ను తప్పించాలనే డిమాండ్లు రావడంతో ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. అర్జున్ దాస్ తనను మఠాధిపతిగా తప్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, కేవలం ధార్మిక పరిషత్ మాత్రమే మఠాధిపతులపై చర్యలు తీసుకునే హక్కులు కలిగి ఉన్నాయని కోర్టుకు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఆంధ్రా Andhra | కార్పొరేషన్ Corporation

బెంజ్ సర్కిల్ శాఖ, విజయవాడ-520010. ఫోన్: 0866-2496647

డిమాండ్ నోటీస్

13(2) ఆఫ్‌సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 54 ఆఫ్ 2002

1 ఋణగ్రహీత మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1) మెస్సర్స్ జి.ఆర్ ఆగ్రో ఇండస్ట్రీ, ప్రొ: శ్రీమతి గంగా రత్నం పంది, సర్వే నెం.144-3బి2, డి.నెం.3-19, పెనుమల్లి గ్రామం, గురజా బ్లాక్, ముదినేపల్లి మండలం, కృష్ణాజిల్లా-521325. 2) శ్రీమతి గంగా రత్నం పంది, భర్త: పి.చిన్న నూక రాజు, డి.నెం.8-910, తాడిగడప, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా-521134. 3) శ్రీమతి గంగా రత్నం పంది, భర్త: పి.చిన్న నూక రాజు, డి.నెం.4-73, పెయ్యూరు గ్రామం, ముదినేపల్లి మండలం, కృష్ణాజిల్లా-521325. 4) శ్రీమతి గంగా రత్నం పంది, భర్త: పి.చిన్న నూక రాజు, డి.నెం.4-116, మెయిన్ రోడ్, లంపకలోవ, ప్రత్తిపాడు, తూర్పు గోదావరి జిల్లా-533432.

ఋణ స్వభావం	మొత్తము (రూ.) లక్షలలో	తేదీ. 31-05-2023 నాటికి బకాయి మొత్తము (రూ.)
Term Loan	24.00	20,87,123.64 పై
CCGEN	26.00	26,54,278.25 పై

డిమాండ్ నోటీసు తేది. 31-05-2023

స్థిరాస్తి వివరములు: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.7823/2021, ది. 01-09-2021, యస్.ఆర్.ఓ జాయింట్ సబ్ రిజిస్ట్రరి విజయవాడ, కృష్ణాజిల్లా, ముదినేపల్లి సబ్ రిజిస్ట్రరి, ముదినేపల్లి మండలం, పెనుమల్లి గ్రామ పంచాయతి ఏరియా, పెనుమల్లి గ్రామం, ఆర్.యస్.నెం.144/3బి2 లో ఎకరం 0.50 సెంట్లు లేదా 0.2023 హెక్టార్ల భూమి శ్రీమతి గంగారత్నం పాండి గారికి చెందినది ఈ దిగువ హద్దులలో **తూర్పు**: పంట కాలువ & 6 మీటర్ల వెడల్పు దారి, **దక్షిణం**: పుట్టె పెద్దింట్లమ్మ గారి భూమి, **పడమర**: షేక్ ఫతే అహ్మద్ సాహబ్ గారి భూమి, **ఉత్తరం**: శ్రీమతి రాచూరి పద్మ గారి భూమి.

అమ్మ / అయ్యా.
విషయం: మీరు బెంజ్‌సర్కిల్ శాఖ నుండి అనుభవించిన ఋణ సౌకర్యములను ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 13 (2) నోటిసు ప్రకారము - నిరర్థక ఆస్తిగా వర్గీకరించడమైనది.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా **బెంజ్‌సర్కిల్ శాఖ** వారి నుండి పొందిన ఋణమును బకాయి / వడ్డీ / ఇన్‌స్టాల్‌మెంట్ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున **ది. 30-05-2023** తేదిన నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికీ, మీరు బకాయి చెల్లించుటలో విఫలమైనారు. మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. కావున మీ ఖాతాను ఎన్.పి.ఏ (నిరర్థక ఆస్థి) అయ్యింది.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఆర్డినెన్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన ఋణం రాబట్టుటకు + చార్జ్ చేయని వడ్డీ + ఇతర ఛార్జీలు + ముగింపు తేది వరకు జేబు ఖర్చులతో సహా ఈ నోటిసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంక్‌కు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది. మీరు పైన ఉదహరించిన బకాయిని 60 రోజులలో లోపల తిరిగి చెల్లించని యెడల బ్యాంకు వారు సదరు చట్టంలోని అన్ని హక్కులను ఉపయోగించి మరియు అమ్మకము జరిగిన తరువాత పూర్తి బకాయి చెల్లించుటలో విఫలమైన బ్యాంకు వారు కోర్టు ఆఫ్ లా/డెబ్ట్ రికవరి ట్రిబ్యూనల్ ద్వారా మిగిలిన బకాయిని చట్టరిత్యా వసూలు చేయబడును. సదరు చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారము ఈ నోటిసు అందిన నుండి మీరు పైన చెప్పబడిన ఆస్తిని సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు, మరియు లావాదేవిలు జరుపరాదు, సదరు సెక్షన్ నిబంధనల అతిక్రమణ జరిగితే తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు దృష్టిసారించవలసి ఉన్నది.

తేది : 31-05-2023 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBFC | **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ కార్యాలయం : యూనిట్ నెం.103, మొదటి అంతస్తు, సి&బి స్క్వేర్, సంగం కాంప్లెక్స్, చాకల విలేజ్, అంధేరి -కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబయి- 400059.

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(2) ప్రకారం)

ఏదైతే క్రింది సంతకందారులు **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాల ద్వారా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహ రుణగ్రహీతలకు నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది.
రుణగ్రహీతలు/ సహరుణగ్రహీతలు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతలకు/ సహరుణగ్రహీతలకు మరియు సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువపేర్కొన్న అధీకృత అధికారి దిగువ పేర్కొన్న తేదీలపై సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది.
ఇందుమూలంగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలను నిర్వహించొద్దు మరియు లావాదేవీలు జరపదలచిన **ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్** ఛార్జ్‌కు లోబడి ఉంటాయని తెలియజేయనైనది.

రుణగ్రహీతల పేరు మరియు చిరునామా & డిమాండ్ నోటీసు తేదీ	ఆస్తి/(ల) యొక్క వివరణ & స్వాధీనతా తేది	స్వాధీనతా నోటీసులో పేర్కొన్న బకాయిఉన్న మొత్తం
1. చిరంజీవి నిస్సంకి **2. వీరమ్మ నిస్సంకి** ఇ.నెం. 2-221, సాయనగర్, చైతన్యపురి, రంగారెడ్డి, తెలంగాణ, హైదరాబాద్-500060. **డిమాండు నోటీసు తేది:** 14 జులై, 2021 **రుణ నెం.**10600001375DH (PR00685503)	182చ.గ.లు అనగా 152.17 చ.మీ.ల విస్తీర్ణపు అంగలకుదూరు గ్రామం, డోర్‌నెం. 10-144 దగ్గర, సర్వే నెం.డి నెం.89/బి/2బి గల ఆస్తి మొత్తం భాగం. తూర్పు: సానం ప్రభావతి & ఇతరుల కొరకు పాత్‌వే కొరకు ఎన్.వీరమ్మకు ఎడమవైపు 4.06రోడ్డు ప్రక్కన పసుపులేటి లింగయ్య మరియు ఇతరులకు చెందిన సైటు రోడ్డు-47.3అ.లు, దక్షిణం: సానం ప్రభావతికి చెందిన సైటు-33.9అ.లు, పడమర: సలావడి బ్రహ్మణ్‌కు చెందిన సైటు-50.3అ.లు, ఉత్తరం: పంచాయతీ బజార్-33.అ.లు. **స్వాధీనతా తేది:** 07 జూన్, 2023	14 ఫిబ్రవరి, 2023 నాటికి **రూ. 15,26,774/-** (రూపాయలు పదిహేను లక్షల ఇరవైఆరువేల ఏడువందల డెబ్బై నాలుగు మాత్రమే)

సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోవున్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నియమాల క్రింద రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.

ప్రదేశం : గుంటూరు | సం/- (అధీకృత అధికారి)
తేది: 09.06.2023 | ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ లిమిటెడ్

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Home Finance | **నమోదిత కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బంద్రా-కుర్లా కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్), ముంబాయి-400051
కార్పోరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059
శాఖ కార్యాలయం: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002
ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర.సం	రుణప్రీత/సహ-రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	శ్రీనివాస రావు కావూరు (రుణగ్రహీత), కావూరు జ్యోతి (సహ-రుణగ్రహీత), **LHGTR00001423394**	కర్లపాలెం గ్రామం నల్లమోతువారి పాలెం లలిత త్రిపుర సుందరి గుడి వద్ద, 289 గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522111. హద్దులు: ఉత్తరం: హెచ్. ముత్తయ్య యొక్క ఆస్తి, దక్షిణం: ఎమ్. రాంబాబు మరియు వెంకటరావు యొక్క ఆస్తి, తూర్పు : గుర్రాల వెంకయ్య యొక్క ఆస్తి, పడమర: ఐ. వెంకటరావు మరియు శంకర్ దొంక యొక్క ఆస్తి.స్వాధీనతా తేది: 05-జూన్-2023	16-03-2023 Rs. 14,22,084/-	గుంటూరు-బి
2.	యుఎమ్‌వి నాగలింగం (రుణగ్రహీత), ఉప్పలపాటి ఇంద్రాదేవి (సహ-రుణగ్రహీత), **NHTEN00000832918**	డో.నెం. 10 42 2 ప్లాట్ నం.ఇశ్వ 84 అమరావతి ప్లాట్లు విజిటిఎమ్ ఉడా పథకం చెంచుపేట తెనాలి గుంటూరు సర్వే నం.148 1 ఎస్‌సి 39082 గుంటూరు-522202. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.71, దక్షిణం: రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.83, పడమర: ప్లాట్ నం.85. స్వాధీనతా తేది: 05-జూన్-2023	28-05-2021 Rs. 8,94,644/-	గుంటూరు-బి
3.	యుఎమ్‌వి నాగలింగం (రుణగ్రహీత), ఉప్పలపాటి ఇంద్రాదేవి (సహ-రుణగ్రహీత), **NHTEN00000832922**	డో.నెం. 10 42 2 ప్లాట్ నం.ఇశ్వ 84 అమరావతి ప్లాట్లు విజిటిఎమ్ ఉడా పథకం చెంచుపేట తెనాలి గుంటూరు సర్వే నం.148 1 ఎస్‌సి 39082 గుంటూరు-522202. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.71, దక్షిణం: రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.83, పడమర: ప్లాట్ నం.85. స్వాధీనతా తేది: 05-జూన్-2023	28-05-2021 Rs. 8,74,323/-	గుంటూరు-బి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 09 జూన్, 2023 | ఆధీకృత అధికారి,
ప్రదేశం : గుంటూరు | ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్.

MANAPPURAM HOME FINANCE LTD. | **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923KL2010PLC039179
యూనిట్ నం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అందేరి-కుర్ల రోడ్, అందేరి తూర్పు, ముంబాయి 400093, సంప్రదించాల్సిన నం.022-68194000/022-66211000.

డిమాండ్ నోటీసు

ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా దిగువ రుణగ్రహీత/లు కంపెనీ నుండి వారి ద్వారా పొందిన అసలు మరియు రుణ సౌకర్యం యొక్క వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు మరియు రుణాలను నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించడమైనది. వారిచే కంపెనీకి తెలిపిన చివరి చిరునామాలకు సెక్షన్ 13 (2) ఆఫ్ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద వారికి తేదిన నోటీసు జారీ చేయబడింది, దిగువ లెక్కించిన రుణగ్రహీతల సమాచారం యొక్క ప్రయోజనాల కోసం అదనంగా, ఈ పబ్లిక్ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీతలకు తెలియజేయబడుతుంది.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ ఎల్ఎఎన్/శాఖ	సృష్టింబడిన వడ్డీ విషయంలో సెక్యూర్డ్ అస్సెట్ వివరణ	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది & మొత్తం బకాయిలు
1	మల్లీల వాసవి, మల్లీల శేషయ్య/ **MLAP0031005191**/విజయవాడ	ఆర్.ఎస్.నం.110/1ఎ, మూల్యాంకనం నం.215, డో.నం.2-15, పినపాక పంచాయతీ జి. కొండూరు మండలం, పి.ఓ.పినపాక, కృష్ణ ఆంధ్రప్రదేశ్, పిన్-521228.	17-05-2023	23-05-2023 & Rs.474982/-

పై రుణగ్రహీత/లు సలహా ఏమనగా నోటీసు **U/s.** 13(2) జారీచేసిన తేది నుండి 60 రోజులలోగా మొత్తం బకాయిలు చెల్లించవలెను, విఫలమైనయెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న తేదిన నోటీసు **U/s.** 13(2) యొక్క జారీ తేది నుండి 60 రోజులు దాటిన తరువాత తదుపరి చర్యలు తీసుకొనబడును.

తేది: 09.06.2023 | సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ | మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

భౌతిక స్వాధీనత నోటీసు

ICICI Home Finance | **నమోదిత కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబాయి-400051.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్స్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబాయి-400059
శాఖ కార్యాలయం: సుప్రియ టవర్స్, 1వ అంతస్తు, డో.నం.5-37-155, 4/15 బ్రాడీపేట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002
ఏదైతే
దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్నీ హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ)	శాఖ పేరు
1.	ఎపనగండ్ల వెంకట పద్మ (రుణగ్రహీత), ఎపనగండ్ల బాల సాయిదులు (సహ-రుణగ్రహీత) **LHGTR00001379605**	ఎఫ్ నం.123 డో.నం.366 జనచైతన్య హ్యాపీ హోమ్స్ ఇ బ్లాక్ పెద్దపలకలూరు గుంటూరు 366 గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522009. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్	10-10-2022 Rs. 27,18,042/-	గుంటూరు-బి.
2.	ఎపనగండ్ల వెంకట పద్మ (రుణగ్రహీత), ఎపనగండ్ల బాల సాయిదులు (సహ-రుణగ్రహీత) **LHGTR00001392465**	ఎఫ్ నం.123 డో.నం.366 జనచైతన్య హ్యాపీ హోమ్స్ ఇ బ్లాక్ పెద్దపలకలూరు గుంటూరు 366 గుంటూరు ఆంధ్రప్రదేశ్ 522009. హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్	10-10-2022 Rs. 1,06,720/-	గుంటూరు-బి.

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది: 09 జూన్, 2023 | ఆధీకృత అధికారి
ప్రదేశం: గుంటూరు | ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం : సాధన హౌస్, 4 వ అంతస్తు, మహీంద్రా టవర్స్, పి.కె. కుర్నే చౌక్, వర్లి, ముంబాయి, మహారాష్ట్ర-400018
రీజినల్ కార్యాలయం మరియు బ్రాంచ్ కార్యాలయం : ఇంటి నెం.54-1/2డి, 4 వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్.హెచ్-5వ రోడ్, విజయవాడ-520008.

స్థిరాస్తి 15 రోజుల వేలం కమ్ అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్ స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు -2002 యొక్క 13 (4) విభాగం తోపాటు (ఇప్పటి నుంచి SARFAESI చట్టంగా పరిగణిస్తారు) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్ మెంట్) రూల్స్ -2002 యొక్క రూలు నెం. 8 మరియు 9 (ఇప్పటి నుంచి "రూల్సు"గా పరిగణిస్తారు) పరిధిలో సంక్రమించిన అధికారాలతో మెసర్స్ మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుంచి" MRHFL" గా పరిగణిస్తారు) సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారిగా రుణ బకాయిలు రాబట్టు నిమిత్తం SARFAESI చట్టం 13 (4) విభాగం క్రింద సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీన పరచుకున్న ఈ దిగువ వివరించిన సెక్యూర్డ్ ఆస్తి (స్థిర ఆస్తి) **"ఎక్కడ ఉన్నది అక్కడ పద్ధతి"** మరియు **"ఏమి ఉంటే అది పద్ధతి"** పైన విక్రయించుటకు నిర్ణయించినారని యావన్మంది ప్రజానీకమునకు మరియు సంబంధిత రుణగ్రహీతలు / సహ రుణగ్రహీతలు /తనఖాదారులు/ హామీదారులు వారి ప్రతినిధులు, దిగువ వివరించిన వారితో సహా సంబంధితులు అందరికి తెలియచేయడమైనది.

రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) &చిరునామా	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తము	స్థిర ఆస్తి వివరణ	రిజర్వు ధర / ధరావతు / బిడ్ పెంపుదల మొత్తం	ఆస్తి తనిఖీ తేది & సమయం	వేలం తేది & సమయం & ప్రదేశం
(లోను అకౌంట్ నెం **XSEMV-JW00531957** విజయవాడ బ్రాంచి) 1. **శ్రీ సురేష్ రెడ్డి** (రుణగ్రహీత) 2. **సంగమేశ్వరరావు రెడ్డి** (సహ-రుణగ్రహీత) డోర్ నెం.1-28, R.S నెం.121/6, ఫ్లాట్ నెం. FF2, మొదటి అంతస్తు, విజయదుర్గా రెసిడెన్సి, బల్లెంవారి వీధి రామవరప్పాడు గ్రామ పంచాయతీ, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్-520002. మరియు డోర్ నెం.30-29-4B, చుట్టుగుంట, 4వ వీధి, ఓల్డ్ ఎంప్లాయిమెంట్ వీధి, విజయవాడ అర్బన్, ఆంధ్ర ప్రదేశ్-5200013	01.07.2022 **రూ.13,18,191/-** 05.06.2022 నాటికి బాకీ 05.06.2022 నాటి నుండి వడ్డీ మరియు ఖర్చులు మొదలైనవి.	**'ఎ' షెడ్యూలు** కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు జిల్లా రిజిస్ట్రారు వారి పరిధి.గుణదల ఎస్ఆర్ఒ, విజయవాడ రూరల్ మండలం, రామవర ప్పాడు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన రామవరప్పాడు గ్రామ ఆర్.ఎస్. నెం.121/6 దాఖలా 100 చ.గ.లు సంపూర్ణమైన ఆస్థికి సరిహద్దులు: **తూర్పు :** దాసరి చినలక్ష్మయ్య గారి ఆస్థి, **దక్షిణం :**4 అ.లు వెడల్పు గల బజారు, **పడమర :** దాసరి సాంబశివరావు గారి ఆస్థి, **ఉత్తరం :** తుమ్మల కోటేశ్వర రావు గారి ఆస్థి ఈ హద్దుల మధ్యనున్న 100 చ.గజాలు లేదా 83.61 చ.మీటర్లు విస్తీర్ణపు స్థలం నందు అనిర్దిష్టపు జాయింట్ హక్కు అనగా 13 చ.గజాలు లేదా 10.86 చ.మీటర్లు స్థలం మరియు **'బి' షెడ్యూలు** సదరు పై ఎ- షెడ్యూలు దాఖలా మొత్తం స్థలములో నిర్మించబడిన విజయదుర్గ రెసిడెన్సీ అను పేరు గల గ్రూప్ హౌస్ నందలి ఫస్టు ఫ్లోరులోని ఫ్లాట్ నెం.F.F.2 కు సంపూర్ణ ఆస్థి సరిహద్దులు : **తూర్పు :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** F.F.1 దాఖలా ఆస్థి, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఓపెన్ టు స్కై ఈ హద్దుల మధ్య గల సుమారు 350 చ.అ.లు ప్లింతేరియా గల ఫ్లాటు, 70 చ.అ.లు కామన్ ఏరియా, 25 చ.అ.లు టూ వీలర్ పార్కింగ్‌తో సహా గల ఫ్లాటు. సదరు ఫ్లాటుకు సంబంధించిన యావద్విశిష్ట కలప వగైరా సామాను సహా, అందలి ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్, సదరు గృహ సముదా యమునకు సంబంధించిన కామన్ ఏరియాస్ మరియు కామన్ ఫెసిలిటీస్ అనగా మెట్లు. వాటర్, డ్రైనేజి వగైరాలలో జాయింటు వాడకపు హక్కులతో సహా మాకు గల యావత్తు ఈజ్మెంట్ హక్కులు.	**రూ.10,23,500/-** **రూ.1,02,350/-** **రూ. 10,000/-**	**09/06/2023 నుండి 20/06/2023** వరకు ఉ.గం.10.00 నుండి సా.గం 5.30 వరకు	**27/06/2023** ఉ.గం 10:30 నుండి సా.గం 5:30 వరకు M/s. మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి నెం.54-1/2డి, 4 వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్. హెచ్-5వ రోడ్, విజయవాడ-520008.

నియమ నిబంధనలు :

(1) వేలంలో పాల్గొనదలచిన బిడ్డర్స్ ఆస్తి యొక్క రిజర్వు ధరలో పది శాతం (10%) ధరావతు (EMD) మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున "డిమాండ్ డ్రాఫ్ట్" రూపంలో విజయవాడ వద్ద చెల్లునట్లు **21.06.2023న మ.గం.2.30** వరకు లేదా ఆలోగా చెల్లించవలెను. **(2)** ఆసక్తి కల బిడ్డర్స్ ఆస్తి/ఆస్తులు గురించి తనిఖీ చేసుకోవలెను మరియు వారు సంతృప్తి చెందవలెను మరియు ఆస్తి తనిఖీ గురించి మరియు ఆస్తికి సంబంధించిన డాక్యుమెంట్లు పరిశీలన నిమిత్తం బ్రాంచి మేనేజర్లు (సాద రమణ – అధీకృత అధికారి కమ్ టెరటరి మేనేజర్, సెల్ నెం.9642221444, T. శ్యామ్ కుమార్-బ్రాంచి మేనేజర్, సెల్ నెం : 9700108195, వై. భాను ప్రకాష్-బ్రాంచి మేనేజర్, సెల్ నెం.6281621113, Ch. క్రాంతి, బ్రాంచి మేనేజర్, సెల్ నెం.7095212111, N. అనిల్, లీగల్ మేనేజర్, సెల్ నెం.9291632239) ఉ.గం.10.00 నుండి సా.గం.4.00 మధ్య వారిని సంప్రదించవచ్చును. **(3)** గెలుపొందిన బిడ్డరు బిడ్ మొత్తములో ఇరవై అయిదు శాతం (25%) (EMD తగ్గించి) అదే రోజున వెంటనే లేదా మరుసటి పనిదినం మించకుండా ఎలా అయితే అలా తప్పక చెల్లించాలి. మరియు అతని పేరున అమ్మకం ఖాయం అయిన తర్వాత EMD ఇరవై అయిదు శాతం (25%) పైన సూచించినట్లుగా బిడ్ మొత్తమునకు వెంటనే సర్దుబాటు చేయబడుతుంది. పైన తెలిపినట్లుగా బిడ్ మొత్తములో ఇరవై అయిదు శాతం (25%) చెల్లించుటలో విఫలమైతే, EMD స్వాధీనపరచు కోబడుతుంది, మరియు ఆస్తి తిరిగి అమ్మకం చేయబడుతుంది. **(4)** గెలుపొందిన బిడ్డర్ బిడ్ మొత్తములో మిగిలిన మొత్తము డెబ్బై అయిదు శాతం (75%) అమ్మకం జరిగిన 15 రోజులు లోగా లేదా అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటర్ వారిచే వారి విచక్షణాధికారంతో లిఖిత పూర్వకంగా అంగీకరించినచో పొడిగించిన కాలం లోగా చెల్లించాలి. నిర్ణీత కాలపరిమితి లోగా డిపాజిట్ మొత్తము చెల్లించుటలో విఫలమైతే, డిఫాల్టర్ పర్చేజర్ యొక్క సబ్-రూలు **(5)** ప్రకారం డిపాజిట్ స్వాధీనం చేసుకోబడుతుంది, అతనికి/ఆమెకు విక్రయించిన ఆస్తి పైన లేదా అందలి ఏదైన భాగం పైన ఎలాటి క్లెయిమ్ ఉండదు. (5) SARFAESI చట్టం పరిధిలో పాల్గొనుటకు డిపాజిట్ చేసిన ఏ సొమ్ము మొత్తమునకు వడ్డీ చెల్లింపు ఉండదు. **(6)** అధీకృత అధికారి వారికి తెలిసినంత వరకు సదరు ఆస్తి పై ఎలాంటి ఎంక్రెంబ్రెంసెస్ లేవు. బ్యాంకు వారికి తెలియని ప్రస్తుత మరియు భవిష్యత్తు ఎంక్రెంబ్రెంసెస్ లతోటి ఆస్తి/హక్కులు విక్రయించబడతాయి. అందువలన తమ బిడ్ దాఖలు చేయుటకు ముందుగా ఆస్తికి సంబంధించి ఎంక్రెంబ్రెంసెస్/క్లెయిమ్స్/ హక్కు/బకాయిలు ఉన్నవేమో తెలుసుకొనుటకు స్వంత విచారణ చేసుకోవలసినదిగా పాల్గొనగోరు బిడ్డర్స్ నకు సూచించడమైనది. **(7)** అమ్మకపు ఆస్తి/ఆస్తులు నకు సంబంధించిన ఏదైన చార్జి, హక్కు ఎంక్రెంబ్రెంసెస్ ఆస్తి పన్ను లేదా ఏదైన ఇతర బకాయిలు ప్రభుత్వం లేదా ఏదైన ఇతర సంస్థకు చెల్లించవలసిన వాటికి అధీకృతఅధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ బాధ్యత వహించరు. **(8)** గెలుపొందిన బిడ్డర్ చట్ట ప్రకారం వర్తించు రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటి వగైరా వంటి కన్వేయన్స్ లు భరించాలి. **(9)** ఎలాంటి కారణములు చూపకుండా అమ్మకం ను అంగీకరించుటకు/తిరస్కరించుటకు/వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు మరియు ఎలాంటి కారణములు చూపకుండా అమ్మకం నియమ నిబంధనలు మార్పు చేయుటకు అధీకృత అధికారి హక్కు కలిగి ఉన్నారు. **(10)** ఆస్తి/ఆస్తులు పైన నిర్ధారించిన రిజర్వు ధర కంటే తక్కువకు విక్రయించరు. **(11)** ఆస్తి/ఆస్తులు **"ఎక్కడ ఉన్నవి అక్కడ" "ఏమి ఉంటే అవి"** మరియు **"అక్కడ ఏమి ఉంటే అవి"** పద్ధతి పైన వేలం వేస్తారు. **(12)** పైన వివరించిన స్థిర ఆస్తి/ఆస్తులు అధీకృత అధికారి వారిచే భౌతికంగా స్వాధీన పరచుకున్నవి, వేలంలో కొనుగోలు చేసిన కొనుగోలుదారునికి ఆయనే అందచేస్తారు. **(13)** ఆసక్తి కల బిడ్డర్ వేలం లో పాల్గొను సమయం లో గుర్తింపునకు ఏదైన ఒక రుజువు అనగా ఆధార్ కార్డ్, పాస్ పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు, రేషన్ కార్డ్, ఓటరు ఐ.డి కార్డ్, పాన్ కార్డ్ వగైరా కలిగి ఉండాలి. **(14)** నియమావళి ప్రకారం చెల్లింపు చేసిన కొనుగోలుదారు/విజయము పొందిన బిడ్డరు పేరున మాత్రమే సేల్ సర్టిఫికేట్ జారీచేయబడుతుంది మరియు మరే ఇతర పేరున జారీచేయబడదు. సేల్ సర్టిఫికేట్ నిర్వర్తించుటకు అవసరమైన అన్ని స్టాంపు డ్యూటి, రిజిస్ట్రేషన్ చార్జీలు మరియు అన్ని ఇతర సంబంధిత ఫీజులు, సుంకాలు పన్నులు వగైరా కొనుగోలుదారే భరించవలెను. **(15)** సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు -2002 పరిధిలోని నియమాలు/షరతులు/నిర్ధారించిన వాటికి లోబడి అమ్మకం ఉంటుంది. **(16)** గెలుపొందిన బిడ్డరు/కొనుగోలుదారు 1961 ఆదాయపన్ను చట్టం సెక్షన్ 19(1-ఎ) ప్రకారం అమ్మకం వసూలు పైన TDS 1% మినహాయించి & దానిని ఫారం- 26 QB చలాను ద్వారా చెల్లించాలి మరియు TDS యొక్క ఒరిజినల్ రశీదును MRHFL వారికి దాఖలు చేయాలి. **(17)** చట్టం యొక్క 13వ విభాగం ఉప విభాగం (8) పరిధిలో సెక్యూర్డ్ఆస్తులు విడిపించుకొనుటకు తగిన సమయం అందుబాటులో ఉంటుందని రుణగ్రహీతకు తెలియచేయటమైనది. **(18)** అమ్మకం ప్రకటన వెబ్ సైట్ **www.mahindrahomefinance.com** నందు అప్ లోడ్/ప్రచురించుట చేయటమైనది. ఇతర వివరాలు కొరకు పైన తెలిపిన బ్రాంచి ఆఫీసు చిరునామా వద్ద టెరటరి మేనేజర్ / అధీకృత అధికారి మరియు బ్రాంచి మేనేజర్ వారిని సంప్రదించండి.

ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి
తేది: 09-06-2023 | మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

'ఉక్కు' పరిరక్షణ పోరాటంలో కలిసిరండి

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖపట్నం)

దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించుకునేందుకు జరుగుతున్న పోరాటంలో ఉక్కు ఉద్యోగులు, నిర్వాసితులు, వారి కుటుంబాలు భాగస్వాములై ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిసిహెచ్.వెంకటేశ్వరరావు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారానికి 847వ రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ ఆర్‌ఎంహెచ్‌పి, ఎసిఎస్, హెచ్‌ఆర్ విభాగాల ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, పూర్తి సామర్థ్యంతో నడిచేలా చర్యలు చేపట్టాలని కోరారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరించాలని చూసేవారికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. రాజమండ్రి విజ్జేశ్వరం పవర్ ప్లాంట్ నుంచి కార్మిక సంఘాల నాయకులు ఎం.కరీముల్లా, ఎం.భద్రరావు, కె.శ్రీనివాసరావులు దీక్షా శిబిరం వద్దకు వచ్చి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల పోరాటానికి తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు జె.రామకృష్ణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్‌రావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మున్సిపల్ జాతా ముగింపు సభలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు

రాష్ట్రంలో ఏళ్ల తరబడి కనీసవేతనాలకు నోచుకోకుండా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అనుబంధ సంఘం అయిన ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గత నెల 31న రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన జాతా గురువారం ముగిసింది. ఈ సందర్భంగా విజయవాడలోని ఎంబివికెలో సభ జరిగింది. ఈ సభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణ్‌రావు మాట్లాడారు. మున్సిపల్ పట్టణాలు, నగరాలు విస్తరణ మేరకు కార్మికుల నియమకాలను చేపట్టాలన్నారు. అలాగే మున్సిపాల్టీల్లోని పర్మినెంట్ కార్మికులకు సిపియస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యం కాపాడేందుకు పని చేస్తున్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చేస్తున్న పోరాటాలకు పిడిఎఫ్‌గా సంపూర్ణ మద్దతు వుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ కరోనా సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున కషి చేశారని తెలిపారు.

మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరించి పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కోవిడ్ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రూ.20 వేల కోట్లు కేటాయించామని ఘనంగా ప్రకటించారని ఆచరణలో ఆ నిధులను కార్పొరేట్ కంపెనీల కు దోచిపెట్టారు తప్ప దేశంలోని సాధారణ ప్రజలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. మున్సిపల్ కార్మికులు చేసే పోరాటాలకు సిఐటియు అనుబంధ సంఘాల మద్దతు వుంటుందని తెలిపారు. సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కార్మికులు చేసే పోరాటాలు విజయవంతం కావాలంటే కార్మికులు మరింత సంఘటితం కావాలని కోరారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత 9 రోజులుగా నిర్వహించిన ప్రచార జాతాలో పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారని తెలిపారు. ఈ జాతా రాష్ట్రవ్యాప్తంగా వున్న మున్సిపల్ కార్మికులను ఐక్యం చేస్తూ భవిష్యత్తు పోరాటాలకు సమాయత్తం చేసిందన్నారు.

2002 సంవత్సరంలో టిడిపి ప్రభుత్వం కాంట్రాక్టు వ్యవస్థలో ఉన్న మున్సిపల్ కార్మికులను అవుట్సోర్సింగ్‌లోకి మార్చి తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. నాడు చంద్రబాబు నాయుడు మొత్తం మున్సిపల్ కార్మికులను కంపెనీ కార్మికులుగా మార్చేందుకు 279 జీఓను తెస్తే నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆప్కాస్‌తో మరిన్ని సమస్యలను సృష్టించారని తెలిపారు. మున్సిపల్ కార్మికులను ఉద్యోగులు అని నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింప చేయకుండా చర్యలు తీసుకోవడం తగదని అన్నారు. ప్రభుత్వ రికార్డుల్లో ఉద్యోగి అని నమోదు చేసి ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల స్పందించకపోతే పెద్దఎత్తున ఉద్యమించాలని అన్నారు. ఈ సభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు, శ్రామికమహిళ రాష్ట్ర కన్వీనర్ కె ధనలక్ష్మి, రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వివిఎల్ నరసింహులు, ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కెఎస్ కోటేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

దక్షిణమధ్య రైల్వే

మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

ఇ-టెండర్ నోటీసు ఆహ్వానం (https://ireps.gov.in ద్వారా)

PUB/0601

భారత రాష్ట్రపతి తరపున సిఇ/సి/పిఅండ్ఎస్/ఎస్‌సి, సిఇ/సి-/ఎస్‌సి అండ్ సిఇ/సి-వి/ఎస్‌సి (క్ర.సం.3 నుండి 5) కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్, ఎస్.సి. రైల్వే, సికింద్రాబాద్, వరుసగా క్రింద పేర్కొన్న పనుల కొరకు ఇ-టెండర్‌లు ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1. నిట్ నం.: 24-సిఎఓ-సి-ఎస్‌సి-2023, తేది: 24/05/2023, పని పేరు: ఎస్‌సిఆర్ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ : మనోహరాబాద్ మరియు కొత్తపల్లి స్టేషన్ల మధ్య కొత్త బిజి లైన్ నిర్మాణం - ప్రతిపాదిత మనోహరాబాద్-కొత్తపల్లి కొత్త బిజి లైన్‌కు సంబంధించి పిడిపిఎల్-ఎన్‌జెడ్‌బి బిజి సింగిల్ లైన్‌లో ప్రతిపాదిత క్రాసింగ్ స్టేషన్‌గా ప్రస్తుత కొత్తపల్లి స్టేషన్ యార్డ్‌కు సవరణలు ప్రతిపాదించబడ్డాయి. 1) ఐఆర్ఎస్ జిఇ: 0004 స్పెసిఫికేషన్‌లకు దుప్పట్లు వేయడం, మైనర్ వంతెనలు, మేజర్ బ్రిడ్జ్ ఆర్‌యుబిల నిర్మాణం, ఆర్‌యుబి స్థానాల్లో ఎత్తు గేజ్‌ల ఏర్పాటు మరియు కొత్తపల్లి స్టేషన్ యార్డ్‌లో వంతెన రక్షణ పనులు మొదలైన వాటితో సహా నిర్మాణంలో ఎర్త్‌వర్క్ 2) కొత్తపల్లి స్టేషన్ యార్డులో బిజి ట్రాక్‌ను వేయడం మరియు లింక్ చేయడం, పాయింట్‌లు మరియు క్రాసింగ్‌ల అసెంబ్లింగ్ మరియు ఇన్‌సర్ట్ చేయడం, పట్టాల వెల్డింగ్, విడదీసే పనులు, బ్యాలస్ట్ సరఫరా, బ్యాలస్ట్ రవాణా, లీడింగ్ మరియు డంపింగ్ స్టోన్ బ్యాలస్ట్ మరియు ఇతర ఇతర పి.వే పనుల అమలు. మరియు 3) కొత్తపల్లి స్టేషన్‌లో సిహెచ్: 147600.00 (ఎమ్‌ఓబి జెఎన్. నుండి) / సిహెచ్: 43450.00ఎ (పిడిపిఎల్ జెఎన్. నుండి) ఆర్‌బిజిఇ, హెచ్‌ఎల్ ప్యాసింజర్ ప్లాట్‌ఫారమ్ మరియు ఆర్‌ఎల్ గూడ్స్ ప్లాట్‌ఫారమ్‌లు, సిఓపి, గూడ్స్ షెడ్‌లతో స్టేషన్ భవనం నిర్మాణంతో సహా కొత్త స్టేషన్ భవనం ప్రతిపాదిత , సర్క్యులేటింగ్ ఏరియా, అప్రోచ్ రోడ్లు (ప్రధాన ద్వారం మరియు వస్తువుల ప్లాట్‌ఫారమ్ వైపు), సిజిఎస్‌ఆర్ కార్యాలయ గది, ఇప్పటికే ఉన్న హాల్ట్ స్టేషన్ భవనం, ఇప్పటికే ఉన్న హెచ్‌ఎల్ ప్లాట్‌ఫారమ్ మరియు ఇతర కనెక్ట్ చేయబడిన పనులు. సుమారు ఖరీదు: రూ.68,73,36,308.71/-, ఇఎమ్‌డి : రూ.35,86,700.00/-, పూర్తి కాలం: 18 (పద్దెనిమిది) నెలలు, ప్రారంభ తేది: 03.07.2023, 15.00గం.

క్ర.సం.: 2, నిట్ నం.: 25-సిఎఓ-సి-ఎస్‌సి-2023, తేది: 31.05.2023, పని పేరు: ఎస్‌సిఆర్ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్ : సికింద్రాబాద్ డివిజన్-కరీంనగర్ - హసన్‌పర్తి రోడ్ కొత్త బిజి లైన్ (61.80 కి.మీ) కోసం ప్రతిపాదిత తుది లొకేషన్ సర్వే - అలైన్‌మెంట్ ఫిక్స్ చేయడం, సెంటర్ లైన్ పెగ్గింగ్, లెవెల్స్ టేకింగ్, సర్వే నెంబర్ల వారీగా భూమి అవసరాలను ఖరారు చేయడం, భూసార పరిశోధనలు, బోరు రంధ్రాలు వేయడం ద్వారా వంతెనల కోసం జియోలాజికల్ పరిశోధనలు, సేకరణ నమూనాలు, అన్ని ప్రతిపాదిత వంతెనలకు నీటి మార్గ ఆవశ్యకతను లెక్కించడం మరియు వంతెనలు, స్టేషన్ యార్డులు, ప్రాజెక్ట్ షీట్‌ల కోసం జిఎడిల తయారీ మరియు వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదిక మొదలైన వాటితో సహా వివరణాత్మక అంచనాను తయారు చేయడం మరియు ఎల్ఐడిఎఆర్ టెక్నాలజీని ఉపయోగించి అన్ని ఇతర అనుసంధానిత డ్రాయింగ్‌లు మొదలైనవి. అంచనా ఖరీదు: రూ.1,36,30,088.62/-, ఇఎమ్‌డి : రూ.2,18,200.00/-, పూర్తి కాలం: 03 (మూడు) నెలలు. ప్రారంభ తేది: 22.06.2023, 15.00 గం.

క్ర.సం.: 3 నిట్ నం.: 26-సిఎఓ-సి-ఎస్‌సి-2023, తేది: 01.06.2023, పని పేరు: సౌత్ సెంట్రల్ రైల్వే-కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్-గుంతకల్లు డివిజన్-కృష్ణ- దేవరకద్ర సెక్షన్- కనెక్టింగ్ ట్రాక్ యొక్క ప్రతిపాదిత లేయింగ్ ఉదా. ఇసుక మూపురం @ కి.మీ.589.554 నుండి ఉదా. బఫర్ స్టాప్ @ 590.075 కి.మీ. కృష్ణా యార్డ్‌లో పూర్తి ఎర్త్ వర్క్, కరకట్ట/కట్టింగ్, ఆర్‌డిఎస్‌ఓ జిఇ-0004 ప్రకారం బ్లాంకెటింగ్ లేయర్‌తో 2 సంఖ్యలను విస్తరిస్తుంది. చిన్న వంతెనలు (బిఆర్.నం.1124 @ సిహెచ్:589600.90 మరియు బిఆర్. నం.1125 @ సిహెచ్: 589843.30) ఆర్‌సిసి బాక్స్‌తో, ఒక ఎస్ అండ్ టి గంప్టీ @ సిహెచ్:589729.10 మీ. నిర్మాణం, ట్రాక్స్ 760 మీ యాప్‌ని వేయడం మరియు లింక్ చేయడం మరియు రైల్వే సరిహద్దు వెంట 200 మీ (సుమారుగా) పొడవుతో రిటైనింగ్ వాల్ నిర్మాణం మరియు కృష్ణా మరియు మాగనూర్ స్టేషన్ల యొక్క ఇతర పనులు. అంచనా ఖరీదు: రూ.3,52,34,087.98/-, ఇఎమ్‌డి : రూ.3,26,200.00/-, పూర్తి కాలం: 06 (ఆరు) నెలలు. ప్రారంభ తేది: 23.06.2023, 15.00 గం.

క్ర.సం.: 4, నిట్ నం.: పిఎమ్ఎస్-02-సిఎఓ-సి-ఎస్‌సి-2023, తేది: 31.05.2023, పని పేరు: దక్షిణ మధ్య రైల్వేలోని నాందేడ్ డివిజన్‌లోని ఔరంగాబాద్‌లోని రైల్వే స్టేషన్‌ను మేజర్ అప్‌గ్రేడ్ చేయడానికి ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సేవలను అందించడానికి అథారిటీ ఇంజనీర్ నియామకం. అంచనా ఖరీదు: రూ.3,14,71,430.00/-, ఇఎమ్‌డి : రూ.3,07,400.00/-, పూర్తి కాలం: 30 (ముప్పై) నెలలు. ప్రారంభ తేది: 17.07.2023, 15.00 గం.

క్ర.సం.: 5, నిట్ నం.: పిఎమ్ఎస్-03-సిఎఓ-సి-ఎస్‌సి-2023, తేది: 01.06.2023, పని పేరు: దక్షిణ మధ్య రైల్వేలోని నాందేడ్ డివిజన్‌లోని జాల్నా వద్ద రైల్వే స్టేషన్ యొక్క మేజర్ అప్-గ్రేడేషన్ కోసం ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ సేవలను అందించడానికి అథారిటీ ఇంజనీర్ నియామకం. అంచనా ఖరీదు: రూ.2,30,80,370.00/-, ఇఎమ్‌డి : రూ.2,65,400.00/-, పూర్తి కాలం: 30 (ముప్పై) నెలలు. ప్రారంభ తేది: 17.07.2023, 15.00 గం.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ https://ireps.gov.in లాగిన్ అవ్వండి.
2. టెండర్లు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు టెండర్ వ్యవధి కాలం ముగింపుకు పదిహేను రోజుల ముందు సమర్పించాలి.
3. ఏదైనా సవరణ కొరకు (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) టెండర్ సమర్పణ కాలం ప్రారంభం వరకు టెండరర్లు చూసుకోవాలి.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కన్‌స్ట్రక్షన్, సికింద్రాబాద్.

విద్యుత్ రంగాన్ని ముంచిన జగన్

- టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఎం జగన్ స్వార్థ నిర్ణయాలు వల్ల విద్యుత్ రంగాన్ని, ప్రజల్ని నిండా ముంచాయని టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ విమర్శించారు. తన అసమర్థత, కమీషన్ల కక్కుర్తి కోసం, అధిక ధరకు తన వాళ్ల సంస్థల నుంచి సిఎం విద్యుత్ కొంటున్నారని విమర్శించారు. జూమ్ ద్వారా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు రాష్ట్రంలో ఒక్కో కుటుంబం ఎంత విద్యుత్ చార్జీలు చెల్లించింది, నాలుగేళ్ల నుంచి ఎంత చెల్లిస్తోందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమం కంటే విద్యుత్ చార్జీల రూపంలో ప్రజల నుంచి దోచుకుంటున్నదే ఎక్కువ అని పేర్కొన్నారు. ట్రూఅప్ ఛార్జీలు, ఇంధన సర్‌ఛార్జీలంటూ రకరకాల పేర్లతో నేరుగా యూనిట్ ధరలు పెంచకుండా సామాన్యుల్ని దోచుకుంటున్నారని తెలిపారు.

మంత్రివర్గ సమావేశం నిర్ణయాలు ముఖ్యమంత్రి దోపిడీ ఆలోచనలకు ప్రతి రూపాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. తమకు మిగిలిన 9 నెలల్లో దొరికినంత దోచుకోండి అనేలా సిఎం, మంత్రివర్గ నిర్ణయాలు ఉన్నాయని ఆరోపించారు. 63 నిర్ణయాల్లో 23 భూములకు సంబంధించినవే అని, ప్రజల సమస్యలు లేవని తెలిపారు. చిత్తూరు డెయిరీని అమూల్ పరం చేయడం క్విడ్ ప్రోకోనే అని విమర్శించారు. గుజరాత్ సంస్థ అమూల్‌ను అనేక రాష్ట్రాలు తిరస్కరిసున్నాయని తెలిపారు. రాష్ట్రప్రభుత్వం మాత్రం రూ.5వేల కోట్ల ప్రజల సొమ్ముని కట్టబెట్టి మరీ రాష్ట్రంలోని పాడిపరిశ్రమను నాశనం చేయడానికి సిద్ధమైందని విమర్శించారు. వైసిపి ఎంపి విజయసాయిరెడ్డికి ఆ పార్టీలో ఉనికి సమస్య మొదలైనట్లు ఉందని మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. చాలా రోజుల తరువాత పార్టీ కార్యాలయానికి వెళ్లిన సాయిరెడ్డి టిడిపి మ్యానిఫెస్టోపై విమర్శలు చేసి జగన్ దృష్టిలో పడేందుకు నానా పాట్లు పడుతున్నారని విమర్శించారు.

దళితుల అసైన్డ్ భూముల్లో నరసాపురం వైసిపి ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు అక్రమ మట్టి తవ్వకాలు జరిపారని జాతీయ ఎస్సి కమిషన్‌కు టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య లేఖ రాశారు.

రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలు

- లోకేష్‌కు ముప్పు ఉంది
- గవర్నర్‌కు టిడిపి నేతల ఫిర్యాదు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి అధికారంలో వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని టిడిపి నేతలు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు, శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఎ షరీఫ్, పొలిట్ బ్యూరోసభ్యులు నక్కా ఆనంద్‌బాబు, కొల్లు రవీంద్రలు గురువారం రాజ్‌భవన్‌లో గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ,బిసి, మైనార్టీ వర్గాలపై నాలుగేళ్లల్లో జరిగిన దాడులు ఎప్పుడూ జరగలేదన్నారు. వీటిపై విచారణ జరపమని గవర్నర్‌ను కోరామన్నారు. తమ పార్టీ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టినప్పటి నుంచి ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తోందని విమర్శించారు. లోకేష్‌కు యాత్రలో కోడిగుడ్లు విసిరారని, అతనికి ప్రాణహాని ఉందని చెప్పారు. యాత్రకు పటిష్టభద్రత కల్పించాలని లేఖలు రాసినా స్పందన లేదన్నారు. 2016లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 22 మంది మావోయిస్టులు చనిపోయిన సందర్భంలో చంద్రబాబు, లోకేష్‌పై దాడులు చేస్తామని మావోయిస్టులు బహిరంగంగా చెప్పారని తెలిపారు. రాయలసీమలో కొంతమంది రౌడీలు లోకేష్‌ను అంతమొందిస్తామంటూ మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. టిడిపి కార్యక్రమాలు జరిగే చోట వైసిపి ఫ్లెక్సీలు కట్టి కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. లోకేష్‌కు ఏం జరిగినా జగన్‌దే బాధ్యత వహించాలని తెలిపారు. ఎంఎ షరీఫ్ మాట్లాడుతూ మైనార్టీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. 2019 నుంచి ఇప్పటి వరకు ముస్లింలపై జరిగిన దాడుల్ని గవర్నర్‌కు వివరించామని చెప్పారు. వీటిపై విచారణ జరిపి చర్యలు చేపడతామని గవర్నర్ హామీ ఇచ్చారని వెల్లడించారు.

జిపిఎ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయాల్సిందే : హైకోర్టు

ప్రజాశక్తి, అమరావతి

ఆదాయపు పన్ను చెల్లించలేని పేర్కొంటూ జిపిఎ హోల్డర్ పేరిట ఉన్న ఇతరుల ఆస్తులను ఆదాయపు పన్ను శాఖ జప్తు చేస్తూ ఆ శాఖ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు సదరు ఆస్తిని రిజిస్ట్రేషన్ శాఖ రిజిస్ట్రేషన్ చేయకపోవడం సరికాదని హైకోర్టు తేల్చింది. ఆ ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయడానికి రిజిస్ట్రేషన్ అధికారులు నిరాకరించడాన్ని తప్పుపట్టింది. జీపీఏ హోల్డర్ ఆదాయ పన్ను ఎగవేశారన్న కారణంతో అసలు యజమానికి చెందిన ఆస్తిని రిజిస్ట్రేషన్ చేయడానికి నిరాకరించడం చట్ట వ్యతిరేకమంటూ జస్టిస్ వి.సుజాత ఇటీవల తీర్పు చెప్పారు.. పిటిషనర్లు సమర్పించిన డాక్యుమెంట్లను విడుదల చేయాలని విశాఖపట్నం, సబ్బవరం జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌ను ఆదేశించారు.

విశాఖపట్నం జిల్లా,పెదగంట్యాడకు చెందిన జానపరెడ్డి వెంకట భారతికి అనకాపల్లి జిల్లా, రేబాక గ్రామంలో 2.50 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి వ్యవహారాల పర్యవేక్షణకు మర్రిపాలెంకు చెందిన ఉధయ భాస్కరరావుకు వెంకట భారతి జీపీఏ ఇచ్చారు. ఆ భూమిలో 5402 చదరపు గజాలను మల్లమ్మకు, 3418 చదరపు గజాల స్థలాన్ని కోడూరు రూపకు 2014 సెప్టెంబర్‌లో జీపీఏ హోల్డర్ ద్వారా వెంకట భారతి అమ్మేశారు. వీటికి చెందిన డాక్యుమెంట్స్ సబ్‌రిజిస్ట్రార్ ఇవ్వడం లేదని వారిద్దరూ పోరాటం చేస్తున్నారు. ఐటీ శాఖ పర్మిన్ వచ్చాకే రిజిస్ట్రేషన్ చేస్తామని సబ్ రిజిస్ట్రార్ చెప్పారు. దీనిని వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించగా పైవిధంగా తీర్పు వెలువడింది.

దేవాదాయశాఖలో పోస్టులు భర్తీ చేయాలి

- మంత్రి కొట్టు సత్యనారాయణకు డివైఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



దేవాదాయశాఖలో ఖాళీగా ఉన్న 118 గ్రేడ్-3 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ కోరింది. ఆ పోస్టులను డైవర్ట్ చేయడం విరమించుకోవాలని దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు డిఐఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి రామన్న, అధ్యక్షులు వై రాము, నాగేశ్వరరావు, కృష్ణ గురువారం వినతిపత్రం అందించారు. దేవాదాయశాఖలో 118 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే పనిచేసే కిందిస్థాయి, ఇతర ఉద్యోగులతో అక్రమ మార్గంలో నింపాలనే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. గతంలో కూడా 21 పోస్టులను ఈ పద్ధతిలోనే నింపుకున్నారని వివరించారు. 118 ఖాళీలను ఎపిపిఎస్‌సి ద్వారా భర్తీ చేయాలని 2015 నుంచి తాము దశలవారీ పోరాటం చేస్తున్నామని తెలిపారు.

భార్గవరామ్‌కు బెయిల్

ప్రజాశక్తి, అమరావతి

తనపై దాడి, హత్యాయత్నం చేశారని టిడిపి నాయకుడు ఎపి సుబ్బారెడ్డి చేసిన ఫిర్యాదు మేరకు నంద్యాల టౌన్ పోలీసులు టిడిపి నాయకురాలు, మాజీ మంత్రి అఖిలప్రియ భర్త ఎం.భార్గవ రామ్‌పై నమోదు చేసిన కేసులో హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.25వేల చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలి. చార్జిషీట్ దాఖలు చేసేంత వరకు ప్రతీ శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 లోపు నంద్యాల పోలీసుల ఎదుట హాజరుకావాలి. సాక్ష్యాలను ప్రభావితం చేయకూడదు. సాక్ష్యాలను తారుమారు చేయకూడదు.. అని షరతులు విధిస్తూ జస్టిస్ నైనాల జయసూర్య గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. షరతుల్ని ఉల్లంఘిస్తే బెయిల్ రద్దు చేస్తామని చెప్పారు. నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఇరువురు నేతలు గొడవ పడ్డారు. అఖిలప్రియ, బార్గవరామ్ ఇతరులు తనపై హత్యాయత్నానికి ప్రయత్నించారని సుబ్బారెడ్డి కేసు పెట్టారు. గత నెల 17 నుంచి బార్గవ్ రామ్ జైల్లో ఉన్నారు. ఇతర నిందితులకు బెయిల్‌వచ్చిందని, రామ్‌కు కూడా ఇవ్వాలని ఆయన లాయర్ కోరారు. కుట్రదారుల్లో రామ్ ఒకరని ఎపిపి వాదనలు వినిపించారు.

రఘురామకృష్ణరాజు పిటిషన్ తిరస్కరణ

ప్రజాశక్తి, అమరావతి

సిఐడి అధికారులు తనను కొట్టారనే కేసులో తనకు గుంటూరు జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్) వైద్యులు ఇచ్చిన వైద్య పరీక్షల రిపోర్టులను భద్రపర్చేలా ఉత్తర్వులు ఇవ్వాలని వైసీపీ తిరుగుబాటు ఎంపీ కనుమూరి రఘురామకృష్ణరాజు చేసిన వినతిని హైకోర్టు తిరస్కరించింది. ఆయన అభ్యర్ధనపై ఆయా శాఖ అధికారుల వాదనను రాతపూర్వకంగా తెలుసుకుని చెప్పాలని ప్రభుత్వానికి ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ వి.గోపాలకష్ణారావు గురువారం ఆదేశించారు. విచారణను ఈ నెల 13కి వాయిదా వేశారు. సిఐడి అధికారులు తనను కస్టడీలోకి తీసుకుని బాగా కొట్టారని, దీనిపై కోర్టు ఆదేశాల మేరకు తనకు జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు నిర్వహించారని, వాటిని భద్రపర్చేలా ఉత్తర్వులు ఇవ్వాలని ఆయన న్యాయవాది వీవీ లక్ష్మీనారాయణ కోరారు. 2 ఏళ్ల తర్వాత రికార్డులను తీసేస్తారని తెలిసిందన్నారు. వివరాలు నివేదించేందుకు గడువు కావాలని ప్రభుత్వ న్యాయవాది అప్పాధరరెడ్డి కోరారు.

నిశ్చితార్థానికి వేళాయే..!

వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి పెండ్లి పీటలు ఎక్కబోతున్నారని కొద్దిరోజులుగా ఫిలిం ఇండస్ట్రీలో వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఒక క్లారిటీ వచ్చింది. మెగా ఫ్యామిలీకి సన్నిహితుడైన శివచెర్రీ వరుణ్, ఈ ఎంగేజ్‌మెంట్ వార్తను కన్ఫార్మ్ చేశాడు. రామ్‌చరణ్ అభిమాన సంఘానికి చెందిన శివ చెర్రీ.. మెగా ఫ్యామిలీకి అత్యంత సన్నిహితుడు. గురువారం వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠికి కంగ్రాట్స్ చెబుతూ ఎంగేజ్‌మెంట్ డేట్ ఉన్న ఒక కార్డును పోస్ట్ చేశాడు. అందులో శుక్రవారం వారి నిశ్చితార్థం జరగనుందని ప్రకటించారు. దీంతో వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠి జంటకు అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. వీళ్ల ఎంగేజ్‌మెంట్ గురించి ఇటీవల ఇండియా టుడే కూడా ఒక కథనం ప్రచురించింది. హైదరాబాద్‌లోని తమ నివాసంలో లేదా ఓ ఫంక్షన్ హాలులో వీరి నిశ్చితార్థ వేడుక జరగనున్నట్లు తెలిపింది. ఈ ఏడాదిలోనే వీరి వివాహం కూడా ఉంటుందని పేర్కొంది. ఈ ఎంగేజ్‌మెంట్‌కు చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్ చరణ్, ఉపాసన, సాయిధరమ్ తేజ్, అల్లు శిరీష్, సుష్మిత, శ్రీజ సహా కొణిదెల కుటుంబం అంతా హాజరుకానున్నట్లు తెలుస్తోంది. అల్లు అర్జున్ కుటుంబం కూడా ఈ వేడుకకు హాజరయ్యే అవకాశం ఉందని సమాచారం.

'భగవంత్ కేసరి'గా

బాలకృష్ణ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకుక్కుతున్న చిత్రం టైటిల్ వచ్చేసింది. షైన్ స్క్రీన్ పతాకంపై రూపొందుతున్న ఈ చిత్రానికి 'భగవంత్ కేసరి' టైటిల్ ఖరారు చేశారు. ఈ నెల 10న బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా గురువారం చిత్ర బృందం టైటిల్‌ను ప్రకటించింది. 'గిప్పడి సంది ఖేల్ అలగ్' అంటూ దర్శకుడు అనిల్ రావిపూడి ట్వీట్ చేశారు. 'అన్న దిగిండు.. ఇగ మాస్ ఊచకోత షురూ' అని షైన్‌స్క్రీన్ సంస్థ ట్విట్టర్‌లో పేర్కొంది. టైటిల్ ప్రకటనతో పాటు బాలకృష్ణ లుక్‌ను కూడా విడుదల చేశారు. ప్రస్తుతం ఈ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో కాజల్ కథానాయికగా నటి స్తోంది. శ్రీలీల కీలక పాత్రలో కనిపించనుంది. షైన్ స్క్రీన్ పతాకంపై సాహు గారపాటి, హరీశ్ పెద్ది ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దసరా కానుగా ఈ చిత్రం విడుదల కానుంది.

తేది: 07.06.2023, ఇ-టెండర్ నోటీసు నం.12-2023

PUB/0602

భారత రాష్ట్రపతి మరియు సీనియర్ డివిజనల్ ఇంజనీర్/కోర్డినేషన్/గుంతకల్లు తరఫున క్రింది పనుల కొరకు తాత్కాలిక బాధ్యతలు నిర్వహించుటకు ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

క్ర.సం.: 01, టెండర్ నం.: ఇంజనీర్-జిటిఎల్-సౌత్-1396, పని వివరణ: జిటిఎల్ డివిజన్: రైల్వే స్పెసిఫికేషన్‌లకు (1,20,000 కమ్) గట్టి మరియు మన్నికైన స్టోన్ బ్యాలస్ట్‌ను 50 మిమీ గేజ్ మెషీన్‌ని సరఫరా చేయడం మరియు పేర్చడం మరియు దానిని డిఇఎన్/సౌత్/జిటిఎల్ అధికార పరిధిలోని యెల్లకారు బ్యాలస్ట్ డిపోలో రైల్వే హాప్పర్స్/వ్యాగన్‌లలో లోడ్ చేయడం. ప్రకటన విలువ: రూ.14,61,64,800.00/-, దరావత్తు డిపాజిట్ మొత్తం: రూ.8,80,800.00/-.

క్ర.సం. 02, టెండర్ నం.: ఇఎన్‌జిజి-జిటిఎల్-సౌత్-1397, పని వివరణ: జిటిఎల్ డివిజన్: డిఇఎన్/సౌత్/జిటిఎల్ అధికార పరిధిలోని కమలాపురం బ్యాలస్ట్ డిపోలో రైల్వే స్పెసిఫికేషన్‌లకు (60,000 కమ్) 50 ఎంఎం గేజ్ మెషిన్ గట్టి మరియు మన్నికైన క్రష్డ్ రాతి బ్యాలస్ట్‌ను సరఫరా చేయడం మరియు పేర్చడం మరియు దానిని రైల్వే హాప్పర్స్/వ్యాగన్‌లలో లోడ్ చేయడం. ప్రకటన విలువ: రూ.7,30,82,400.00/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం : రూ.5,15,400.00/-

క్ర.సం.: 03, టెండర్ నం.: ఇఎన్‌జిజి-జిటిఎల్-సౌత్-1398, పని వివరణ: రాబోయే వానాకాలంలో (సంవత్సరం 2023) డిఇఎన్/సౌత్/జిటిఎల్ అధికార పరిధిలో ఆర్‌యుబిల వద్ద ప్రతిపాదిత డీవాటరింగ్. ప్రకటన విలువ: రూ.84,14,880.21/-, ధరావత్తు డిపాజిట్ మొత్తం: రూ.1,68,300.00/-.

ముగింపు తేది మరియు సమయం: 03.07.2023, 15.00 గం.

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు http://ireps.gov.in లాగిన్ అవ్వండి. ఏదైనా సవరణను ఆన్‌లైన్ లో మాత్రమే జారీ చేయబడుతుంది.

A0854 **డివిజనల్ రైల్వే మేనేజర్, వర్క్స్, గుంతకల్లు**

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి

'ఇంటింటి రామాయణం' ట్రైలర్ విడుదల



రాహుల్ రామకృష్ణ, నవ్య స్వామి, నరేశ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'ఇంటింటి రామాయణం' చిత్రం నుండి తాజాగా ట్రైలర్ విడుదల చేశారు. సురేష్ నరెడ్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం తెలంగాణలోని ఓ విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే కథాంశంతో తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, మారుతి టీం సమర్పణలో.. ఐవివై ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నమూరి నిర్మిస్తున్నారు. కళ్యాణ్ మాలిక్ సంగీతం అందిస్తున్నారు. గంగవ్వ, సురభి ప్రభావతి, అంజి, బిత్తిరి సత్తి ఇతర నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

'సినిమా బండి' దర్శకుడితో అనుపమ కొత్త ప్రాజెక్టు



అనుపమ పరమేశ్వరన్ తాజాగా ఓ తెలుగు చిత్రానికి ఓకే చెప్పారు. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహించనున్న ఈ సినిమాలో ఆమె కథానాయికగా నటించడానికి ఎంపికయ్యారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి. 'సినిమా బండి'కి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా పనిచేసిన విజయ్ డొంకాడ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.

'కాలింగ్ సహస్ర' సాంగ్ విడుదల

బుల్లితెర నటుడు సుధీర్ కథానాయకుడిగా నటిస్తోన్న తాజా చిత్రం 'కాలింగ్ సహస్ర'. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కటూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. డోలిశ్య హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రం నుంచి తాజాగా 'కలయా నిజమా' అనే లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. మెహిత్ రహ్మానిక్ సంగీతం అందించిన ఈ పాటను లక్ష్మీ ప్రియాంక రాశారు. ప్రముఖ సింగర్ కె.చిత్ర ఈ పాటను పాడారు. ఈ సినిమా పాటలు 'ఆదిత్య మ్యూజిక్' ద్వారా విడుదలవుతున్నట్లు నిర్మాతలు తెలిపారు.

పాన్ ఇండియా చిత్రంగా 'ధూమమ్'



మలయాళ నటుడు ఫహద్ ఫాసిల్ నటిస్తున్న పాన్ ఇండియా సినిమా 'ధూమమ్'. యూ టర్న్ ఫేం పవన్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుండి ట్రైలర్ విడుదల చేశారు. అపర్ణ బాలమురళి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమానిహొంబలే ఫిలిమ్స్ తెరకెక్కిస్తోంది. అచ్యుత్ కుమార్, వినీత్, జాయ్ మాథ్యూ, దేవ్ మోహన్, అనూ మోహన్, నందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మలయాళంతోపాటు తెలుగు, తమిళం, కన్నడ భాషల్లో పాన్ ఇండియా చిత్రంగా ఈ సినిమా విడుదల కానుంది.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బెంజ్ సర్కిల్ బ్రాంచ్, విజయవాడ-520010: విజయవాడ రీజియన్
TEL : 0866 - 2472608 E-MAIL : bmvija1567@centralbank.co.in

SARFAESI చట్టం క్రింద డిమాండ్ నోటీసు

ఏదైతే, మీ విజ్ఞప్తి మేరకు, (దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ హామీదారులు) బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ క్రియేట్ చేయుట ద్వారా వివిధ ఆస్తులపై ఆర్థిక సహాయం రూపంలో సమయానుసారంగా **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్ సర్కిల్ బ్రాంచ్** ద్వారా వివిధ రుణ సదుపాయాలు మంజూరు చేయబడినవి. బ్యాంకు పేరున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ క్రియేట్‌చేస్తూ మీరు తాకట్టుపెట్టిన ఆస్తి(ల) వివరాలు దిగువ ఇవ్వబడినవి. బ్యాంకునకు బాకీపడిన మొత్తాలను తిరిగిచెల్లించుటలో మీరు విఫలంచెందిన కారణంగా, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం దిగువ పేర్కొన్న రుణ ఖాతాలు నాన్ పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. బ్యాంకునకు బాకీయున్న మొత్తాలను చెల్లించవలసిందిగా కోరుతూ రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు డిమాండ్ నోటీసులు పంపబడినవి.

రుణగ్రహీత పేరు: 1. మెసర్స్ స్టోన్ సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్-301, డిజె రత్నం టవర్స్, బ్రాడిపేట్, 6/13, గుంటూరు 522002. **2. మెసర్స్ స్టోన్ సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్,** సర్వే నెం. 142/2, కుంటముక్కల గ్రామం, జి కొండూరు మండలం,కృష్ణా జిల్లా 521 229. **3.శ్రీమతి. కంచర్ల కృష్ణవేణి** (మేనేజింగ్ డైరెక్టర్ :మెసర్స్ స్టోన్ సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్) భర్త శ్రీ కంచర్ల మోహన్ రావు, ఫ్లాట్-301, డిజె రత్నం టవర్స్, బ్రాడిపేట్, 6/13, గుంటూరు 522002. **4. శ్రీమతి కొండపల్లి రాధా శ్రీరామ్,** (డైరెక్టర్ : :మెసర్స్ స్టోన్ సెరామిక్స్ ప్రైవేట్ లిమిటెడ్) భర్త శ్రీ కెఎస్ఆర్ శర్మ, నెం.11-12-233, రోడ్ నెం.4, హనుమాన్ టెంపుల్ దగ్గర, శ్రీ రామకృష్ణాపురం, సరూర్ నగర్, హైదరాబాద్ 500035. **హామీదారులు : 1.శ్రీ.కంచర్ల విజయ కృష్ణ** తండ్రి శ్రీ కంచర్ల మోహన్ రావు ,ఫ్లాట్-301, డిజె రత్నం టవర్స్, బ్రాడిపేట్, 6/13, గుంటూరు 522002. **శ్రీ.కంచర్ల మురళి కృష్ణ** తండ్రి లేట్ కంచర్ల వెంకటేశ్వరరావు, నెం.107, వివిఎస్ఆర్ టవర్స్, 1 లేన్, రాజేంద్ర నగర్, గుంటూరు-522 006. **శ్రీమతి కంచర్ల విజయ లక్ష్మి** భర్త లేట్ కంచర్ల వెంకటేశ్వరరావు, పాత డోర్ నం.1-98 & 1-99, అసెస్ట్ నెం.309, వార్డ్ నెం.3, మోతడక గ్రామం, తాడికొండ పంచాయతీ, అమరావతి, గుంటూరు జిల్లా 522 236. **డిమాండ్ నోటీసు తేది: 07/06/2023**

వసతి స్వభావం: స్మాల్ ఎంటర్‌ప్రైస్-మ్యానుఫ్యాక్చర్స్. రుణ ఖాతా నెం. 3544333734, స్మాల్ ఎంటర్‌ప్రైస్-మ్యానుఫ్యాక్చర్స్. 3578676784, FITLMSME RESTR-**3744200832**, WCTLMSME RESTR-3744201064, CGSSD (MSME)-5117261206, సిజిఇసిఎల్ 1.0 ఎక్స్‌టెన్షన్-5164878801,

ఎన్‌పిఏ తేది: 28.10.2022, బాకీపడిన మొత్తం: రూ.5,50,71,405/- దానిపై వడ్డీ వ్యయాలు, ఖర్చులు మరియు చార్జీలతో.

స్థిరాస్తి యొక్క వివరణ: (1) బ్యాంకుకు ఇఎం క్రింద శ్రీ కంచర్ల విజయక్రిష్ణ తండ్రి శ్రీ.కంచర్ల మోహన రావు వారి పేరునగల ఎస్ఆర్ఓ పెదకాకాని సమక్షంలో నిర్వహించిన రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.1850/2015, తేది.16.04.2015 ఆదారంగా అగతావరప్పాడు గ్రామం, సాయినగర్, పెద్దకాకాని, గుంటూరు వద్దగల డోర్ నెం.1-98 దగ్గరలోని ఆర్.ఎస్ నెం.156/బి లోని 259చ.గల విస్తీర్ణపు ఖాళీ నివాసిత స్థలం మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** ఉత్తరం: పొందూరి సుబ్బారావు ఆస్తి దక్షిణం: 25అ.వెడల్పురోడ్, తూర్పు: చిరుగుపాటి సుబ్బారావుఆస్తి పడమర: నల్లమోతు సాంబమ్మ& ఇతరుల ఆస్తి (2) బ్యాంకుకు ఇఎం క్రింద శ్రీ కంచర్ల మురళీక్రిష్ణ తండ్రి స్వర్గీయ శ్రీ.వెంకటేశ్వర రావు వారి పేరునగల ఎస్ఆర్ఓ అమరావతి సమక్షంలో నిర్వహించిన రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.929/2016 తేది.14.03.2016 ఆదారంగా మోతడాక గ్రామం,గాంధీబొమ్మసెంటర్, తాడికొండ పంచాయతీ & మండలం, అమరావతి, గుంటూరు జిల్లా వద్దగల వార్డు నెం.3, అసెస్ట్‌నెం.309, పాత డోర్ నెం.1-98&1-99, క్రొత్త డోర్ నెం.3-28, ఆర్.ఎస్‌నెం.155/బిలోని 562చ.గలవ ఇస్తీర్ణపు స్థలం& నివాసిత ఇంటి ఆస్తి మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** ఉత్తరం: మోతాడక రాధక్రిష్ణమూర్తి & కొనకల్లా వెంకటేశ్వర రావు ఆస్తి, దక్షిణం: సర్కార్ బజార్, తూర్పు: ఎస్.సీతారామంజనేయులు ఆస్తి, పడమర: సర్కార్ బజార్.

(బి) చరాస్తుల వివరాలు: సర్వేనెం.142/2, కుంటముక్కల గ్రామం, జి కొండూరు మండలం, క్రిష్ణ జిల్లా, ఆం.ప్ర వద్దగల అన్ని స్టాక్, ముడిసరుకు, ప్లాంట్, మెషినరీ మొ॥నవి.

ఒకవేళ పైన పేర్కొన్న వ్యక్తులైన మీరు ఈ ప్రకటన తేదీ నుండి 60 రోజుల్లోగా SARFAESI చట్టం లోని విభాగము 13(2) క్రింద ఈ ప్రకటనలోని నియమ నిబంధనల్లో పైన చూపినట్లుగా తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులతో మీరు బాకీపడిన మొత్తం తిరిగిచెల్లించుటలో విఫలం చెందినచో, SARFAESI చట్టంలోని విభాగము 13 యొక్క ఉప-విభాగము(4) క్రింద వివరించిన ఏదేని లేదా అన్ని అధికారాలతో మరియు సదరు చట్టంలోని ఇతర వర్తించు నియమాలతో బ్యాంకు చర్యలు తీసుకొనును. చట్టం యొక్క ఏదేని ఇతర నియమాల క్రింద అవసరమైనట్లుగా ఇతర చర్యలు లేదా చట్టపరమైన చర్యలను ప్రారంభించడానికి బ్యాంకు యొక్క హక్కుకు దురభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వడమైనది.

తేది: 07-06-2023 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: విజయవాడ **సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఎపికి ఐదు, తెలంగాణకు 12

- మెడికల్ కాలేజీలకు కేంద్రం ఆమోదం
- ఒక్కో కాలేజీలో 150 సీట్లు
- దేశవ్యాప్తంగా 50 కాలేజీలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌కు 5, తెలంగాణకు 12 కొత్త కాలేజీలకు కేంద్రం ఆమోదముద్ర వేసింది. గురువారం దేశంలో కొత్తగా మరో 50 వైద్య కళాశాలల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల, రాజమహేంద్రవరం, విజయనగరం జిల్లాల్లో మెడికల్ కాలేజీలు ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఏర్పాటు కానున్నాయి. తెలంగాణలోని మేడ్చల్, వరంగల్, భూపాలపల్లి, కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, అసిఫాబాద్, నిర్మల్, సిరిసిల్ల, వికారాబాద్, జనగాం, హైదరాబాద్ లో కొత్త కళాశాలల ఏర్పాటుకు కేంద్రం ఆమోదించింది. మేడ్చల్-మల్కాజిగిరిలో అరుంధతి ట్రస్ట్, మేడ్చల్లో సీఎంఆర్ ట్రస్ట్, వరంగల్ కొలంబో ట్రస్ట ఆధ్వర్యంలో వైద్య కళాశాలలు ఏర్పాటు కానున్నాయి. మిగిలిన అన్ని కాలేజీలను ప్రభుత్వమే ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. 2023-24 విద్యా సంవత్సరం నుంచి ఒక్కో కాలేజీలో 150 సీట్లతో మొదలవుతాయని కేంద్ర వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

వయనాడ్ ఉప ఎన్నికకు ఇసి ఏర్పాట్లు

న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీపై అనర్హత వేటుతో ఖాళీ అయిన వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సమాయత్తమవుతోంది. అధికారికంగా నోటిఫికేషన్ విడుదల కానప్పటికీ.. రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు ఈవీఎం, వీవీప్యాట్‌లను సిద్ధం చేస్తుండటం చర్చకు తావిస్తోంది. ఈవీఎంల పని తీరును సరిచూసుకున్న తర్వాత మాక్‌పోలింగ్ నిర్వహిస్తామంటూ కొయ్‌కోడ్ డిప్యూటీ కలెక్టర్ ఇప్పటికే సమాచారమిచ్చారు. రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టులో వేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఈసీ ఉపఎన్నికకు సన్నాహాలు చేస్తుండటం గమనార్హం. ఇసి ఏర్పాట్లపై కాంగ్రెస్ మండిపడింది. ఇది రాజకీయ కుట్రలో భాగమని విమర్శించింది. ఎన్నికల సంఘం చర్య వెనుక 'రహస్యం' దాగి ఉందని ఆరోపించింది. ఈ కేసు విషయంలో రాహుల్ గాంధీ వేసిన పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉండగా న్యాయస్థానం ఏం చెబుతుందో ఇసి ఎలా అంచనా వేయగలదని ప్రశ్నించింది.

ముంబయిలో మరో శ్రద్ధావాకర్ కేసు

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో జరిగిన శ్రద్ధావాకర్ హత్య కేసు ఎంత సంచలనం సృష్టించిందో తెలిసిందే. ఇదే తరహాలో మహారాష్ట్ర రాజధాని ముంబయిలో మరోకేసు వెలుగుచూసింది. తన సహజీవన భాగస్వామిని హత్యచేసి, ఆమె శరీర భాగాలను ముక్కలుగా చేసిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 56 ఏళ్ల మనోజ్ సహానీ.. సరస్వతి వైద్యతో మూడేళ్లుగా సహజీవనంలో ఉన్నారు. వారిద్దరు ముంబయిలోని మీరా రోడ్డులోని ఓ ఇంటిలో అద్దెకు ఉంటున్నారు. ఈ ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో సరస్వతి హత్య గురించి వెలుగులోకి వచ్చింది. ఆ ఇంట్లో మృతురాలి శరీర భాగాల ముక్కలను పోలీసులు గుర్తించారు. దాదాపు నాలుగు రోజుల క్రితమే ఆమె హత్య జరిగినట్లు , హత్యను దాచిపెట్టేందుకు అతడు యత్నించాడని తెలిపారు. ఆమె శరీర భాగాల్లో కొన్నింటిని నిందితుడు కుక్కర్‌లో ఉడికించినట్లు తెలుస్తోంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ హత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతురాలు సరస్వతి అనాథగా గుర్తించారు.

ఆఫ్ఘన్ మంత్రి అంత్యక్రియల్లో పేలుడు

- 11మంది మృతి

ఫైజాబాద్ : ఆఫ్ఘన్ మంత్రి అంత్యక్రియల సమయంలో సంభవించిన పేలుడులో 11మంది మరణించగా, 30మంది గాయపడ్డారని హోం శాఖ తెలిపింది. ఆఫ్ఘన్ తాత్కాలిక ప్రావిన్షియల్ గవర్నర్ నిసార్ అహ్మద్ అహ్మది ఈ వారం ప్రారంభంలో ఆత్మాహుతి దళం జరిపిన దాడిలో మరణించారు. బదక్షాన్ ప్రావిన్స్ రాజధాని ఫైజాబాద్‌లో అహ్మది అంత్యక్రియల సమయంలో పేలుడు సంభవించింది. కాగా ఈ చర్యను హోం మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. 2021 ఆగస్టులో తాలిబన్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆఫ్ఘన్‌లో భద్రత మెరుగుపడింది కానీ ఇస్లామిక్ స్టేట్ గ్రూపు ముప్పు మాత్రం మిగిలే వుంది. కాగా అహ్మది హత్యకు తమదే బాధ్యత అని ఐఎస్ ప్రకటించింది. పేలుడు పదార్థాలతో నిండిన కారును ఆయన వాహనంపైకి పోనివ్వడంతో అహ్మదితో పాటు కారు డ్రైవర్ కూడా చనిపోయారు. మరో ఆరుగురు గాయపడ్డారు. అహ్మది అంత్యక్రియలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరైన సమయంలో గురువారం పేలుడు సంభవించింది.

తొందరపాటు నిర్ణయం

- సిబిఐ విచారణపై ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఈఎఎస్ శర్మ
- రైల్వే మంత్రికి లేఖ

న్యూఢిల్లీ : బాలాసోర్ దుర్ఘటనలో సాంకేతిక అంశాలపై ఒకవైపు రైల్వే శాఖ జరుపుతున్న విచారణ పూర్తి కాకుండానే మరోవైపు సిబిఐ విచారణకు ఆదేశించడం తొందరపాటు చర్య అని కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఐఎఎస్ అధికారి ఈఎఎస్ శర్మ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ రాశారు. తక్కువ ఛార్జీలతో లక్షలాది మంది ప్రయాణికులకు సామాజిక భద్రతను కల్పించాల్సిన రైల్వే శాఖ తన బాధ్యత నుండి వైదొలుగుతోందని ఆయన విమర్శించారు. అదే సమయంలో అత్యంత ఖరీదైన ఛార్జీలతో తక్కువ మందికి ఉపయోగపడేలా వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టడాన్ని తప్పుపట్టారు. రైల్వే శాఖ భద్రతను విస్మరించి వేగంపై దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ప్రమాదాలకు తావులేని ప్రయాణాలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఆయన ఆ లేఖలో రైల్వే మంత్రిని కోరారు. రైల్వే మంత్రిత్వ శాఖ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే దుర్ఘటన వెనుక విద్రోహ చర్య ఉండవచ్చునని ప్రచారం చేస్తున్నారని శర్మ విమర్శించారు. ఇది ప్రజలకు తప్పుదారి పట్టించడమేనని తెలిపారు. ఈ ప్రమాదానికి దారితీసిన సాంకేతిక కారణాలపై ముందుగా విచారణ జరపాలని, ఆ తర్వాతే మిగిలిన అంశాలపై దర్యాప్తు సాగించాలని ఆయన సూచించారు. ఇలాంటి దుర్ఘటనలపై విచారణకు చట్టబద్ధమైన స్వతంత్ర భద్రతా సంస్థను ఏర్పాటు చేయాలంటూ కాకోద్కర్ కమిటీ 2012లో చేసిన సిఫార్సును పట్టించుకోకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 2న మైసూర్ డివిజన్‌లో సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు జరిగిన ప్రమాదంపై రైల్వే బోర్డు ఏమి చర్యలు తీసుకుందని ప్రశ్నించారు. బోర్డు సకాలంలో చర్యలు తీసుకొని ఉంటే ఇలాంటి ప్రమాదాలు నివరించవచ్చునని శర్మ ఆ లేఖలో తెలిపారు.

బాలాసోర్ ఘటనకు మతం రంగు తోసిపుచ్చిన అధికారులు

బాలాసోర్ రైలు ప్రమాదంపై అటు సిబిఐ, ఇటు రైల్వే శాఖ విచారణ జరుపుతున్నాయి. అయితే ఈ దుర్ఘటనపై మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ పలు కథనాలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా ఈ ఘటనకు మతం రంగు పులిమేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. సంఘటన జరిగిన తర్వాత బాహానగర్ బజార్ రైల్వే స్టేషన్ స్టేషన్ మాస్టర్ షరీఫ్ కన్పించడం లేదంటూ సోషల్ మీడియాలో పోస్టులు కన్పించాయి. ఆ తర్వాత వాటిలో కొన్ని పోస్టులను తొలగించారు. బీజేపీ ఐటి విభాగం అధిపతిగా చెప్పుకుంటున్న ఓ వ్యక్తి కూడా ఇలాంటి పోస్టే పెట్టారు. 'విచారణకు ఆదేశించిన తర్వాత స్టేషన్ మాస్టర్ షరీఫ్ అదృశ్యమయ్యారు. ఈ మతం వారితో ఇదే సమస్య' అంటూ ఆయన ట్వీట్ చేశారు.

బ్రిజ్ భూషణ్‌పై కొత్త స్టేట్‌మెంట్ రికార్డు

- లైంగిక వేధింపుల ఆరోపణలు యథాతథం: రెజ్లర్ తండ్రి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఆరోపణలు చేసిన రెజ్లర్ కోర్టులో తన స్టేట్‌మెంట్‌ను సవరించారు. కొత్త స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. సంఘటన జరిగిన సమయంలో తాను మైనర్‌ను కాదని, మేజర్‌నేనని తెలిపారు. ఆమె తండ్రి మీడియాతో మాట్లాడుతూ, తన కుమార్తె వయసుకు సంబంధించిన స్టేట్‌మెంట్‌ను మాత్రమే మార్చారని, లైంగిక వేధింపుల ఆరోపణలు యథాతథంగా ఉన్నాయని చెప్పారు. గతంలో ఆమె చేసిన ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు బ్రిజ్ భూషణ్‌పై పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేశారు. అంతకుముందు ఇచ్చిన ఫిర్యాదును ఉపసంహరించుకోలేదని, కేవలం కొత్త స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశామని చెప్పారు.

'మైనర్' రెజ్లర్ ఫిర్యాదు మేరకు లైంగిక నేరాల నుంచి బాలల పరిరక్షణ చట్టం (పోక్సో) ప్రకారం బ్రిజ్ భూషణ్‌పై కేసు నమోదైంది. ఈ చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం ఆయనపై కేసు నమోదవడంతో ఆరోపణలు రుజువైతే ఆయనకు ఏడేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉండేది. తాను మేజర్‌నని ఆమె కొత్తగా స్టేట్‌మెంట్ ఇచ్చిన నేపథ్యంలో బ్రిజ్ భూషణ్‌పై నమోదైన పోక్సో కేసు తొలగిపోయే అవకాశం ఉంది.

అమిత్ షా, అనురాగ్ ఠాకూర్‌లతో రెజ్లర్ల చర్చలు

కేంద్ర హోం మంత్రి అమిత్ షా మహిళా రెజ్లర్లతో తొలిత చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర క్రీడల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ కూడా రెజ్లర్లతో చర్చలు జరిపారు. బ్రిజ్ భూషణ్‌పై దర్యాప్తు పూర్తి చేసి, జూన్ 15నాటికి ఛార్జిషీటు దాఖలు చేస్తామని ప్రభుత్వం లిఖితపూర్వకంగా హామీ ఇచ్చింది. అంతేకాకుండా రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో అధికార మార్పిడికి అంగీకరించింది. ఈ ఫెడరేషన్‌కు త్వరలో జరిగే ఎన్నికల్లో బ్రిజ్ భూషణ్ కుటుంబ సభ్యులు పోటీ చేయకుండా చూస్తామని హామీ ఇచ్చింది. ఈ ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి పదవులను భర్తీ చేసేటపుడు బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్, వినేష్ ఫోగట్ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చింది. ఠాకూర్‌తో ఆరు గంటలపాటు జరిగిన చర్చల్లో రెజ్లర్లు బజరంగ్ పూనియా, సాక్షి మాలిక్ పాల్గొన్నారు. చర్చలు ముగిసిన తర్వాత కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ ఈ ఫెడరేషన్‌లో అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేస్తామని, దీనికి ఓ మహిళను అధ్యక్షురాలిగా నియమిస్తామని చెప్పారు. ఎన్నికల తర్వాత మంచి ఆఫీసు బేరర్లు ఉన్న మంచి ఫెడరేషన్‌గా పని చేస్తుందన్నారు. క్రీడాకారుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు.

టిడిపి దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

- వైసిపి అనుబంధ విభాగాల బాధ్యులకు విజయసాయిరెడ్డి నిర్దేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో టిడిపి పార్టీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని వైసిపి అనుబంధ విభాగాల ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు వి విజయసాయిరెడ్డి కోరారు. గురువారం తాడేపల్లిలోని వైసిపి కేంద్రకార్యాలయంలో పార్టీ అనుబంధ విభాగాల నాయకులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని రీతిలో సంక్షేమపథకాలను అమలు చేస్తున్నా టిడిపి పెద్దఎత్తున దుష్ప్రచారం చేస్తోందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీలకు రాజకీయంగా, ప్రభుత్వపరంగా అవకాశాలను కల్పించిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.అలాగే రైతులకు అమలు చేస్తున్న కార్యక్రమాలకు విస్తృత ప్రచారం కల్పించాల్సిన బాధ్యత అనుబంధ విభాగాలపై వుందన్నారు. టిడిపి విషప్రచారాన్ని క్షేత్రస్థాయి నుండి అడ్డుకోవాలంటే అనుబంద విభాగాలదే కీలకపాత్ర అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి నందిగం సురేష్, ఎస్‌సి విభాగం అధ్యక్షులు జూపూడి ప్రభాకర్, ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్, ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, రైతు విభాగం అధ్యక్షులు నాగిరెడ్డి, కార్మిక విభాగం అధ్యక్షులు గౌతంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మె హక్కును కాపాడుకోవాలి

- ప్రమాదకరమైన ఆ బిల్లును తిప్పికొట్టాలి
- బ్రిటన్ కార్మిక లోకానికి కార్మిక సంఘాల పిలుపు

లండన్ : తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేసే కార్మికులను తొలగించేందుకు బ్రిటన్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రమాదకరమైన ప్రణాళికలను వ్యతిరేకిస్తూ దృఢంగా నిలబడాల్సిందిగా బ్రిటన్ కార్మిక సంఘాలు కార్మిక లోకానికి పిలుపిచ్చాయి. కన్జర్వేటివ్ ప్రభుత్వం తీసుకువచ్చిన వివాదాస్పదమైన మినిమమ్ సర్వీస్ లెవల్స్ బిల్లు చట్టంగా మారడానికి ముందు గల చివరి దశలో వుంది. ఈ బిల్లు గనక అమల్లోకి వస్తే దాదాపు 55లక్షల మంది కార్మికులు, సమ్మె చేస్తే తొలగించబడే ముప్పును ఎదుర్కొంటారు. పెద్దల (లార్డ్స్) సభలో గురువారం ఈ బిల్లుపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో యూనియన్లు ఈ పిలుపునిచ్చాయి. గత నెల్లో లార్డ్స్ సభకు బిల్లు వచ్చినపుడు వివాదాస్పదమైన ఈ బిల్లుకు సవరణలు చేయాలంటూ కార్మిక సంఘాలు కొన్ని సవరణలను ప్రతిపాదించాయి. కానీ, కన్జర్వేటివ్ ఎంపీలు ప్రతినిధుల సభలో ఆ సవరణలను తిప్పికొట్టాయి. సవరణలు చేయకుండా బిల్లు ఆమోదించబడితే కార్మికుల సమ్మె హక్కు నిర్వీర్యమవుతుంది. తప్పనిసరిగా విధులకు హాజరు కావాల్సిందే లేనిపక్షంలో వారిని తొలగించే హక్కు ప్రభుత్వానికి వుంటుంది. "ఇది అప్రజాస్వామికం, అంతర్జాతీయ చట్టాల కింద కార్మికులకు లభించిన హక్కులను ఉల్లంఘించడమే, పారిశ్రామిక సంబంధాలను విషపూరితం చేస్తుంది, వివాదాలను పరిష్కరించడానికి బదులుగా వివాదాలను రెచ్చగొడుతుందని ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (టియుసి) పేర్కొంది. వ్యయ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు రిషి సునాక్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు వేతనాల్లో పెంపు కావాలని కోరుతున్న కార్మికులకు ప్రాణ సంకటంగా మారాయి. విద్వేషపూరితమైన ఈ బిల్లును తక్షణమే పారద్రోలాల్సిన అవసరం వుందని యూనియన్లు స్పష్టం చేశాయి.

అమెరికాను కమ్మేస్తున్న కార్చిచ్చుల పొగ

- అత్యంత అధ్వాన స్థితికి పడిపోయిన గాలి నాణ్యత
- వికారం, తలనొప్పితో నానా అవస్థలు పడుతున్న ప్రజలు



న్యూయార్క్ : కెనడాలోని క్యూబెక్, ఇతర పశ్చిమ రాష్ట్రాల్లో గత కొన్ని రోజులుగా వందలాది అడవులు తగలబడుతుండడంతో దాని దుష్పరిణామాల ప్రభావం కెనడా, ఉత్తర అమెరికాపై తీవ్రంగా పడుతున్నాయి. న్యూయార్క్, వాల్‌స్ట్రీట్ వంటి నగరాలను దట్టమైన పొగ దుప్పటిలా కప్పేస్తున్నది. గాలి నాణ్యత ఇదివరకెన్నడూ లేనంత అధ్వాన స్థాయికి పడిపోయింది. ఒక్క న్యూయార్కే కాదు, దక్షిణాదిలోని ఫ్లోరిడా, టెక్సాస్ కూడా ప్రమాదకర గాలి నాణ్యతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ప్రజలు ఇళ్ల లోంచి బయటకు రావద్దని, ఒక వేళ అత్యవసరమై బయటకు రావాల్సి వస్తే ఎన్-95 మాస్కులను తప్పనిసరిగా ధరించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. మే నెలలో మొదలైన కార్చిచ్చులు ఇప్పటికే కొనసాగుతూనే ఉన్నాయి. ఒక్క క్యూబెక్ (కెనడా)లోనే 11,400 మందికి పైగా ప్రజలు ఇళ్లు వీడి పారిపోయారు. 4,60,000 హెక్టార్ల విస్తీర్ణంలో అడవులు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో వాతావరణంలో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరిగిపోయాయి. ఒక వైపు పొగ, మరొక వైపు వేడి గాలులతో ప్రజలు ఠారెత్తిపోతున్నారు. వికారం, తలనొప్పి వంటి వాటితో సతమతమవుతున్నారు. వాతావరణ మార్పుల ప్రభావం ప్రజారోగ్య సంక్షోభానికి దారి తీస్తున్నది. న్యూయార్క్, మన్ హటన్‌లలో ఆకాశం నారింజ రంగుతో కూడిన భారీ పొగతో కమ్మేసిన దృశ్యాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. న్యూయార్క్, వాల్ స్ట్రీట్‌లో గాలి నాణ్యత సూచీ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) రికార్డు స్థాయిలో 400 పాయింటు దాటడంతో ప్రమాదకర గాలి నాణ్యత హెచ్చరికలను జారీ చేశారు. 1999 తరువాత గాలి నాణ్యత ఇంత అధ్వాన స్థితికి చేరడం ఇదే ప్రథమం. సొంత లాభం కోసం భూగోళాన్ని నాశనం చేసే పెట్టుబడిదారీ కులీనులే దీనికంతటికీ కారణమని పలువురు వాతావరణ మార్పుల కార్యకర్తలు విమర్శిస్తున్నారు.

సంపన్న దేశాల్లోకెల్లా బ్రిటన్‌లోనే అత్యధిక ద్రవ్యోల్బణం

- ఒఇసిడి అంచనా

లండన్ : అభివృద్ధి చెందిన దేశాల్లో కెల్లా బ్రిటన్‌లోనే అత్యధికంగా ద్రవ్యోల్బణం రేటు నెలకొనగలదని ఒఇసిడి ఎకనామిక్ గ్రూపు అంచనా వేసింది. 2023లో దాదాపు 7శాతంగా సగటు ద్రవ్యోల్బణం రేటు వుంటుందని ఊహించింది. ఇది జి-7 దేశాల్లో కెల్లా అధికం. సంపన్న దేశాల్లో కెల్లా బ్రిటన్‌లోనే అత్యధిక ద్రవ్యోల్బణం వుందంటే అది ప్రభుత్వ వైఫల్యమేనని లేబర్ పార్టీకి చెందిన షాడో ఆర్థిక మంత్రి జేమ్స్ ముర్రే వ్యాఖ్యానించారు. కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ఈ ద్రవ్యోల్బణం కారణంగా మన ఆర్థిక వ్యవస్థ చాలా దారుణంగా బలహీనపడిందని అన్నారు. 13ఏళ్ళ పాటు టోరీల ఆర్థిక నిర్వహణా లోపమే ఇందుకు కారణమని ముర్రే విమర్శించారు. జి-7 దేశాల్లో అత్యధిక సుస్థిర అభివృద్ధిని సాధించేందుకు లేబర్ పార్టీ ప్రతిపాదిస్తున్న చర్యలు మన ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని, మరింత భద్రతగా మారుస్తుందని, టోరీల వైఫల్యానికి ప్రజలు మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి వుండదని అన్నారు. లేబర్ మార్కెట్‌లో ప్రాతినిధ్యం తగ్గడం, ఇంధన ధరలు, సరఫరా చెయిన్లలో విస్తృత అంతరాయాలు ఈ పరిస్థితికి కారణమని ఒఇసిడి గ్రూపు ప్రధాన ఆర్థికవేత్త క్లారె లాంబార్డెల్లి చెప్పారు.

తైవాన్ చుట్టూ చైనా సైనిక విన్యాసాలు

- అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగానే చేశామని స్పష్టీకరణ

బీజింగ్ : తైవాన్ చుట్టూ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పిఎల్ఎ) గురువారం పెద్ద ఎత్తున విన్యాసాలు ప్రారంభించింది. ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో రెండు రోజుల పాటు చైనా-రష్యా చేపట్టిన సంయుక్త వైమానిక వ్యూహాత్మక గస్తీ ముగిసిన వెంటనే ఈ విన్యాసాలు ప్రారంభమయ్యాయి. తైవాన్ జలసంధి ప్రాంతంలో అమెరికా కవ్వింపు చర్యలతో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో చైనా ఇటీవల గస్తీ చర్యలు, సైనిక విన్యాసాలు చేపట్టింది. గురువారం ఉదయం తైవాన్ దీవికి వాయవ్యంగా గల జలాల్లో పిఎల్ఎకి చెందిన 37 విమానాలు విన్యాసాల్లో పాల్గొన్నాయి. వీటిలో జె-11, జె-16 యుద్ధ విమానాలు వున్నాయి. హెచ్- బాంబర్లు, వైయు-20 ట్యాంకర్ విమానాలు వున్నాయి. వీటిల్లో కొన్ని దీవికి తూర్పు వైపున గల బషి చానల్ ద్వారా పశ్చిమ పసిఫిక్ ప్రాంతంలోకి ప్రవేశించాయని చైనా రక్షణ అథారిటీ విడుదల చేసిన పత్రికా ప్రకటన పేర్కొంది. తైవాన్ దీవి చుట్టూ ప్రతి రోజూ సాగించే గస్తీలు, విన్యాసాలకు అదనంగా ఇవి చోటు చేసుకున్నాయి. అంతకు రెండు రోజుల ముందు పలు యుద్ధ విమానాలతో చైనా-రష్యా సాగించిన విన్యాసాల కన్నా విస్తృత స్థాయిలోనే ఈ విన్యాసాలు వున్నట్లు పరిశీలకులు తెలిపారు. మొత్తంగా బుధవారం నాటి సంయుక్త గస్తీ విన్యాసాల్లో 22చైనా, రష్యా విమానాలు పాల్గొన్నాయి. ఇదొక రికార్డు. అయితే అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగానే ఈ వ్యూహాత్మక గస్తీ నిర్వహించినట్లు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ గురువారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఏ ఒక్క దేశాన్ని లక్ష్యంగా పెట్టుకుని వీటిని నిర్వహించలేదని స్పష్టం చేసింది. ఈ విన్యాసాలపై జపాన్ దౌత్య మార్గాల ద్వారా ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో చైనా ఈ ప్రకటన విడుదల చేసింది.

క్రెడిట్‌లతోనే డిగ్రీలు

- ఎంఫిల్‌ను నిలిపివేయాలి
- పరిశోధనతో నాలుగేళ్ల యుజి డిగ్రీలు ఆనర్స్
- సైన్స్ యేతర సబ్జెక్టుల్లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్
- యుజిసి నిపుణుల కమిటీ సిఫార్సులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కోర్సు కనీస వ్యవధితో సంబంధం లేకుండా, అవసరమైన అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ (ఎబిసి)లతో డిగ్రీలు ప్రదానం చేయాలని యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) నిపుణుల కమిటీ సిఫారసు చేసింది. అవసరమైన ఎబిసిలతో విద్యార్థి సర్టిఫికేట్, డిప్లొమా, డిగ్రీ వంటి అర్హతల అవార్డు కోసం పరిగణించబడవచ్చని పేర్కొంది. ఉన్నత విద్యా సంస్థలు ప్రదానం చేసే డిగ్రీలకు కొత్త నామకరణంపై ఐదుగురు సభ్యుల నిపుణుల కమిటీ సిఫార్సులను గురువారం యుజిసి విడుదల చేసింది. ప్రోగ్రామ్‌లో పరిశోధనా భాగాలు పొందుపరచబడి ఉంటే, 'ఆనర్స్ విత్ రీసెర్చ్' అనే నామకరణంతో యుజి డిగ్రీలను ప్రదానం చేయడం సిఫార్సులలో ఉన్నాయి. ఆర్ట్స్, హ్యుమానిటీస్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, మేనేజ్‌మెంట్, కామర్స్ మొదలైన సైన్స్-యేతర సబ్జెక్టుల్లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ లేదా బిఎస్ డిగ్రీలను అందజేయాలి. దీని ప్రకారం, అండర్ గ్రాడ్యుయేట్ (యుజి) స్థాయిలో స్పెషలైజేషన్ లేదా ప్రధాన సబ్జెక్ట్ విషయంలో విద్యార్థులకు అందించే డిగ్రీ సర్టిఫికేట్‌లోని ప్రోగ్రామ్ నామకరణాన్ని "బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్, బ్యాచిలర్ ఆఫ్ కామర్స్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ ఇన్ స్పెషలైజేషన్" అని కూడా రాయొచ్చని కమిటీ తెలిపింది.

విశ్వవిద్యాలయాలు ఒకటి, రెండు సంవత్సరాల పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లకు, కళలు, మేనేజ్‌మెంట్, కామర్స్, మానవీయ శాస్త్రాలు వంటి విభాగాలకు కూడా 'మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎంఎస్)' నామకరణాన్ని అనుసరించవచ్చని సూచిస్తున్నాయి. దీనితో పాటు ఎంఫిల్ ప్రోగ్రామ్‌ను రద్దు చేయాలని కమిటీ సిఫార్సు చేసింది. సైన్సెస్, ఇంజనీరింగ్, టెక్నాలజీ, ఆర్ట్స్, హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, మేనేజ్‌మెంట్, కామర్స్ వంటి అండర్ గ్రాడ్యుయేట్ (యుజి), పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) స్థాయిలలోని అన్ని విభాగాలకు ఈ నామకరణం వర్తిస్తుంది. మాస్టర్స్ ఏడాదికి అనుమతి ఇవ్వాలని, అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా డిగ్రీలు ఉండాలని సూచించింది. నిపుణుల కమిటీ తన తాజా సిఫార్సులకు అనుగుణంగా నామకరణాన్ని సవరించే కసరత్తును చేపట్టేందుకు, అవసరాల ఆధారంగా సంబంధిత నియంత్రణ అధికారుల నుండి నామినీలతో ఒక స్టాండింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని కోరింది. ఈ సిఫార్సులపై విశ్వవిద్యాలయాలు సలహాలను పంపవచ్చని కమిటీ తెలిపింది.

ఒడిషా రైలు ప్రమాదంపై కేంద్రం నిర్లక్ష్య వైఖరి

- క్విట్ ఇండియా డే సందర్భంగా దేశవ్యాప్త ఉద్యమం
- అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఒరిస్సా రైలు ప్రమాదం తరువాత కూడా కేంద్ర ప్రభుత్వం బాధ్యతా రహిత్యంగా వ్యవహరిస్తున్నదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యుయు) జాతీయ ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ విమర్శించారు. గురువారం నాడిక్కడ ఏపి, తెలంగాణ భవన్ లో మీడియాతో బి.వెంకట్ మాట్లాడుతూ కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదంలో మృతి చెందిన వారిలో జనరల్ బోగీలలో వున్న పేదలు, కార్మికులు, కూలీలు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. వారిలో వలస కార్మికులు అత్యధికంగా ఉన్నారని అన్నారు. దేశంలో వలస కార్మికులు లేకపోతే జిడిపి వృద్ధిరేటు లేదని, దేశాభివృద్ధి లేదని అన్నారు. సాధారణ ప్రజలు ఎక్కే రైళ్లను కుదిస్తూ సంపన్నులకు అనుకూలమైన రైళ్లను కేంద్రం ప్రారంభిస్తున్నదని దుయ్యబట్టారు. జనరల్ బోగీలను కుదించి ఏసి బోగీలను ఏర్పాటు చేస్తున్నారని, రైల్వే వ్యవస్థను మోడీ ప్రభుత్వం ఉన్నత వర్గాల వారి కోసం మార్చేసిందని అన్నారు. రైలు ప్రమాదంలో చనిపోయిన వారికి రూ.10 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలు పెంచాలని, కరోనా అనంతరం రద్దు చేసిన సాధారణ ప్రజలు ఎక్కే పాసింజర్ రైళ్లను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించాలని రైల్వే బోర్డు అధికారులను వ్యవసాయ కార్మిక సంఘాల బృందం కలిసే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

గత 50 రోజులుగా రెజ్లర్లు చేస్తున్న ఆందోళనను విస్మరించి దోషులకు అండగా నిలిచిన మోడీ ప్రభుత్వం చర్యలను వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. .

కేంద్రం ప్రకటించిన ఎంఎస్‌పి రైతులకు ఉపయోగకరంగా లేదు

స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా రైతుల పంటలకు ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయాన్ని ప్రైవేటీకరించేలా మోడీ ప్రభుత్వం కార్పొరేట్లు, కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జాతీయ స్థాయిలో వ్యవసాయ కార్మిక సంఘం క్విట్ ఇండియా డే సందర్భంగా దేశవ్యాప్త ప్రచార ఉద్యమం నిర్వహిస్తుందని తెలిపారు.

34 శాతం జిల్లాల్లో ఇప్పటికీ మ్యాన్యువల్ స్కావెంజింగ్

న్యూఢిల్లీ : మ్యాన్యువల్ స్కావెంజింగ్ నిర్మూలన విషయంలో మోడీ సర్కారు గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ వాస్తవ పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా ఉన్నాయి. దేశంలోని చాలా జిల్లాల్లో మనుషులు చేతులతో మలమూత్ర విసర్జాలు, మురుగు కాలువలను శుభ్రం చేసే ఈ అమానవీయ విధానం ఇప్పటికీ కొనసాగుతున్నది. సాక్షాత్తూ కేంద్ర సామాజిక న్యాయ, సాధితకారత మంత్రిత్వ శాఖ విడుదల చేసిన అధికారిక నివేదికే ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది.

ఈ నివేదిక ప్రకారం.. భారత్‌లో మ్యాన్యువల్ స్కావెంజింగ్ ఇప్పటికీ ఆందోళన కలిగిస్తున్నది. దేశవ్యాప్తంగా మొత్తం 766 జిల్లాలకు గానూ 508 జిల్లాలు మ్యాన్యువల్ స్కావెంజింగ్ రహితంగా ప్రకటించుకున్నాయి. అయితే, మ్యాన్యువల్ స్కావెంజర్లుగా ఉపాధిని నిషేధించటం, పునరావాస చట్టం కింద ఈ పద్ధతి నిషేధించబడినప్పటికీ భారత్‌లో ఇప్పటికీ దాదాపు 34 శాతం జిల్లాల్లో మ్యాన్యువల్ స్కావెంజింగ్ ప్రబలంగా ఉండటం గమనార్హం.

2017 నుంచి 2021 మధ్య దేశంలో మొత్తం 330 మంది మ్యాన్యువల్ స్కావెంజర్ల మరణాలు చోటు చేసుకున్నాయి. మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంకులు శుభ్రం చేస్తున్న సమయంలో ఈ మరణాలు చోటు చేసుకున్నాయి. ఈ మరణాలపై కర్నాటక సఫాయి కర్మచారి కమిషన్ చైర్‌పర్సన్ ఎం. శివన్న కొటే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నాలుగేండ్లలో చనిపోయిన 330 మందిని ఎందుకు మ్యాన్యువల్ స్కావెంజర్లుగా పరిగణించలేదని ప్రశ్నించారు. మ్యాన్యువల్ స్కావెంజింగ్‌కు వ్యతిరేకంగా గత కొన్నేండ్లుగా ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు కొనసాగుతున్నాయి. అయినప్పటికీ ఈ అమానవీయ పద్ధతిని నిర్మూలించే విషయంలో మోడీ సర్కారు నిర్లక్ష్యం వహిస్తుండటం ఆందోళనను కలిగిస్తున్నదని దేశవ్యాప్తంగా సఫాయి కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఫ్రాన్స్‌లో కత్తిపోట్ల కలకలం

పారిస్: ఫ్రాన్స్ లో కత్తిపోట్లు తీవ్ర కలకలం రేపాయి. ఇక్కడి అనెసీ పట్టణంలోని ఒక పార్కులో దుండగుడు కత్తితో వరుస దాడుల కు దిగాడు. అక్కడ ఆడుకుంటున్న చిన్నారులతోసహా పలువురిని గాయపరిచాడు. ఈ క్రమంలోనే నలుగురు పిల్లలు, ఇద్దరు వ్యక్తులకు గాయాలైనట్లు సమాచారం. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. అంతర్గత వ్యవహారాల మంత్రి గెరాల్డ్ డార్మనిన్ ఈ ఘటనను ధ్రువీకరించారు. దాడికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ట్వీట్ చేశారు.ఈ ఘటనపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమాచారం తెలిసిన వెంటనే ప్రధాన మంత్రి ఎలిజబెత్ బార్న్ ఘటనాస్థలికి బయల్దేరారు. మరోవైపు పోలీసులు ఈ వ్యవహారంపై మాట్లాడుతూ.. గాయపడిన నలుగురు చిన్నారుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వెల్లడించారు. మిగతా ఇద్దరు పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. ఒక వ్యక్తికీ తీవ్ర గాయాలయ్యాయని చెప్పారు. క్షతగాత్రుల సంఖ్యపై స్పష్టత రావాల్సి ఉందన్నారు. ఈ దాడుల వెనుక ఉద్దేశాన్ని రాబట్టే దిశగా దర్యాప్తు జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

ఆకాశ నక్షత్రం

దివ్య నాలుగో తరగతి చదువుతున్న అమ్మాయి. ప్రతి రోజూ పడుకునే ముందు వాళ్ళ తాతయ్య మంచి మంచి కథలు చెబుతాడు. వాటిని విని తన మిత్రులకు చెబుతుండేది. అలా ఒకనాడు తాతయ్య... ఆకాశంలో మిలమిల మెరిసే నక్షత్రం ఉంటుందని, అది చందమామ పక్కనే ఉంటుందని, అది మనం కోరుకున్న కోర్కెలను తీరుస్తుందని ఓ కథ చెప్పాడు. కానీ, మనం కోరే సమంజసమైన కోరికలు మాత్రమే తీరుస్తుందన్నాడు.

ఓ రోజు ఆకాశంలో మిలమిల మెరుస్తూ నక్షత్రం కనిపించింది దివ్యకు. వెంటనే తన మనసులో మంచి బట్టలు కావాలని కోరుకుంది. వద్దు... వద్దు... బంగారు ఆభరణాలు కావాలని కోరుకుంది. కొన్ని సెకనులు ఆలోచించి తాతయ్య చెప్పిన మాటలు గుర్తు తెచ్చుకుంది. సమంజసమైన కోరికలు మాత్రమే కోరుకోమన్నారు కదా! అనుకుంది. అప్పుడు మళ్లీ కళ్ళు మూసుకుని అందరికీ మంచి ఆరోగ్యం ఇవ్వమని కోరుకుంది.

అంతలో ధగధగ మెరిసిపోతున్న ఒక అమ్మాయి ప్రత్యక్షమైంది. 'దివ్యా! నీ సమంజసమైన కోరికకు మెచ్చి నీ ముందుకు వచ్చాను. ప్రకృతి అమ్మలా అందరినీ కాపాడుతోంది. కానీ మానవుడే అహంకారంతో దాని వినాశనానికి దారి తీయిస్తున్నాడు. కాలుష్యాన్ని పెంచుతున్నాడు. ఎప్పుడైతే చెట్లు పెంచి, తన తోటి పశు పక్షులను బాగా చూసుకుంటాడో, అప్పుడు తప్పక అందరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉంటారు. ప్రకృతిని రక్షిస్తే అదే మనలను రక్షిస్తుంది.' అని మాయం అయ్యింది.

దివ్య వెంటనే తాను చెట్లను పెంచాలనుకుంది. ఆ మరుసటి రోజు నుంచి తన స్నేహితులతో కలిసి చెట్లను పెంచే కార్యక్రమం చేపట్టింది. కొన్ని రోజులకు తన ఊరంతా పచ్చని వనంలాగా మారింది. దాంతో అందరూ స్వచ్ఛమైన గాలి పీల్చుకుంటూ ఆరోగ్యంగా ఉన్నారు.

- మానస,
5వ తరగతి, ఎంపిపి పాఠశాల,
మర్తాడు మెయిన్,
అనంతపురం.

ఫ్యాషన్

-యు. రచన శ్రీ, ఉజ్వల శ్రీ,
నున్న,
విజయవాడ,
కృష్ణా జిల్లా.

నవ్వుకుందాం!

చంటి : అరె బంటీ! మా పెన్ను గుడ్డు పెట్టింది రా!
బంటి : అదేంటీ పెన్ను గుడ్డు పెట్టడమేంటి?
చంటి : అంటే మా కోడికి పెన్ను అని పేరు పెట్టాం.
బంటి : హా....

- జ్ఞాన చందు,
ఎల్‌కెజి,
బయట మంజులూరు,
పంగులూరు మండలం,
బాపట్ల జిల్లా.

బొమ్మలిల్లు

ఎన్.హారిక,
9వ తరగతి,
ఎం.జె.పి.ఎ.పి.బి.సి. డబ్ల్యూ.
ఆర్. స్కూలు,
గోలగమూడి,
వెంకటాచలం మండలం,
నెల్లూరు.



మేడిద పూజిత,
ఒంగోలు,
ప్రకాశం జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

---

మీ కోసం

బీరువాలో పెట్టిన చీరలు వాసన రాకుండా ఉండాలంటే ఏదేని టాల్కం పౌడరును టిష్యూ పేపరులో మూటలా కట్టి చీర మడతల మధ్యలో పెట్టాలి.

జీవన సౌరభం

నేరాన్ని చూస్తూ ప్రశ్నించకుండా తప్పుకుని పోవడం.. నేరం కంటే ప్రమాదకరం..

JEEVANA జీవన the family

ఊరి పిల్లల చదువు కోసం ...

ఏ రోజుకారోజు పని వెతుక్కునే బడుగు జీవులు వారు. ఒక్కసారి పని దొరికితే మండు వేసవి, గడ్డ కట్టే చలి, జోరు వానను సైతం లెక్కచేయకుండా గమ్యం చేరడమే లక్ష్యంగా పెట్టుకుంటారు. అలా దశాబ్దాల తరబడి ట్రక్కు డ్రైవర్లుగా జీవనం సాగిస్తున్న ఆ వ్యక్తుల బృహత్తర ఆలోచన నేడు ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తోంది.

కర్ణాటక గడగ్ జిల్లా నారాయణపూర్ గ్రామానికి చెందిన ఆరుగురు ట్రక్కు డ్రైవర్లు నిత్యం పని కోసం పడిగాపులు పడేవారు. పని వచ్చిన రోజు ఎవరి దారి వారిదే.. ఎంత దూరమైనా ప్రయాణించేస్తారు. సాధారణంగా ఎక్కడైనా.. ఏ ట్రక్కు డ్రైవరైనా ఇలాగే ఉంటారు. కాని ఈ ఆరుగురు మాత్రం ప్రత్యేకంగా ఆలోచించారు. తమ పరిస్థితికి కారణమేంటి? తమ అనుభవా లు ఏం నేర్పించాయని ఆలోచన చేశారు. ఆర్థిక ఇబ్బం దులకు తోడు అవమానాలు, ఒత్తిడి తమను నిత్యం వెంటాడుతుంటాయి. దీనికంతటికీ కారణం విద్య లేకపోవడం. అందుకే తమ గ్రామంలో పేద పిల్లల విద్యకు అవసరమైన ఏదేని సాయం చేయాలని తీర్మానించుకున్నారు. 'రాజారత్న' పేరుతో ఓ గ్రూపుగా ఏర్పడ్డారు. గ్రామంలోని ప్రభుత్వ స్కూలుకు వెళ్లి టీచర్లతో మాట్లాడారు. ప్రతి నెలా విద్యార్థుల కోసం చేతనైన సాయం చేస్తామని చెప్పారు. డ్రైవర్ల ఆలోచనకు ఆ ఊరి ప్రజలంతా ఏకమయ్యారు. తాము కూడా వారితో చేయి కలుపుతామని ముందుకువచ్చారు.

డ్రైవర్ల సాయంతో ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి గ్రామంలో వేసవి తరగతులు ప్రారంభమయ్యాయి. అందులో స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులను ఉచితంగా అందించారు. శిక్షణ పూర్తయ్యేనాటికి పిల్లలందరూ ఆంగ్లభాషపై పట్టు సాధించారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో టీచర్లుగా విధులు నిర్వర్తించే గ్రామస్తులే ఈ తరగతులను నిర్వహించారు.

అయితే క్లాసులు ముగిసేసరికి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు ఒక్కటే సరిపోవని, వారికోసం స్మార్ట్ క్లాసులు కూడా నిర్వహించాలని డ్రైవర్లంతా భావించారు. అనుకోవడమే తడవు ఆండ్రాయిడ్ టీవీ, లైబ్రరీ కోసం నిధులు సమకూర్చారు. డ్రైవర్ల చొరవ, విద్య పట్ల వారు

చూపిస్తున్న ఆదరణ గ్రామంలోని ఇతర రోజుకూలీలను కూడా కదిలించింది. పేద విద్యార్థుల చదువు కోసం తమ సంపాదనలో ఒక్క రూపాయైనా సాయం చేస్తామన్నారు. 'మా బతుకుల బాగు కోసం రక్తం, శ్రమ, కన్నీళ్లు వెచ్చిస్తాం. ఇప్పుడు ఈ పిల్లల భవిష్యత్తు కోసం ముఖ్యంగా వారి విద్యాభివృద్ధికి సాయం చేయడం చాలా సంతోషంగా ఉంటోంది' అంటున్నారు గ్రామంలోని రోజువారీ కూలీలు.

'రూ.500 ప్రాథమిక నిధితో గతేడాది 'రాజారత్న' గ్రూపును ప్రారంభించాం. టీచర్లను కలిసి పిల్లల విద్యకు అవసరమైన కనీస సదుపాయాలను అడిగి తెలుసుకున్నాం. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లలో ఉండాల్సిన సౌకర్యాలపైనా ఆరా తీశాం. ఐదు నెలల పాటు ఈ బృహత్తర కార్యక్రమంపై పనిచేశాం. గత నెలలోనే ఓ ఆండ్రాయిడ్ టీవీని స్కూలుకు ఇచ్చాం. ఇంకా ఇతర సదుపాయాలు సమకూర్చేందుకు కూడా ప్రయత్నిస్తున్నాం' అంటున్నారు ట్రక్కు డ్రైవర్లు. 'డ్రైవర్లు ఇంత పెద్ద సాయం చేయడం చూసి చాలా ఆశ్చర్యపోయాం. వారి కృషిని అభినందించకుండా ఉండలేకపోతున్నాం. గ్రామంలోని రోజు కూలీలంతా డ్రైవర్లతో కలిసి సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. విద్య కోసం వీరు పడుతున్న తాపత్రయం నిజంగా హర్షణీయం' అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఆ ఊళ్లోని రాజు, ప్రాను.

'మా గ్రామం మారుమూల ఉంటుంది. ఇక్కడి విద్యార్థులకు మెరుగైన విద్య అందదు. ఆ కారణంగానే మేము పై చదువులు చదవలేకపోయాం. ఇంగ్లీషుపై భయం కూడా ఒక కారణం. అందుకే స్పోకెన్ ఇంగ్లీషు క్లాసులు ప్రారంభించి పిల్లల్లో ఆత్మస్థైర్యం నింపేలా చేశాం. మొదట మా ఆరుగురితో మొదలైన ఈ ప్రయాణంలో ఇప్పటికి మరో ఆరుగురు చేరారు. భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరుగుతుంది. ప్రతి నెలా మా సంపాదన నుండి కొంత మొత్తాన్ని గ్రూపు తరపున సాయం చేస్తున్నాం' అంటున్నాడు డ్రైవర్ల బృందంలోని కల్లయ్య. విద్యకు దూరమైన ఈ వ్యక్తులంతా విద్య విలువ తెలుసుకుని విద్యాభివృద్ధి కోసం కృషిచేయడం అభినందనీయం.

సింక్ వాసన రాకుండా ...

ప్రతి ఒక్కరూ వంటగదిని శుభ్రంగా ఉంచడానికే ప్రయత్నిస్తారు. అయితే చాలామంది కిచెన్ సింక్‌లో అనేక రకాల పాత్రలు, పదార్థాలను రాత్రంతా అలాగే ఉంచేస్తారు. దీనివల్ల సింక్ నుంచి ఒకరకమైన వాసన వస్తుంది. ఆయా పదార్థాల్లో ఉండే బ్యాక్టీరియా అంతా సింక్‌లో పేరుకుపోవడమే ఈ దుర్వాసనకు కారణం. వాసన పోయేందుకు చాలామంది అనేక రసాయన ఉత్పత్తులను ఉపయోగిస్తారు. అయితే ఇది ఆరోగ్యాన్ని చేటు చేస్తుంది. దానికి బదులుగా సహజ ఉపత్పత్తులతోనే సింక్‌ను శుభ్రం చేసుకోవొచ్చు.

వేడి నీరు, బ్లీచ్

వేడి నీటిలో కొంచెం బ్లీచింగ్ పౌడర్ వేసి ఆ నీటితో సింక్ శుభ్రం చేసుకోవచ్చు.

వెనిగర్, నిమ్మకాయ

నిమ్మరసం, వెనిగర్ మిశ్రమాన్ని సింక్‌లో పోసి, అరగంట అలాగే వదిలేయాలి. ఆ తర్వాత నీళ్ళతో శుభ్రం చేయాలి.

వంట సోడా

సింక్ బ్లాక్ అయితే వంట సోడాను వేసి కాసేపు అలాగే ఉంచాలి. ఆ తర్వాత కడిగేస్తే సింక్ రంధ్రాలు శుభ్రపడతాయి.

వేప ఆకు

కొన్ని వేప ఆకులను నీటిలో వేసి మరిగించి ఈ నీటిని సింక్‌లో వేయాలి. కొంత సేపటి తర్వాత సబ్బు నీటిని ఉపయోగించి సింక్‌ను స్క్రబ్ చేస్తే, సింక్ శుభ్రపడుతుంది.

ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పరియోజన

प्रधानमंत्री भारतीय जन औषधि परियोजना

దేశంలోని 651 వివిధ జిల్లాల్లో జన ఔషధి కేంద్రాలను తెరవడానికి పారిశ్రామికవేత్తలకు సువర్ణ అవకాశం (ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోండి)

మార్గదర్శకాలు, నిబంధనలు & షరతులు మరియు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి, దయచేసి మా వెబ్‌సైట్ www. janaushadhi. gov.in ని సందర్శించండి

జాతీయ టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్
1800 180 8080

జన ఔషధి కేంద్రాన్ని ఎలా తెరవాలో తెలుసుకోవడానికి QR కోడ్‌ని స్కాన్ చేయండి

భారత ప్రభుత్వం
రసాయనాలు & ఎరువుల మంత్రిత్వ శాఖ
డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్

pmbi

ఫార్మాస్యూటికల్స్ & మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా (PMBI)
8వ అంతస్తు, వీడియోకాన్ టవర్, బ్లాక్ ఇ-1,
ఝండేవాలన్ ఎక్స్‌టెన్షన్, న్యూఢిల్లీ-110055

సిరాజ్‌ను అభినందిస్తున్న కోహ్లి

జడేజా(48)

పోరాడుతున్న భారత్

ఆస్ట్రేలియా 469ఆలౌట్ • సిరాజ్‌కు నాలుగు, శార్దూల్, షమీకి రెండేసి

లండన్: ఆస్ట్రేలియాతో జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్లో భారతజట్టు పోరాడుతోంది. ఆస్ట్రేలియాను తొలి ఇన్నింగ్స్‌లో 469పరుగులకు ఆలౌట్ చేసిన టీమిండియా.. రెండోరోజు ఆట ముగిసే సమయానికి 38 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 151పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్(15), శుభ్‌మన్(13), పుజారా(14), కోహ్లి(14) నిరాశపరిచినా.. ఆల్‌రౌండర్ జడేజా(48) భారత ఇన్నింగ్స్‌ను ఆదుకున్నాడు. గురువారం ఆట ముగిసే సమయానికి రహానే(29), భరత్(5) క్రీజ్‌లో ఉన్నారు. జడేజాను అర్ధసెంచరీకి చేరువగా ఉన్న దశలో స్పిన్నర్ లియాన్ బోల్తా కొట్టించాడు. రహానేకు ఓ జీవన దానం లభించింది. అంతకుముందు ఆస్ట్రేలియా జట్టు ఓవర్ నైట్ స్కోర్ 3వికెట్ల నష్టానికి 327పరుగులతో రెండోరోజు ఆటను కొనసాగించిన ఆస్ట్రేలియాను వికెట్ కీపర్ క్యారీ(48) ఆదుకున్నాడు. ఓవర్ నైట్ బ్యాటర్స్ స్టీవ్ స్మిత్(121)ను శార్దూల్ ఔట్ చేసి తొలి బ్రేక్ అందించాడు. ఆ తర్వాత హెడ్(163)ను సిరాజ్ ఔట్ చేశాడు. లోయర్ ఆర్డర్స్ బ్యాటర్స్ గ్రీన్(6), స్టార్క్(5), కమిన్స్(9), లియాన్(9)లను భారత బౌలర్లు త్వరగా పెవీలియన్‌కు చేర్చారు. చివరి వికెట్‌గా కమిన్స్‌ను సిరాజ్ ఔట్ చేయడంతో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 469పరుగుల వద్ద ముగిసింది.

స్కోర్‌బోర్డు...

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: వార్నర్ (సి)శ్రీకర్ భరత్ (బి)శార్దూల్ 43, ఖవాజా (సి)శ్రీకర్ భరత్ (బి)సిరాజ్ 0, లబూషేన్ (బి)షమీ 26, స్టీవ్ స్మిత్ (బి)శార్దూల్ 121, హెడ్ (సి)శ్రీకర్ భరత్ (బి)సిరాజ్ 163, గ్రీన్ (సి)శుభ్‌మన్ (బి)షమీ 6, అలెక్స్ క్యారీ (ఎల్‌బి)జడేజా 48, స్టార్క్ (రనౌట్) సబ్ అక్షర్ 5, కమిన్స్ (సి)రహానే (బి)సిరాజ్ 9, లియాన్ (బి)సిరాజ్ 8, బోలండ్ (నాటౌట్) 1, అదనం 38, (121.3ఓవర్లలో ఆలౌట్) 469పరుగులు. **వికెట్ల పతనం:** 1/2, 2/71, 3/76, 4/361, 5/376, 6/387, 7/402, 8/453, 9/468, 10/469 **బౌలింగ్:** షమీ 29-4-122-2, సిరాజ్ 28.3-108-4, ఉమేశ్ 23-5-77-0, శార్దూల్ 23-4-83-2, జడేజా 18-2-56-1.

భారత్ తొలి ఇన్నింగ్స్: రోహిత్ శర్మ (ఎల్‌బి) కమిన్స్ 15, శుభ్‌మన్ (బి)బోలాండ్ 13, పుజారా (బి)గ్రీన్ 14, కోహ్లి (సి)స్మిత్ (బి)స్టార్క్ 14, రహానే (బ్యాటింగ్) 29, జడేజా (సి)స్మిత్ (బి)లియాన్ 48, శ్రీకర్ భరత్ (బ్యాటింగ్) 3, అదనం 13, (40 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 150పరుగులు. **వికెట్ల పతనం:** 1/30, 2/30, 3/50, 4/71, 5/142 **బౌలింగ్:** స్టార్క్ 9-0-50-1, కమిన్స్ 9-0-38-1, బోలాండ్ 11-4-29-1, గ్రీన్ 7-1-22-1, లియాన్ 2-0-4-1.

ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో ముఛోవా

సెమీస్‌లో 2వ సీడ్ సబలెంకాపై సంచలన విజయం

కరోలినా ముఛోవా

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్ ఫైనల్లోకి చెక్ రిపబ్లిక్‌కు చెందిన 19వ సీడ్ కరోలినా ముఛోవా ప్రవేశించింది. గురువారం జరిగిన తొలి సెమీస్‌లో ముఛోవా 2వ సీడ్ అర్యానా సబలెంకపై విజయం సాధించింది. పోటా పోటీగా సాగిన సెమీస్ పోటీలో ముఛోవా 7-6(7-5), 6-7(5-7), 7-5తో బెలారస్‌కు చెందిన సబలెంకను చిత్తుచేసింది. తొలి సెట్‌ను టై బ్రేక్‌లో చేజిక్కించుకున్న ముఛోవా.. రెండో సెట్‌ను టైబ్రేక్‌లోనే ప్రత్యర్థికి కోల్పోయింది. ఇక నిర్ణయాత్మక మూడో సెట్‌లో ముఛోవా ఓ దశలో 4-5 పాయింట్లతో వెనుకబడ్డా... ఆ తర్వాత వరుసగా మూడు గేమ్ పాయింట్లు సాధించి మ్యాచ్‌ను ముగించింది. ముచోవా కెరీర్‌లో ఇది రెండో డబ్ల్యుటిఏ టూర్ ఫైనల్ మాత్రమే. 2019లో తొలిసారి అంతర్జాతీయ స్థాయి కొరియా ఓపెన్ టైటిల్‌ను గెలుచుకుంది. ముఛోవా 2013 నుంచి ప్రొఫెషనల్ టెన్నిస్ క్రీడాకారిణిగా అవతరించింది. ముఛోవా ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఫైనల్లోకి దూసుకెళ్లడం ఇదే ప్రథమం. అంతకుముందు 2021ల ఆస్ట్రేలియా ఓపెన్ సెమీస్‌కు చేరగా.. 2019, 2021లో వింబుల్డన్ క్వార్టర్‌ఫైనల్ వరకు చేరుకోగలిగింది. శనివారం జరిగే ఫైనల్లో టాప్‌సీడ్ ఇగా స్వైటెక్, 14వ సీడ్ హడ్డాడ్ మలా మ్యాచ్ విజేతతో తలపడనుంది.

ఇక పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లోకి నార్వేకు చెందిన 4వ సీడ్ రూఢ్ ప్రవేశించాడు. బుధవారం రాత్రి జరిగిన చివరి క్వార్టర్‌ఫైనల్ పోటీలో రూఢ్ 6-1, 6-2, 3-6, 6-3తో 6వ సీడ్ డెన్మార్క్‌కు చెందిన రూన్‌పై నెగ్గాడు.

నేడు పురుషుల సింగిల్స్ సెమీఫైనల్స్
అల్కరాజ్(1) × జకోవిచ్(3)
రూఢ్(4) × జ్వెరేవ్(22)
(బ్రాకెట్లలో సీడింగ్స్)

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2023

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రజాశక్తి దిన పత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు కావస్తున్నది. కోవిడ్ మహమ్మారి కారణంగా 2020, 2021 సంవత్సరాల్లో మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2023 సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నది. సీనియర్ సంపాదకులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావులతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం **ఏదేని ప్రజా సమస్యపై రాసిన క్షేత్ర స్థాయి వార్తా కథనాలను, ఫీచర్స్‌ను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2022 మే 1నుంచి 2023 ఏప్రిల్ 30లోపు తెలుగు దిన పత్రికల్లో, స్పెషల్స్‌లో ప్రచురితమైన వార్తా కథనాలు, ఫీచర్స్ మాత్రమే పంపాలి.** ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం ఒకటి జతచేసి పంపాలి. తమకు నచ్చిన మంచి సమస్యాత్మక కథనాన్ని ఇతరులైనా పంపవచ్చు. అచ్చయిన తేదీ, ఎడిషన్ వివరాలు జత చేయాలి. ఒక్కొక్కరు ఒకటి లేదా రెండు వార్తాకథనాలను మాత్రమే పంపాలి. ఎంట్రీలు 2023 జూన్ 10 కల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎం హెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2023 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2023 జూన్ మూడవ వారంలో పుట్టపర్తిలో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ. 10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది.

ఎం వి ఎస్ శర్మ, కార్యదర్శి,
ప్రజాశక్తి సాహితీ సంస్థ

ఎంట్రీలు పంపాల్సిన చిరునామా : కార్యదర్శి , ప్రజాశక్తి సాహితీ సంస్థ, ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి, గుంటూరు జిల్లా, పిన్: 522501. ఇ-మెయిల్ అడ్రస్: psmhaward@gmail.com

శ్రీకాంత్, రాజవత్ ఓటమి

సింగపూర్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ

సింగపూర్: సింగపూర్ ఓపెన్ ప్రపంచ సూపర్-750 బ్యాడ్మింటన్‌టోర్నీలో భారత్ పోరాటం ముగిసింది. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ రెండోరౌండ్ పోటీలో కిదాంబి శ్రీకాంత్ 15-21, 19-21తో ఛియా-హో-లీ (చైనీస్ తైపీ) చేతిలో వరుససెట్లలో ఓడాడు. ఈ మ్యాచ్ 37 నిమిషాల్లోనే ముగిసినా.. రెండో గేమ్‌లో శ్రీకాంత్ పోరాడి ఓడాడు. మరో సింగిల్స్ పోటీలో ప్రియాంశు రాజవత్ 17-21, 16-21తో 3వ సీడ్ నరోకా(జపాన్) చేతిలో పోరాడి ఓడాడు. తనకంటే మెరుగైన ర్యాంక్ కలిగిన ఛియావోకు ప్రియాంశు ముచ్చెమటలు పట్టించాడు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో ఎంఆర్ అర్జున్-ధృవ్ కపిల జోడీ 15-21, 17-21తో అమెరికాకు చెందిన 3వ సీడ్ అరోన్ ఛియా-షోక్ వుల్ చేతిలో పరాజయాన్ని చవిచూశాడు.

టెస్టుల్లో రహానే 100వ క్యాచ్

లండన్: టీమిండియా అజింక్యే రహానే టెస్టుల్లో 100వ క్యాచ్‌ను అందుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్లో పాట్ కమిన్స్ క్యాచ్ అందుకోవడం ద్వారా రహానే ఈ ఫీట్ అందుకున్నాడు. మహ్మద్ సిరాజ్ వేసిన బౌలింగ్‌లో పాట్ కమిన్స్ ఇచ్చిన క్యాచ్‌ను 0.696 రేట్‌తో అందుకున్నాడు. రహానే 83టెస్టుల్లో 100క్యాచ్‌లను పట్టాడు. భారత్ తరపున టెస్టుల్లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న వారిలో రాహుల్ ద్రావిడ్ ముందు ఉన్నాడు. అతడు 163టెస్టుల్లో 209క్యాచ్‌లు పట్టాడు. భారత్ తరపున కోహ్లి(109 క్యాచ్‌లు) రహానే కంటే ముందున్నాడు.

ఐసిసి టోర్నీల్లో ఆడతా: ట్రెంట్ బౌల్ట్

న్యూజిలాండ్ బోర్డుతో కాంట్రాక్టును వదులుకున్న పేసర్

వెల్లింగ్టన్: సీమర్ ట్రెంట్ బౌల్ట్ న్యూజిలాండ్ క్రికెట్ బోర్డుతో కాంట్రాక్టును వదులుకున్నాడు. గత ఏడాదీ బోర్ట్‌తో కాంట్రాక్టు కుదుర్చుకోని బౌల్ట్.. అక్టోబర్‌లో భారత్ వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్ టోర్నీలో ఆడతానని ప్రకటించాడు. కాంట్రాక్టు నుంచి వైదొలగడంతో బౌల్ట్.. ఆస్ట్రేలియా వేదికగా జరిగిన లీగ్ బిగ్‌బాష్‌లో ఆడగలిగాడు. ఈ క్రమంలో న్యూజిలాండ్ క్రికెట్‌బోర్డు గురువారం ఓ ప్రకటనలో అతడు సాధారణ ఆటల ఒప్పందంపై మాత్రమే సంతకం చేశాడని పేర్కొంది. ఐసిసి వన్డే జట్టు కెప్టెన్‌గా టిమ్ సౌథీ కొనసాగుతాడని, బౌల్ట్-సౌథీ కలిసి పేస్ భారాన్ని మోస్తారని బోర్డు ఆ ప్రకటనలో వెల్లడించింది. 33ఏళ్ల బౌల్ట్ టెస్టుల్లో 317, వన్డేల్లో 187వికెట్లతోపాటు టి20ఫార్మాట్‌లో 74వికెట్లు తీసి ప్రపంచచ అత్యుత్తమ వన్డే బౌలర్లలో ఒకనిగా రాణిస్తున్నాడు.

కాంట్రాక్టు కుదుర్చుకున్న ఆటగాళ్ల జాబితా..

ఫిన్ అలెన్, టామ్ బ్లండెల్, మిఛెల్ బ్రాస్‌వెల్, మార్క్ ఛాప్మన్, డెవన్ కాన్వే, లోక్కీ ఫెర్గ్యుసన్, హెన్రీ, జెమీసన్, లాథమ్, మిల్నే, మిఛెల్, నికోలస్, ఫిలిప్స్, సాంట్నర్, ఇష్ సోథీ, టిమ్ సౌథీ, టిక్నెర్, వాగ్నర్, విలియమ్సన్, యంగ్.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68